

కంగనపై రైతుల ఆగ్రహం

బీజేపీ ఎంపీ అభ్యర్థి క్షమాపణ చెప్పాలని డిమాండ్ 3లో..

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 04-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక



ఈ దేశ ఆడబిడ్డలు ఓడారు

బ్రిజ్‌భూషణ్ తనయుడు కరణ్ భూషణ్ సింగ్‌కు బీజేపీ టికెట్‌పై రెజ్లర్ల ఆవేదన 6లో..

సంపుటి : 10 సంచిక : 124 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

రాయ్‌బరేలి నుంచి రాహుల్ నామినేషన్



హాజరైన ఖర్గే, సోనియా, ప్రియాంక


అమేథి నుంచి కిషోరీ లాల్ శర్మ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే అమేథి నియోజకవర్గం నుంచి గాంధీ కుటుంబ విధేయుడు కిశోరీ లాల్ శర్మను రంగంలోకి దించింది. అమేథి లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అమేథి రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ అగ్ర...13లో

మోడీ ధోరణితో భయాందోళనలు

ఈ ఎన్నికల్లో బీజేపీని తిరస్కరించాలి



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచార స్వరం, వ్యవహరిస్తున్న ధోరణి ప్రజల్లో తీవ్రమైన భయాందోళనలు నెలకొనడానికి అనేక సంకేతాలిస్తున్నాయి. దశాబ్ద కాలం పాటు ప్రధానిగా సాగిన ఆయన ప్రచారం చేసే తీరు, మాటలు అన్నీ మారిపోయాయి. ఈ ఎన్నికల్లో మార్పును ఆశించే ప్రజల సంఖ్య పెరుగుతోంది. దీంతో నిరాశా నిస్పృహలకు లోనైన మోడీ అసత్యాలను ప్రచారం చేయడం ద్వారా, విషపూరితమైన ప్రసంగాలతో, మతం పేరుతో ప్రజలను చీల్చడం ద్వారా తనను తాను కాపాడుకోవాలని చూస్తున్నారు. మోడీని తిరస్కరించడమనేది నిర్ణయాత్మకంగా వుండాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ట్వీట్ చేశారు.

మొదటి దశ పోలింగ్‌లో ఆరు శాతం ఓట్ల తేడా ఎందుకు ?

అనవసర జాప్యానికి కారణమేంటి : ఎన్నికల కమిషనర్‌కు ఏచూరి లేఖ

భారత ఎన్నికల కమిషన్ ఓటింగ్ గణాంకాలను విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యాలు, వ్యత్యాసాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు సీతారాం ఏచూరి ఒక లేఖ రాశారు. అసాధారణమైన...13లో

వచ్చేది సంకీర్ణమే

బీజేపీకి 200సీట్లు కూడా డౌటే



- మోడీ ఛోటే భాయ్‌లు అదానీ, రేవంత్
- సింగరేణిని ముంచేందుకు కుట్రలు
- బీఆర్ఎస్ బలంగా ఉంటేనే కాంగ్రెస్ వాగ్దానాలు నెరవేరుస్తది : రామగుండం బస్సుయాత్రలో మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ - రామగుండం/ గోదావరిఖని

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని, బీజేపీ 200 సీట్లు కూడా గెలిచే పరిస్థితి లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 48 గంటల నిషేధం తర్వాత బీఆర్ఎస్ బస్సు యాత్ర శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా రామగుండంకు చేరుకుంది. వేలాది మంది నాయకులు, కార్యకర్తల...6లో

బీజేపీ నోరు తెరిస్తే అబద్ధాలే

- రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలి
- పునర్విభజన చట్టంలోని ఏ ప్రాజెక్టును కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదు
- సింగరేణిని ప్రయివేటీకరిస్తున్నా.. బీఆర్ఎస్ ఏమీ చేయలేకపోయింది
- చేనేత బకాయిలు తప్పకుండా చెల్లిస్తాం..
- గతిలేక ఇప్పుడు ప్రజలు తిరస్కరించిన కొప్పులను నిలబెట్టింది
- కరీంనగర్‌లో అపరమేధావి వినోద్ కుమార్ , అరగుండు సంజయ్‌ని ఓడించాలి



బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాన్ని గుర్తెరగాలి

ధర్మపురి, సిరిసిల్ల, మేడ్చల్ కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

బీజేపీ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే. దాని వాట్సాప్ యూనివర్సిటీలో చెప్పే మాటలన్నీ బూటకమే. ప్రజలను ఏమార్చి మత రాజకీయాలు చేస్తూ మెజార్టీవర్గం ఓట్లు దండుకుంటోంది. మెల్లిగా మనువాదాన్ని రాజ్యాంగం స్థానంలో తీసుకొచ్చే కుట్ర చేస్తోంది.. ఈ పదేండ్లలో ఏనాడూ జనాభా లెక్కలు తీయకుండా, కులగణన చేయకుండా దళిత, గిరిజన, బలహీనవర్గాల రిజర్వేషన్లను ఎత్తేసే కుట్రకు తెరలేపింది. ఇప్పటికే 8 రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు కేంద్రంలో 400 సీట్లు కావాలని అడుగుతోంది.. పొరపాటున మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే బలహీనవర్గాల రిజర్వేషన్లన్నీ తొలగిస్తుంది.. ఈ ఎన్నికల్లో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన అవశ్యకత ఎంతో ఉంది' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి, కరీంనగర్ లోక్‌సభ పరిధిలోని సిరిసిల్ల, మల్కాజిగిరి పరిధిలోని ఉప్పల్‌లో నిర్వహించిన జనజాతర సభల్లో సీఎం ప్రసంగించారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / వెల్గటూర్ / సిరిసిల్ల

దేశాన్ని 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ హయాంలోనే ఎప్పటికప్పుడూ జనాభా లెక్కలు, కులగణన చేస్తూ రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి ప్రజలకు సమన్యాయం అందించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ ఫలితంగానే నేడు దళిత, గిరిజన, బలహీనవర్గాల వారు విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించగలుగుతున్నారని చెప్పారు. జనాభా దామాషా ప్రకారం బలహీనవర్గాలకూ 25శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ఈ రోజు గడ్డం కాకా, వివేక్, లక్ష్మణ్‌కుమార్,...5లో

6లో.. విలీన గ్రామాలను తిరిగి తీసుకొస్తాం

- ప్రతి ఇంటికీ సౌరశక్తి విద్యుత్ ఏర్పాటు
- మేడారం జాతరకు జాతీయ హోదా
- కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టోను ఆవిష్కరించిన దీపాదాస్‌మున్షీ, శ్రీధర్‌బాబు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

విఠల్ ఎన్నిక రద్దు

హైకోర్టు తీర్పు...

అమలు నాలుగు వారాలపాటు నిలుపుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎన్నికైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ శుక్రవారం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. విఠల్ ఎన్నిక చెల్లదని తేల్చి చెప్పింది. ఆయనకు రూ.50 వేలు జరిమానా విధించింది. అయితే తీర్పు అమలును నాలుగు వారాలపాటు నిలుపుదల...13లో

విషోన్మాదం

కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై మోడీ తప్పుడు ప్రచారం



- ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు ప్రత్యేక కోటా అంటూ వక్రీకరణలు
- ప్రధాని తీరుపై మేధావులు, నిపుణుల అసంతృప్తి

న్యూఢిల్లీ: గుజరాత్‌లోని సురేంద్రనగర్‌లో ఈనెల 2న జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ప్రధాని మోడీ.. మరోసారి తన ముస్లిం వ్యతిరేక ప్రసంగాన్ని వినిపించారు. తన ఎన్నికల ప్రచారానికి ప్రధానాంశంగా మారిన ముస్లిం వ్యతిరేక సందేశాన్ని పునరావృతం చేస్తూ కొత్త ఆరోపణను జోడించారు. అధికారంలోకి వస్తే ప్రభుత్వ టెండర్ల కేటాయింపులో ముస్లింలకు ప్రత్యేక కోటా రూపొందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో, ప్రతి అంశంలోనూ బుజ్జగింపులతో నిండి ఉన్నదని వివరించారు. ప్రభుత్వ కాంట్రాక్టులు ఎప్పుడూ సరైన అర్హతల ఆధారంగానే జరిగాయనీ, మతం, కులాల ప్రాతిపదికన కోటాలు ఖరారు చేయడం సరికాదని మోడీ తెలిపారు. అయినా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకు కోసమే ఇలా చేస్తున్నదని ఆరోపించారు. అయితే మోడీ వాదనలో వాస్తమున్నదా? 2024 లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో నిజంగా ముస్లింలకు ప్రభుత్వ పత్రాల్లో కోటాను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించిందా? అంటే లేదనే సమాధానం వినిపిస్తున్నది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో "పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టుల" గురించి రెండు చోట్ల ప్రస్తావన ఉన్నది. మొదటిది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సంబంధించిన 'ఈక్విటీ' విభాగంలో, రెండోది 'మత, భాషాపరమైన మైనారిటీలు' అనే విభాగంలో ఉన్నది. ఆరో పేజీలోని 8వ పేరాలో.."ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లకు మరిన్ని...3లో



వెనుకబాటు ఆధారంగా

రిజర్వేషన్లుండాలి

బీజేపీకి అవకాశం ఇవ్వొద్దు

భువనగిరిలో జహంగీర్‌ను గెలిపిస్తే ప్రజల గొంతుకవుతాడు : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు 14లో

నన్ను, నా భర్తను

చంపేస్తానని...

ఎంపీ క్వార్టర్స్‌లో అఘాయిత్యం

ప్రజ్వల్ రేవణ్ణపై పార్టీ కార్యకర్త ఫిర్యాదు

వివరాలు 5లో

నిబంధనలకు అదానీ

కంపెనీల పాతర

ఆరు సంస్థలకు సెబి నోటీసులు

ఆరు వేల లావాదేవీలపై ప్రశ్నలు..

వివరాలు 13లో

ఎమ్మెల్సీ ఎన్నికకు

ఐదు నామినేషన్లు

కాంగ్రెస్ అభ్యర్థిగా

తీన్మార్ మల్లన్న నామినేషన్

వివరాలు 14లో



ఏమార్చిన కమలం

పదేండ్లలో బీజేపీ ఒక్కటీ చేయలేదు..

- వనరులున్నా 'ఉక్కు' సంకల్పం లేదు..
- గనుల ప్రయివేటీకరణతో సింగరేణికి ముప్పు

విశాఖ స్టీల్ ప్రయివేటీకరణతో 'మాధారం డోలమైట్' ప్రశ్నార్థకం

లోక్‌సభ ఎన్నికల వేళ వనరుల సద్వినియోగంపై బీజేపీ ఓట్ల మాటలు

బీజేపీ ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల్లోనే కాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఒక్కటంటే ఒక్క హామీని కూడా నిలుపుకోలేదు. లోక్‌సభ ఎన్నికల వేళ ఆ పార్టీ అభ్యర్థులు, జాతీయ నేతలు వల్లిస్తున్న మాటలు విని జనం నవ్వుతున్నారు. ఈ పదేండ్లలో ఏమీ చేయకపోగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించారు. తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి గనులను ప్రయివేటీకరించడంతో ఇప్పుడు ఆ సంస్థ అస్థిత్వానికే ముప్పు ఏర్పడింది.

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో అనేక ఖనిజ నిక్షేపాలున్నా వాటి సద్వినియోగానికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. పైపెచ్చు ఆ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు, మహబూబాబాద్ అభ్యర్థి సీతారాంనాయక్ పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలపై మాట్లాడుతున్న తీరు విస్తుగొల్పుతోంది. గెలిపిస్తే చేస్తామని హామీ ఇస్తారనుకున్నా.. కేంద్రంలో ఇప్పటిదాకా ఆ పార్టీయే అధికారంలో ఉండి ఎందుకు చేయలేదన్న ప్రశ్న ప్రజల నుంచి వస్తోంది. కరీంనగర్, నిజామాబాద్ లోక్‌సభ స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులే ఎంపీలుగా ఉన్నారు. ఏ ఒక్క పరిశ్రమైనా నెలకొల్పారా...? పసుపుబోర్డును ఏర్పాటు చేశారా? బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పారా? మాధారం డోలమైట్ గనులను ప్రయివేటీకరించడం ఆపారా..? ఇలాంటి ప్రశ్నలెన్నింటికో ఆ పార్టీ అభ్యర్థులు, నేతల నుంచి సమాధానం లేదు. ఎందుకు చేయలేక పోయామనేది గెలిచిన వారు గానీ, ప్రచారానికి వస్తున్న వారు కానీ అమలుపై చెప్పడం లేదు.

ఉక్కు ఫ్యాక్టరీ ఊసే లేదు..

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పుతామన్న హామీని బీజేపీ నిలుపుకోలేకపోయింది. పైపెచ్చు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దీనిపై చేసిన వ్యాఖ్యలు కొన్ని నెలల క్రితం వివాదాస్పదమయ్యాయి. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 13వ షెడ్యూల్‌లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పుతామని హామీ ఇచ్చింది. స్టీల్ అథారిటీ ఆఫ్...13లో



చిరుత చిక్కింది

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో వీడిన ఉత్కంఠ

- తొలగిన భయాందోళనలు
- ఊపిరి పీల్చుకున్న అధికారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు

నవతెలంగాణ-శంషాబాద్

ఆరు రోజులుగా తప్పించుకుని తిరుగుతున్న చిరుతపులి చివరకు బోనులో చిక్కింది. అధికారులు చేపట్టిన ఆపరేషన్ చిరుత విజయవంతమైంది. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం చిరుత చిక్కింది. వైల్డ్ చీఫ్ అధికారి ఆర్ఎం డోబ్రియల్ తెలిపిన...13లో

27 ప్రయివేటు జూనియర్ కాలేజీలకు జరిమానా

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేపట్టడం, సెలవుల్లో తరగతులను నిర్వహిస్తున్న 27 ప్రయివేటు జూనియర్ కాలేజీలకు జరిమానా విధించామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. వాటిలో రెజోనెన్స్, వశిష్ట, తపస్య, నారాయణ, అర్జున్ రెసిడెన్షియల్ కాలేజీలున్నాయని వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఒక్కో కాలేజీపై రూ.లక్ష వరకు జరిమానా విధించామని అన్నారు. చట్టం పరిధిలో జరిమానా విధించడం వరకే విద్యాశాఖకు అధికారం ఉందని చెప్పారు. అవసరమైతే ఆ కాలేజీ గుర్తింపును రద్దు చేయొచ్చని అన్నారు. అంతకుమించి చర్యలు తీసుకునే అవకాశం లేదన్నారు. ఇంటర్ బోర్డు అధికారులు ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో నిబంధనలకు విరుద్ధంగా నడిచే కాలేజీలను కట్టడి చేస్తామన్నారు.

6న ఈసెట్ రాతపరీక్ష

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 99 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 24,272 మంది దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈసెట్ రాతపరీక్ష ఈనెల ఆరో తేదీన జరగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు ఈసెట్ కన్వీనర్ పి చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల ఆరున ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకే విడతలో రాతపరీక్షలను నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులను ఉదయం 7.30 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 99 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్‌లో 44, ఇతర జిల్లాల్లో 48, ఏపీలో ఏడు కేంద్రాలున్నాయని వివరించారు. ఈసెట్‌కు 24,272 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌ను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు. బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్నుతోపాటు హాల్‌టికెట్, ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డును తెచ్చుకోవాలని కోరారు. కాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్, లాగ్ టేబుళ్లు, పేజర్లు, సెల్‌ఫోన్లు, డిజిటల్ గడియారాలు, ఎలక్ట్రానికల్ గాడ్జెట్లు, ఇతర వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

రాహుల్ నామినేషన్ కార్యక్రమానికి వెళ్లొచ్చిన రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని రాయ్‌బరేలీ పార్లమెంట్ నియోజకవర్గానికి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. హైదరాబాద్‌లోని బేగంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతోపాటు రేవంత్ శుక్రవారం ఉదయం పది గంటలకు రాయ్‌బరేలీకి బయలుదేరి వెళ్లారు. సోనియాగాంధీ, ప్రియాంక, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తోపాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా హైదరాబాద్‌కు చేరుకున్న ఆయన...సిరిసిల్ల, ధర్మపురి, ఉప్పల్ కార్నర్ మీటింగ్, రోడ్ షోలో పాల్గొన్నారు.

వాయు క్లినిక్ పై డీసీఏ దాడి

- నకిలీ డాక్టర్‌పై పోలీస్ కేసు నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సికింద్రాబాద్‌లోని వాయు క్లినిక్‌పై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడి చేశారు. ఎలాంటి అర్హత లేకుండా ఎంబీబీఎస్ డాక్టర్‌గా చెప్పుకుంటూ పుల్లగుర్ల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలను మోసగిస్తున్నట్టు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్, తుకారాంగేట్, నార్త్ లాలాగూడ, సాయినగర్ లో వెంకటేశ్వర్ రెడ్డి వాయు క్లినిక్ నడుపుతున్నట్టు గుర్తించారు. అతని వద్ద నుంచి రూ.1.60 లక్షల విలువైన 44 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై తుకారంగేట్ పోలీస్ స్టేషన్ లో ఐపీసీ సెక్షన్ 419, 420 కింద కేసు నమోదు చేశారు.

సుప్రీంకోర్టులో సవాల్ చేస్తా

- దండే విఠల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తన ఎన్నిక చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్టు ఆదిలాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలిపారు. ...వేరే అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ అనేది తనకు సంబంధం లేని వ్యవహారమని పేర్కొన్నారు. ఈ తీర్పుపై అప్పీల్‌కు తనకు నాలుగు వారాల గడువు లభించిందని పేర్కొన్నారు. దీంతో సుప్రీం కోర్టులో హైకోర్టు తీర్పు పై స్టే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం

- గట్టు రాంచందర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డికి, బీజేపీకి మధ్య రహస్య ఒప్పందం ఉందని బీఆర్ఎస్ నేత గట్టు రాంచందర్ రావు ఆరోపించారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రచారాన్ని 48 గంటలు ఆపడంలో తెర ముందు కాంగ్రెస్ ఉంటే, తెర వెనుక బీజేపీ ఉందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లడంతో ఆ రెండు పార్టీల్లో వణుకు పుడుతోందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

కాంగ్రెస్‌లోకి పలువురు నేతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు దాదాపు వెయ్యి మంది వరకు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. కోదండ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పెబ్బేరు, శ్రీరంగాపురం, పెద్ద మందడి, వనపర్తి మండలాలకు చెందిన వారున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందబోతోందని చిన్నారెడ్డి తెలిపారు.

అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుకు హైకోర్టు నిరాకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏపీకి చెందిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బెయిల్‌ను రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. బెయిల్ రద్దు చేయాలని ఆ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ముందస్తు బెయిల్ షరతులను అవినాష్‌రెడ్డి ఉల్లంఘించలేదంటూ శుక్రవారం జస్టిస్ కె. లక్ష్మణ్ తీర్పు వెలువరించారు. ఇదే కేసులో వైఎస్ భాస్కర్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ ను మంజూరు చేశారు.

కూలర్లు, ఏసీల ధరలకు రెక్కలు

- భానుడి ప్రతాపం.. చల్లదనం కోసం ఆరాటం
- 47 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు
- పమ్మి(ఖమ్మం)లో 46.7 డిగ్రీలు
- 22 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- పలు జిల్లాల్లో వడగాల్పులు
- జాగ్రత్తలు సూచించిన వైద్యారోగ్య, పంచాయతీరాజ్‌శాఖలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భానుడు భగభగ మండిపోతున్నాడు. సాధారణంగా మే మాసం చివర్లో, జూన్ మొదటి వారంలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు మే మొదటి వారంలోనే నమోదవుతున్నాయి. 47 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరువయ్యాయి. ఈ నేపథ్యంలో 24 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. దీనికితోడు వడగాడ్పులు భయపెడుతున్నాయి. దీంతో ప్రజలు ఎండ వేడిమి తట్టుకోలేక చల్లదనం కోసం ఆరాటపడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో వారం రోజుల్లోనే కూలర్లు, ఏసీలకు మార్కెట్‌లో డిమాండ్ రెట్టింపు అయ్యింది. వాటి ధరలకూ రెక్కలొచ్చాయి. మరోవైపు ఎండల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యారోగ్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు పలు సూచనలు చేశాయి. అధికారులకు ఆదేశాలు జారీ చేశాయి.

భయపెడుతున్న వేడిగాలులు

రాష్ట్రంలో వేడిగాలులు ప్రజల్ని భయపెడుతున్నాయి. పట్టుమని ఐదు నిమిషాలు చెవులకు రుమాలు, ఖర్చీఫ్ కట్టుకోకుండా నడవలేని పరిస్థితి నెలకొంది. టీఎస్‌డీపీఎస్ నివేదిక ప్రకారం నల్లగొండ, మంచిర్యాల, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, కరీంనగర్, జోగులాంబ గద్వాల, జగిత్యాల, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, నిర్మల్ జిల్లాల్లో శుక్రవారం వేడిగాలులు వీచాయి. శని, ఆదివారాల్లోనూ రోజులో అత్యధిక సమయం వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నిజామాబాద్, జగిత్యాల, కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సమయంలో ఆరు, ఏడు తేదీల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలున్నాయని సూచించింది.

15 రోజుల్లో అమాంతం పెరిగిన ధరలు

ఏప్రిల్ 28 నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగి 47 డిగ్రీల వరకు పెరిగిన విషయం తెలిసిందే. దీనికి తోడు వేడిగాడ్పులు వీస్తుండటంతో ఫ్యాన్లు బరబర తిరుగుతున్నా వశం కాని పరిస్థితి. మొన్నటిదాకా నెలన్నర ఉండే ఎండలకు కూలర్లు ఎందుకు? అనుకునే పేద, మధ్యతరగతి ప్రజలు భానుడి ప్రతాపానికి తాళలేక, ఇంట్లో చిన్నపిల్లల ఇబ్బందులు తట్టుకోలేక కూలర్ల కోసం క్యూ కడుతున్నారు. దీంతో షాపుల వద్ద వాటికి డిమాండ్ పెరిగింది. మరోవైపు కూలర్ల విడి భాగాలు, తయారు చేసిన కూలర్లకు కొరత ఏర్పడింది. హైదరాబాద్‌లోని ఆబిడ్స్ పోస్టాఫీసు పక్క గల్లీలో ఏ కూలర్ షాపు వద్ద చూసినా పదులసంఖ్యలో జనాలు బేరమాడుతూ కనిపించారు. అక్కడ కూలర్లు తక్కువ, కొనుగోలుదారులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. చాలా షాపుల్లో కూలర్ల కొరత కనిపించింది. ఏప్రిల్ 15న రూ.3,300 ఉన్న కూలర్ ధర.. మే రెండో తేదీ వచ్చేసరికి రూ.4,800కి పెరిగింది. 'ఇదేంటి 15 రోజుల కింద ఇక్కడే రూ.3,300కి కొన్నాం కదా? ఇక్కడ ఉన్నాయని వస్తే మీరేంటి ఇంత రేటు చెబుతున్నారు?' అని కొనుగోలుదారుడు అడిగితే..'సార్ మా దగ్గర ఈ మూడు పీసులే ఉన్నాయ్. ఒక్కోదాని రేటు రూ.5,600. ఫైనల్‌గా రూ.5,000కి తక్కువరాదు' అని మొహంమీదనే చెప్పటం కనిపించింది. బ్రాండెడ్ కూలర్లు అయితే రూ.6 వేల కంటే తక్కువకు దొరకట్లేదు. దీంతో కొందరు మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతివారు ఇంత ధరపెట్టి కూలర్ కొనే బదులు ఉన్నంతలో తక్కువ ధర ఉండే ఏసీలు తీసుకోవడానికి మొగ్గుచూపుతున్నారు. దీంతో వాటికీ డిమాండ్ పెరిగింది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

1. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దు.
2. వెళ్లడం తప్పనిసరైతే తలపై గొడుగు, కండువాలు, టోపీ, రుమాలు వాడాలి.
3. తమ వెంట నీళ్ల బాటిల్ తీసుకెళ్లాలి. వీలైనంత ఎక్కువగా నీళ్లు తాగాలి.
4. ఉపశమనం కోసం నిమ్మరసం, మజ్జిగ, ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లను సేవించాలి.
5. చిన్నపిల్లలు అడగకపోయినా తరుచూ నీళ్లు తాపించాలి.
6. వడదెబ్బకు గురైతే వెంటనే ప్రథమ చికిత్స తీసుకోవాలి.
7. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలి.

పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలివే..

1. ప్రతి గ్రామంలోనూ బస్టాండు, ముఖ్యమైన కూడళ్లల్లో చలివేంద్రాలను పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాటు చేయాలి.
2. వడదెబ్బ, జ్వరపీడితులను గుర్తించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు అందజేయాలి. వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలి.
3. పనిప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి. ఆశావర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి.
4. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వ్యవసాయ మార్కెట్లలో తాగునీటి సౌకర్యాలను మెరుగుపర్చాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి.
5. వడదెబ్బకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందేలా పర్యవేక్షించాలి.
5. పశువులు, జంతువులకు తాగునీటి సౌకర్యం కల్పించాలి.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలివే

పమ్మి(ఖమ్మం)	46.7 డిగ్రీలు
మునగాల(సూర్యాపేట)	46.7 డిగ్రీలు
నేరెళ్ల(జగిత్యాల)	46.7 డిగ్రీలు
మంథని(పెద్దపల్లి)	46.7 డిగ్రీలు
కామారెడ్డిగూడెం(నల్లగొండ)	46.6 డిగ్రీలు
హాజీపూర్(మంచిర్యాల)	46.6 డిగ్రీలు
ముత్తారం (పెద్దపల్లి)	46.5 డిగ్రీలు
మామిళ్లగూడెం(సూర్యాపేట)	46.5 డిగ్రీలు
మఠంపల్లి(సూర్యాపేట)	46.5 డిగ్రీలు
ఇబ్రహీంపేట(నల్లగొండ)	46.5 డిగ్రీలు

ప్రజలతో కలిసి వేదాంత మైనింగ్‌ను అడ్డుకున్న రాహుల్

- మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్థానిక ప్రజలతో కలిసి పోరాడటం ద్వారా తమ నేత రాహుల్ గాంధీ ఒడిషాలో వేదాంత మైనింగ్‌ను మళ్లీ అడ్డుకున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఒడిషా రాయగఢ లోక్‌సభ పరిధిలో ర్వహించిన బహిరంగ సభలోశుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. మోడీ దేశ సంపదను అంబానీ, ఆదానీ వంటి కొద్ది మంది తన మిత్రులు, క్రోనీ క్యాపిటల్‌కు పంచి పెట్టడాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈ దేశ సంపద ఈ దేశ వాసులకే చెందాలన్నదే కాంగ్రెస్ విధానమని చెప్పారు. ఇందు కోసమే రాహుల్ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశారన్నారు. 1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయం చేస్తే దానికి కొనసాగింపుగా వేదాంతను అడ్డుకుని రాహుల్ గాంధీ ఆచరణలో చూపించారని తెలిపారు. వనరుల దోపిడీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న వీ.ఎస్.సప్తగిరిని గెలిపించాలని ఆయన కోరారు. ఇండియా కూటమిని గెలిపించి దేశ సంపదను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని హెచ్చరించారు. బీజేపీ, బీజేడీ పార్టీల కలయిక దశాబ్దాలుగా ప్రజలకు నష్టం చేకూరుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 2000, ఎస్సీ, ఎస్టీ మహిళలకు మరో వెయ్యి రూపాయలు జోడించి రూ.3 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ప్రతి క్వింటాల్ ధాన్యానికి రూ.3 వేల మద్దతు ధర అందేలా కృషి చేస్తామన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా అమలు చేస్తున్నదని తెలిపారు. . సభలో ఏఐసీసీ నాయకులు భక్త చరణ్ దాస్, ఆర్.సి కుంతియా, మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపండి



- అధికారులకు సీఎస్ శాంతి కుమారి సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సులభతర వాణిజ్య (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ర్యాంకింగ్స్ లో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈఓడీబీ పరిధిలోని వివిధ శాఖలు చేపట్టిన పలు సంస్కరణలపై శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీనియర్ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. జూలై నెలాఖరులోగా చేపట్టాల్సిన అన్ని సంస్కరణలను పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. సర్క్యులర్లు, నోటిఫికేషన్లు, నిర్ణీత కాలపరిమితిలోగా జారీ చేయాలని సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించిన సంస్కరణల అమలుకనుగుణంగా చేపట్టాల్సిన చట్టపరమైన సవరణల కోసం అవసరమైన సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ఏడాది చేపట్టాల్సిన సంస్కరణల గురించి అధికారులకు సీఎస్ అవగాహన కల్పించారు. ఈ ఏడాది మొత్తం 287 సంస్కరణలు చేపట్టాల్సి ఉండగా, వాటిలో 39 కొత్తవి ఉన్నాయని తెలిపారు. 60 సంస్కరణలను సవరించగా, మిగిలిన 188 కొనసాగుతున్నాయని వివరించారు. ఆన్‌లైన్ డ్యాష్‌బోర్డ్, సేవా సమాచారం, సర్వీస్ డెలివరీ మెకానిజమ్ అభివృద్ధి కోసం వినియోగదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హెూం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, పంచాయతీ రాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రవాణాశాఖ కమిషనర్ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం పదోన్నతికి టెట్ అవసరం లేదు

- ఎన్‌సీటీఈ స్పష్టీకరణ : ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ఉత్తర్వుల కాపీని అందించిన సభ్య కార్యదర్శి



నవతెలంగాణ బ్యూరో - న్యూఢిల్లీ / హైదరాబాద్

ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత నిబంధన వర్తించబోదని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) సభ్య కార్యదర్శి కెషాంగ్ వై శర్పా స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని ఎన్‌సీటీఈ కార్యాలయంలో సభ్య కార్యదర్శి కెషాంగ్ వై శర్పా, ఇతర అధికారులతో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, యూఎస్‌పీసీ, జాక్టో ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణలో టెట్ సంక్షోభం, రాత పరీక్ష కరిక్యులమ్, సిలబస్ మార్పు వంటి అంశాలపై గంటకుపైగా సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పీఎస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదంటూ రాతపూర్వకంగా ఇచ్చిన వివరణ ఉత్తర్వుల కాపీని ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి కెషాంగ్ వై శర్పా అందజేశారు. దీంతో ఉపాధ్యాయులకు కొంత ఉపశమనం కలిగింది. 2010, ఆగస్టు 23కి ముందే నియామకమైన ఉపాధ్యాయులు అదే స్థాయిలో పదోన్నతి పొందటానికి టెట్ అవసరం లేదంటూ యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు ప్రస్తావించగా తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆ విషయమై వివరణ అడగలేదని ఆమె సమాధానమిచ్చారు. శుక్రవారం జరిగిన చర్చ మేరకు త్వరలోనే వివరణ ఉత్తర్వులు ఇస్తామన్నారు. స్థాయి మారే సందర్భంలో కూడా టెట్‌కు మినహాయింపు ఇవ్వాలని కోరగా నిబంధనలు, కోర్టు ఆదేశాల ప్రకారం వీలుపడదన్నారు. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని నాయకులు కోరగా సానుకూలంగా పరిశీలిస్తామన్నారు.టెట్ కరిక్యులమ్, సిలబస్ మార్చాలనీ, సబ్జెక్టు వెయిటేజ్ పెంచాలనీ, అర్హతా మార్కులను తగ్గించాలని నాయకులు కోరారు. టెట్‌పై సమీక్షా కమిటీ వేస్తున్నామనీ, ఈ ప్రాతినిధ్యంలోని అంశాలను కూడా కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కెషాంగ్ వై శర్పా అన్నారు. అన్ని విషయాలపై ఓపికగా చర్చించి, సందేహాలపై వివరణ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, యూఎస్‌పీసీ నాయకులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, యు పోచయ్య, జాక్టో నాయకులు జి సదానందంగౌడ్, ఎం పర్వత్‌రెడ్డి, ఎం రాధాకృష్ణ, కె కృష్ణుడు, ఎన్‌సీటీఈ సదరన్ రీజియన్ సభ్యులు ప్రొఫెసర్ శంకర్, నేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్ (ఎన్ఎంఎం) కన్వీనర్ అభిమన్యు యాదవ్ తదితర అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎన్‌సీటీఈ చైర్మెన్, ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యోగేష్ సింగ్‌ను కలిసి టెట్ వివాదంపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు చర్చించారు.

ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు కుట్ర

- ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్‌పై వినోద్‌రెడ్డి, కత్తివెంకటస్వామి ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో లబ్దిపొందేందుకు ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ జంట నగరాల్లో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు కుట్ర చేస్తున్నాయని టీపీసీసీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు జీఎం వినోద్‌రెడ్డి, కత్తి వెంకటస్వామి ఆరోపించారు. దాన్ని అడ్డు కునేందుకు అదనపు పోలీసు బలగాలను మొహరించాలని కోరారు. తద్వారా శాంతి భద్రతలను రక్షించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటోందని తెలిపారు.

40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వండి

- పీఆర్సీ కమిషన్‌కు టీజీవో ప్రతిపాదనలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులకు కనీస వేతనం రూ.32 వేలు చెల్లించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల (టీజీవో) కేంద్ర సంఘం కోరింది. 40 శాతం ఫిట్‌మెంట్‌ను గతేడాది జులై ఒకటి నుంచి ఇవ్వాలని సూచించింది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ నేతృత్వంలో శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. గరిష్ట వేతనం రూ.2,95,460 నిర్ణయించాలని సూచించారు. హెచ్‌ఆర్ఏ జీహెచ్‌ఎంసీలో 28 శాతం, జిల్లా కేంద్రాల్లో 20 శాతం, మండలాలు, మున్సిపాల్టీల్లో 17 శాతం, ఇతర ప్రాంతాల్లో 15 శాతం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ అధ్యక్షులు బి శ్యామ్, ఉపాధ్యక్షులు ఎ జగన్‌మోహన్‌రావు, కోశాధికారి ఎం ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎ పరమేశ్వర్‌రెడ్డి, మహిళా ప్రతినిధి జి దీపారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం రామకృష్ణగౌడ్, కార్యనిర్వాహక సభ్యులు పి యాదగిరి, సలహాదారులు టి రవీందర్‌రావు, జి పురుషోత్తంరెడ్డి, వి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ఫిర్యాదుపై చర్యలు తీసుకోండి

- కేంద్రానికి హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ గూగుల్, యూట్యూబ్‌లపై బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదును చట్ట ప్రకారం పరిష్కరించాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించింది. గూగుల్, యూట్యూబ్, ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో సంబంధం ఉన్నట్టుగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలంటూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి శుక్రవారం విచారణ జరిపి కేంద్ర ప్రభుత్వానికొపై విధంగా ఉత్తర్వులు జారీ చేసి పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించారు. బీఆర్ఎస్ నేతల ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్న సమాచారాన్ని గూగుల్, యూట్యూబ్‌ల నుంచి తొలగించాలనీ, లేదంటే ఇతరులకు అందుబాటులో లేకుండా ఆ సంస్థలు నియంత్రించాలని కోరితే.. వీడియోల అప్లోడ్‌పై తమకు నియంత్రణ లేదని ఆ సంస్థలు చెప్పాయంటూ పిటిషనర్ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కోర్టు ఉత్తర్వులు ఉంటేనే చర్యలు తీసుకునేందుకు వీలుందని ఆయా సంస్థలు చెప్పాయన్నారు. ఐటీ నిబంధనలు 2021 ప్రకారం కేంద్ర ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కేంద్రానికి ఏప్రిల్ 25న వినతి పత్రం ఇస్తే ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాదనల తర్వాత బీఆర్ఎస్ ఇచ్చిన వినతిపత్రంపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

రోహిత్ వేముల కేసు పునర్విచారణకు ఆదేశించాలి : టీపీసీసీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల కేసును పునర్విచారణకు ఆదేశించాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోహిత్ వేముల ఆత్మహత్య కేసును క్లోజ్ చేస్తున్నట్టు పోలీసులు కోర్టుకు తెలియజేయడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని బాధితుడి న్యాయం చేయాలని కోరారు.

పోలింగ్ జరిగిన 11 రోజులకు... తొలి దశ వివరాలు అందించిన ఈసీ



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల తొలి దశలో 66.14 శాతం, రెండో దశలో 66.71 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. పోలింగ్ జరిగిన 11 రోజుల తర్వాత తొలి దశ వివరాలను వెల్లడించడం గమనార్హం. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19న, రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 26న జరిగిన విషయం తెలిసిందే. తొలి దశలో బీహార్‌లో అత్యల్పంగా 49.26 శాతం ఓటింగ్ నమోదు కాగా లక్షద్వీప్ లో అత్యధికంగా 84.16 శాతం నమో దైంది. రెండో దశలో ఉత్తరప్రదేశ్‌లో అత్యల్పంగా 55.19 శాతం, మణిపూర్ లో అత్యధికంగా 84.85 శాతం పోలింగ్ జరిగింది.


ప్రతి నియోజకవర్గంలోనూ పురుషులు, మహిళల ఓటింగ్ వివరాలను కూడా ఈసీ విడుదల చేసింది. అయితే నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు ఎంత మంది, వారిలో ఎంత మంది ఓటేశారు అనే వివరాలను మాత్రం తెలపలేదు. 2019లో ఎన్నికల కమిషన్ ఈ సమాచారాన్ని కూడా అందించింది. కమిషన్ వెబ్‌సైటులో ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలోనూ ఎంత మంది ఓటర్లు ఉన్నారన్న వివరాలు లేవు. కానీ పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల సంఖ్య మాత్రం ఉంది. బీహార్, ఢిల్లీ, ఒడిషా రాష్ట్రాల ఎన్నికల కమిషన్లు ఈ సమాచారం కూడా ఇవ్వలేదు.

గత లోక్‌సభ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో ఎంత శాతం పోలింగ్ నమోదైంది, ప్రస్తుతం ఎంత పోలింగ్ జరిగింది అనే సమాచారం కూడా ఈసీ వెబ్‌సైటులో కన్పించలేదు. తొలి దశ పోలింగ్ ముగిసిన 11 రోజుల తర్వాత ఓటింగ్ శాతాన్ని వెల్లడించడం అసాధారణమని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

అయితే ఈ జాప్యానికి కారణమేమిటో ఈసీ వివరించలేదు. రెండో దశ పోలింగ్‌లో 66.71 శాతం ఓటింగ్ జరిగిందని ఈసీ ప్రకటించి నప్పటికీ ఎన్నికలు జరిగిన రోజు సాయంత్రం ఏడు గంటలకు 60.96 శాతం పోలింగ్ జరిగిందని పత్రికా ప్రకటనలో తెలిపారు. ఓటింగ్‌లో ఆరు శాతం పెరుగుదల ఎందుకు వచ్చిందన్న దానిపై స్పష్టత లేదు. సుమారు ఆరు శాతం పెరుగుదల అంటే చిన్న విషయమేమీ కాదని, దీనిపై ఈసీ వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని పాత్రికేయుడు ఎంఎస్ పార్థ్ అభిప్రాయపడ్డారు.

రెండో దశ పోలింగ్ రోజు రాత్రి 8 గంటలకు పీటీఐ వార్తా సంస్థ ఈసీని ఉటంకిస్తూ ఓ వార్తను అందించింది. 63.5 శాతం పోలింగ్ జరిగిందని తెలిపింది. వాస్తవానికి ఈసీకి ఓ యాప్ ఉంది. ప్రతి నియోజక వర్గంలోనూ ఎంతమేర పోలింగ్ జరిగిందో ఎప్పటికప్పుడు ఈ యాప్ ద్వారా సమాచారం అందుతుంది. అయినప్పటికీ ఓటింగ్ వివరాలు అందించడంలో ఎందుకింత జాప్యం జరిగిందో తెలియడం లేదు.

విషోన్మాదం



(మొదటి పేజీ తరువాయి)

పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టులు ఇవ్వటానికి పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ పరిధి విస్తరించబడుతుంది" అని ఉన్నది. 8వ పేజీ ఆరో పేరాలో.."విద్య, వైద్యం, ప్రభుత్వ ఉద్యోగాలు, పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టులు, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, సాంస్కృ కార్యక్రమాలలో వివక్ష లేకుండా మైనారిటీలు వారి న్యాయమైన వాటాను పొందేలా చూస్తాము." అని ఉన్నది. ఎస్సీ, ఎస్టీల విషయంలో.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లకు మరిన్ని పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టులు ఇస్తామని కాంగ్రెస్ చెప్తున్నది. మైనారిటీల విషయంలో.. "మైనారిటీలు పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టులలో వివక్ష లేకుండా తమ న్యాయమైన అవకాశాలను పొందేలా చూస్తామని" హస్తం పార్టీ వివరించింది. మోడీ చెప్పినట్టుగా.. మైనారిటీలకు లేదా ముస్లింలకు నిర్దీత కోటా గురించి మ్యానిఫెస్టోలో ఎక్కడా లేదు. మైనారిటీలకు వివక్ష లేకుండా న్యాయమైన వాటా కల్పిస్తామని వాగ్దానం ఉన్నది. మరొక పేరాలో..



"బ్యాంకులు వివక్ష లేకుండా మైనారిటీలకు సంస్థాగత రుణాన్ని అందజేస్తాయని" హామీ ఇచ్చింది. అయితే, దీనిపై కూడా మోడీ రాజకీయం చేసే అవకాశం ఉన్నదనీ, బహుశా ఆయన తన భవిష్యత్ ప్రసంగంలో 'కాంగ్రెస్ బ్యాంకు రుణాల కోటా'కు కూడా వాగ్దానం చేస్తుందని ఆరోపించే అవకాశం ఉన్నదని కొందరు కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.

ముస్లింలు ఉపాధి, విద్య, గృహనిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వివక్షను ఎదుర్కొంటున్నారనే వాస్తవం 2006లో సచార్ కమిటీ, 2014 అక్టోబర్‌లో ప్రొఫెసర్ అమితాబ్ కుండూ మోడీ ప్రభుత్వానికి సమర్పించిన తదుపరి నివేదిక వివరించింది. వాస్తవానికి, కోటాలు సమాజంలో విస్తృతమైన, వ్యవస్థాగత వివక్షను పరిష్కరించటానికి అనేక సాధనాల్లో ఒకటి మాత్రమేననీ, ప్రభుత్వం బదులుగా రిజర్వేషన్‌లకు మించి చర్యలు తీసుకోవాలని కుండూ ప్యానెల్ ప్రత్యేకంగా పేర్కొన్నది. ఇది సామాజిక న్యాయాన్ని ప్రత్యేకంగా నొక్కి చెప్పింది. అయితే, కేంద్రంలోని మోడీ సర్కారు మాత్రం.. పలు ప్యానెల్‌లు ఇప్పటివరకు చేసిన సిఫారసులపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదని విశ్లేషకులు అంటున్నారు.

ముస్లింలే టార్గెట్‌గా..

ప్రభుత్వ టెండర్ల విషయానికి వస్తే.. కాంగ్రెస్ మ్యానిఫెస్టోను తప్పుగా చూపించటానికి మోడీ ప్రయత్నిస్తారనీ, ముస్లింలు, మైనారిటీలే ఆయన లక్ష్యమని కొందరు విశ్లేషకులు వాదిస్తున్నారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయటం ఏ మాత్రమూ సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. భావోద్వేగ, విద్వేష రాజకీయాలు మాత్రమే బీజేపీకి వచ్చనీ, సకల జనుల శ్రేయస్సు గురించి మాత్రం వారికి ఎలాంటి అవసరమూ లేదని అంటున్నారు. వాస్తవానికి.. ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు అందరూ వివిధ స్థాయిలలో వివక్షను ఎదుర్కొంటున్నారనీ, ఈ వర్గాల భారతీయులు ఎదుర్కొంటున్న విస్తృతమైన సామాజిక, సంస్థాగత పక్షపాతాన్ని అంతం చేయాల్సిన అవసరమున్నదని నిపుణులు సూచిస్తున్నారు.

బీజేపీ అసలు లక్ష్యం రిజర్వేషన్లను ఎత్తివేయటమేననీ, అయితే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను టార్గెట్ చేస్తే అధిక సంఖ్యలో ఉన్న వారి ఓట్లు దూరమయ్యే ప్రమాదమున్నదని భావించిన ప్రధాని మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కొందరు ముస్లిం నాయకులు తెలిపారు.

ఎన్నికల సమయంలో ఇలా తప్పుడు వాదనలు, అబద్ధాలు చెప్పటం మోడీకి అలవాటైందనీ, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందినా ఎలాంటి స్పందనా లభించటం లేదని వాపోతున్నారు. ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ.. ఈ విధగా దిగజారి అబద్ధాలు చెప్పటం, ఒక వర్గం ప్రజలను టార్గెట్ చేసుకోవటం ఏ మాత్రమూ సరికాదని మేధావులు, నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.

మోడీది పదేండ్ల నయవంచన

- నియంతృత్వం రాదని.. నియంత చెబితే నమ్మాలా?
- మోడీ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే
- ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలనే కుట్ర
- 'విద్వేశ గురు'గా మారుతున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజలు
- 'నయవంచన పదేండ్ల నిరంకుశ పాలన- పది దారుణ మోసాలు' బుక్‌లెట్ ఆవిష్కరణలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ప్రధాని మోడీ పదేండ్ల పాలన దేశ ప్రజలను వంచనకు గురిచేస్తున్నది. అబద్ధాలు చెప్పి..చెప్పి అవే నిజాలుగా నమ్మే పరిస్థితిని మోడీ కల్పిస్తున్నారు. ప్రశ్నించే గొంతుకలపై జులుం చేస్తున్న దృశ్యాలు దేశమంతటా కనిపిస్తున్నాయి. ఈ దౌర్జన్యాలు రోజురోజుకూ పరాకాష్ఠకు చేరుతున్నాయి. కాకతీయ యూనివర్శిటీలో సెక్యులర్ రైటర్స్ ఫోరంపై దాడి ఘటనే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఎన్నికలొస్తే..సెంటిమెంట్, వైషమ్యాలను రెచ్చగొట్టి గెలవాలనే యావ తప్పితే.. ప్రజలకు మేలు చేయాలన్న సోయి కించిత్తు లేకపోవటం బాధాకరం. సంఘ్ పరివారమంతా మోడీని విశ్వగురుగా ప్రచారం చేశారు. కానీ.. ఆయన ఇప్పుడు విద్వేశ గురుగా అవతారం ఎత్తుతున్నాడు. ఈ మార్పు ప్రజాస్వామిక, లౌకిక శక్తులకు మరింత ఆందోళన కలిగిస్తున్నది. ప్రశ్నించిన వారిని ప్రభుత్వ సంస్థలను వినియోగించి బీజేపీ ప్రభుత్వం నిర్బంధానికి గురిచేస్తున్నది. ప్రతి పక్షాలను బెదిరిస్తున్నది. రాష్ట్రాల హక్కులను నిరాకరించి, ఫెడరల్ వ్యవస్థపైనా దాడిని సాగిస్తున్నది. రాష్ట్రానికి సంబంధించిన విభజన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదు' అని వక్తలు విమర్శించారు.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో 'నయవంచన పదిసంవత్సరాల నిరంకుశపాలన పది దారుణ మోసాలు' అనే బుక్‌లెట్‌ను సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్, వ్యవసాయ రంగ నిపుణులు ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, తెలంగాణ సాహితీ కార్యదర్శి కె ఆనందాచారితో కలిసి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నయవంచనే కాదు.. నయావంచనతో అందరినీ భయపట్టేలా మోడీ పరివారం వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వారి వక్రమైన విషయాలను, చర్యలను ప్రజల్లో ఎండగట్టాల్సిన పరిస్థితి పెరిగిందన్నారు. భయపెట్టి, ఆశపెట్టి, ఆందోళనకు గురిచేసి పక్కదోవ పట్టిస్తున్న తీరును ప్రజలకు అర్థం చేయించాల్సిన అవసరముందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటమంటే.. పౌరుల భద్రత, వారి స్వేచ్ఛను రక్షించటమేనని చెప్పారు. మోడీ మాత్రం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ఎలాంటి ఢోకా లేదని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. నియంతృత్వం రాదని ఒక నియంత చెబితే ఎలా నమ్మాలని ఎద్దేవా చేశారు. నేను చెప్పిందే వేదం, నామాటే శాసనం అంటూ శివగామిలా చెబితే.. అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని ప్రశ్నించారు. వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఇంత పిరికి ప్రధానిని తానెప్పుడూ చూడలేదన్నారు. పదేండ్లలో కనీసం ఒక్క విలేకర్ల సమావేశాన్ని నిర్వహించని ప్రధాని ఎవరైనా ఉన్నారా అంటే ఠక్కున మోడీ పేరే చెప్పొచ్చన్నారు. గత ప్రధానులు మీడియాను తమ వెంట తీసుకెళ్లేవారని గుర్తు చేశారు. కానీ.. మోడీ మాత్రం అదానీ, అంబానీలను తీసుకెళ్తున్నారని ఎద్దేవా చేశారు. అరిబండి ప్రసాద్ మాట్లాడుతూ పదేండ్లలో ట్రైలర్ మాత్రమే చూశారనీ.. అసలు సినిమా ముందుందని చెప్ప టంలో అర్థమేంటని ప్రశ్నించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేటీకరణ చేసిన తర్వాత రైతుకు మిగిలేదేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల పాలనలో హక్కులుండబోవని ఆందోళన వ్యక్తం చేశారు. ఆనందాచారి మాట్లాడుతూ ప్రస్తుతం వాస్తవాలను కూడా ప్రచారంలోకి తీసుకెళ్లాల్సిన అగత్యం ఏర్పడిందని చెప్పారు. ఎందుకంటే.. అబద్ధాలే నిజాలుగా ప్రచారంలో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలపై విద్వేషాన్ని రెచ్చగొట్టే స్థితి రోజు రోజుకు పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 75ఏండ్ల స్వతంత్ర భారతంలో ఇన్ని అబద్ధాలు చెప్పే ప్రధాని ఎవరూ లేరని వివరించారు. ఎన్నికల సందర్భంలో తెలంగాణకు ఏం చేయబోతున్నాం..ఏం చేశామో చర్చ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు ఉమా మహేశ్వరరావు అధ్యక్షత వహించగా కేవీఎస్ఎన్ రాజు వందన సమర్పణ చేశారు.

రాజ్యాంగం ఖూనీ

మతం ముసుగులో అధికారం కోసం తహతహ

- ప్రశ్నించే గొంతుకల అణచివేత
- అగ్రకుల ఆధిపత్యానికి ఎత్తుగడలు
- ప్రతిపక్షం లేని పార్లమెంట్ కోసం కలలు
- ఏకచ్ఛత్రాధిపత్యం దిశగా ప్రయత్నాలు

దేశంలో ధర్మాన్ని తిరిగి ప్రతిష్ఠిస్తానని బీజేపీ హామీలు గుప్పించింది. అసలు ధర్మం అంటే నిజమైన అర్థం న్యాయం. ధర్మాన్ని ఆచరించడమంటే న్యాయాన్ని ఆచరించడమే. కానీ బీజేపీ చేస్తోం దేమిటి? మతం పేరిట రాజకీయాలు నడుపుతోంది. మతాల మధ్య చిచ్చు పెడుతోంది. కులాల మధ్య వివాదాలకు ఆజ్యం పోస్తోంది. తన సొంత రాజ కీయ ప్రయోజనాల కోసం సమస్యలను పెంచి పోషి స్తోంది. ఇది ధర్మం ఎలా అవుతుంది? ఇది ప్రజలకు చేసిన ద్రోహం అవుతుంది. అధర్మం అవుతుంది.



10

మతాన్ని ఆధారంగా చేసుకొని...

న్యూఢిల్లీ : బీజేపీ బడా కార్పొరేట్ శక్తులతో చేతులు కలుపుతోంది. దాని విధానాలను కార్పొరేట్ ప్రయోజనాలు శాసిస్తాయి. తన సొంత ప్రయోజనాల కోసం ప్రజలను ఏమార్చడానికి ఆ పార్టీ కొన్ని పద్ధతులను అవలంబిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలో అనేక లోపాలు కన్పిస్తున్నాయి.

ఎన్నికల బాండ్ల ద్వారా ప్రజా ధనాన్ని బీజేపీ దోపిడీ చేసింది. తాను ఇన్ని నీచమైన చర్యలకు పాల్పడుతున్నప్పటికీ ప్రజలు తనకే మద్దతు కొనసాగించేలా చేయడానికి బీజేపీ మతంపై ఆధారపడుతోంది.

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌరుల రిజిస్టర్ (ఎన్ఆర్‌సీ) అమలు ద్వారా మత ప్రాతిపదికన పౌరసత్వాన్ని వర్గీకరించేందుకు బీజేపీ దుష్ట పన్నాగాలు పన్నింది. వాటికి చట్టబద్ధం కల్పించేందుకు ప్రయత్నిస్తోంది. వివిధ మత సమూహాల మధ్య అడ్డు గోడలు నిర్మించేందుకు అమానవీయ, దుష్ట మనస్తత్వాన్ని నింపుకుంది. కొందరిని రెండో తరగతి పౌరులుగా గుర్తించి, వేరు చేయాలని చూస్తోంది.

గొంతుకలను నొక్కేసి...జైళ్లలో బంధించి

కేంద్ర ప్రభుత్వం ఓ నిరంకుశ సంస్థగా తయారైంది. వాస్తవాలను కుండబద్దలు కొట్టేందుకు కృషి చేస్తున్న వారి గొంతుకలను అమానుషంగా అణచివేస్తోంది. కల్బుర్గీ, గౌరీ లంకేష్ వంటి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన అనేకమంది చిందించిన రక్తపు మరకలు బీజేపీ చేతికి అంటుకున్నాయి. వారిని చట్టవిరుద్ధంగా కారాగారాల్లో బంధించారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఫాదర్ స్టాన్‌స్వామి, ఆనంద్ తెల్తుంబ్డే, వరవరరావు, ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా వంటి పలువురు యోధుల నోరు నొక్కేశారు. కారాగారంలో తీవ్ర అనారోగ్యానికి గురైన ఫాదర్ స్టాన్‌స్వామికి కనీస వైద్యం, ఇతర సదుపాయాలు కల్పించకుండా అడ్డుకున్నారు. చివరికి ఆయన జైలులోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రతిపక్ష నేతల నివాసాలు, కార్యాలయాలు, వ్యాపారాలపై ఐటీ, ఈడీ, సీబీఐ దాడులు చేశాయి. తద్వారా వారందరినీ పార్టీలు మారి బీజేపీలో చేర్చాల్సిందిగా ఒత్తిడి చేశాయి. పార్లమెంటులో చర్చించకుండానే బిల్లులను ఆమోదించారు.

ప్రశ్నలు లేవ నెత్తిన ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి, వారి గొంతుక విన్పించకుండా చేశారు. ఈ చర్యల ద్వారా ప్రజాస్వామ్యం పీక నొక్కారు. ప్రతిపక్షాలు లేని పార్ల మెంట్ ఉండాలని బీజేపీ కలలు కన్నది.

బీజేపీ అధికారంలోకి వస్తే...

బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే పరిపాలనను వ్యవస్థీకృతం చేస్తుంది. ఆ పరిపాలన అగ్ర కులాలు, సంపన్నుల చేతిలోనే అన్ని అధికారాలు, ఆధిపత్యం శాశ్వతంగా ఉండేలా చూస్తుంది. 'హిందూ జాతి','ధర్మ సంసద్' పేరిట సాగే ఈ పరిపాలనా పద్ధతి అగ్ర కులాలకు ఆధిపత్యాన్ని కట్టబెట్టడానికే ఉద్దేశించింది. భారత ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థను రద్దు చేసి దేశాన్ని మతం పేరుతో క్రూరమైన అణచివేతల పాలన దిశగా తీసుకెళ్లడమే బీజేపీ అంతిమ లక్ష్యం.

రాజ్యాంగంపై నమ్మకమే లేదు

బీజేపీ, సంఘ్ పరివార్, ఇతర శక్తులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై లేదా భారత రాజ్యాంగంపై నమ్మకమే లేదు. రాజ్యాంగాన్ని మార్చడమే తమ లక్ష్యమని బీజేపీ ఎంపీ అనంత్ కుమార్ హెగ్డే పలు సమావేశాల్లో బహిరంగంగానే చెప్పారు. హిందూయిజం పేరుతో మనుస్మృతిని తిరిగి ఉనికిలోకి తేవాలన్నది వారి ప్రాథమిక లక్ష్యం. హిందూ సంప్రదాయం పేరిట రాజ్యాంగాన్ని కూల్చివేయడం ద్వారా విశేషాధికారాలు సొంతం చేసుకోవాలని వారి ఉద్దేశం.

ఆలోచించి ఓటేయండి

ఇవన్నీ చూసిన తర్వాత కూడా మనం మరోసారి గోతిలో పడదామా? గత పది సంవత్సరాల అనుభవాలను మరచిపోయి బీజేపీకి ఎవరైనా ఓటు వేస్తారా? దేశాన్ని, సామరస్యాన్ని, ప్రజల జీవి తాలను కాపాడుకోవడానికి చివరి అవకాశం వచ్చింది. ఉజ్వలమైన భారత వారసత్వం మన చేతిలోనే ఉంది. మరోసారి ఆ పాత గోతిలోనే పడకండి. మరోసారి మోసపోకండి. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ మనుగడ కోసం మనం పోరాటాన్ని కొనసాగించాల్సిందేనన్నది కఠోర వాస్తవం. అయితే బీజేపీ అధికారంలోకి వస్తే దేశం మనుగడ ప్రమాదంలో పడుతుంది. కాబట్టి ఈ మోసపూరిత, అహంకారపూరిత ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం అత్యవసరం. ప్రజల కృతనిశ్చయాన్ని చాటిచెప్పి బీజేపీని అధికారం నుండి దించేయాల్సిన అవసరం ఉంది. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ మనమంతా సంఘటితమై మన ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి. మనం మరోసారి బాధ్యత తీసుకొని దేశాన్ని పునర్నిర్మించుకోవాలి.

బీజేపీ లక్ష్యాలు ఇవే

స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం అనే సూత్రాలపై భారత రాజ్యాంగం నిర్మితమైంది. ఈ సూత్రాలన్నింటినీ బీజేపీ వ్యతిరేకిస్తోంది. ప్రజలు, మీడియా, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామ్య ప్రతిపాదకుల భావ ప్రకటనా స్వేచ్ఛను హరించాలని చూస్తోంది. సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని ధ్వంసం చేయాలని ప్రయత్నిస్తోంది. సంక్షేమ రాజ్యం, సబ్సిడీలు, ప్రభుత్వ మద్దతు కార్యక్రమాలను లేకుండా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ మత సమాజాల మధ్య సహజీవన సంప్రదాయాన్ని ధ్వంసం చేయాలని అనుకుంటోంది. సామరస్యంగా ఉండాలని ఉద్బోధించడం ఆ పార్టీకి ఇష్టం లేదు. ఎలాంటి ప్రతిఘటన లేకుండా అడ్డూ అదుపూ లేని నిరంకుశత్వాన్ని బలోపేతం చేసుకోవాలన్నది బీజేపీ ఉద్దేశం. ప్రయివేటు కార్పొరేట్ సంస్థలకు అవధులు లేని అవకాశాలు కల్పించడమే దాని లక్ష్యం. సమాజంలో ఉన్నత స్థానాల్లో అగ్రకుల ఆధిపత్యాన్ని పునరుద్ధరించడానికి ఆ పార్టీ అనునిత్యం తాపత్రయ పడుతోంది. మతం ముసుగులో నిరంకుశ కార్పొరేట్ పాలనను ఏర్పాటు చేయడానికి బీజేపీ పథకాలు రచిస్తోంది. ఇందుకోసం మరోసారి ఎన్నికల్లో విజయం సాధించడానికి చట్టవిరుద్ధమైన చర్యలకు తెగబడుతోంది.

కంగనపై రైతు సంఘాల ఆగ్రహం

క్షమాపణ చెప్పాలని డిమాండ్

- పార్లమెంట్‌లో ఏనాడూ రైతుల సమస్యలు లేవనెత్తని బీజేపీ ఎంపీలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి కంగన రనౌత్‌పై రైతు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 2021-22లో సాగు చట్టాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రైతులను కించపరచినందుకు ఆమె క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. సంయుక్త కిసాన్ మంచ్ కన్వీనర్ హరీశ్ చౌహాన్ మీడియాతో మాట్లాడుతూ నాడు జరిగిన రైతు ఉద్యమంలో పాల్గొన్న పంజాబ్ మహిళా రైతును కంగన తప్పుగా చిత్రీకరించి, రైతులను కించపరిచారని అన్నారు. సీఏఏకు వ్యతిరేకంగా షాహీన్ బాగ్‌లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న బిల్కిస్ బానో (80)గా ఆ పంజాబ్ రైతును పేర్కొన్నారని చెప్పారు. 'రైతు సంఘాన్ని అవమా నించిన కంగనా రైతుల ఓట్లను ఎలా అడుగుతుంది. మా మద్దతును ఎలా ఆశించగలదు? ఆమె ముందుగా క్షమాపణ చెప్పాలి" అని అన్నారు. రాష్ట్రంలో 70 శాతం మంది ఓటర్లు రైతులే అయిన ప్పటికీ, వారి సమస్యలను పదేండ్లుగా రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు పట్టించుకోలేదని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో రైతుల కోసం పోరాడే అభ్యర్థులకే ఎస్కేఎం మద్దతు ఇస్తుందని అన్నారు. ఇరాన్ నుంచి తక్కువ ధరకే యాపిల్‌ను దిగుమతి చేసు కోవ డంతో పలు జిల్లాల్లోని రైతులకు ఆధారమైన యాపిల్ పరిశ్రమ తీవ్ర నష్టాల్లో కూరుకు పోయింది. ప్రభుత్వం కిలో కనీస ధర రూ.50 నిర్ణయించి నప్పటికీ, దిగుమతి చేసుకున్న యాపిల్‌ను కిలో రూ.40కి విక్రయిస్తున్నారని, ఇది యాపిల్ పరిశ్రమకు నాశనమని అన్నారు. మార్కెట్ ఇంటర్వె న్షన్ స్కీమ్ (ఎంఐఎస్) కింద పండ్లకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) నిర్ణయించాలని డిమాండ్ చేసిన చౌహాన్, కేంద్ర ప్రభుత్వం ఎంఐఎస్‌ను రద్దు చేసిం దని, రైతులకు రూ.70 కోట్ల బకాయిలు చెల్లించ లేదని విమ ర్శించారు. ఎస్కేఎం పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక డిమాండ్‌లను ఆమోదించిందని, అయితే ఎంపీలు మాత్రం తమ డిమాండ్‌లను పార్ల మెంటులో ఏనాడూ లేవనెత్తలేదని అన్నారు. ముఖ్యంగా సిమ్లా నియోజకవర్గా నికి చెందిన బీజేపీ ఎంపీ సురేష్ కశ్యప్ తమ డిమాండ్లపై ఎప్పుడూ మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్ తన మ్యాని ఫెస్టోలో పండ్లు, పంటలకు ఎంఎస్పీని చేర్చిందని, ఇది అన్ని ఇతర పార్టీలకు ఆమోద యోగ్యంగా ఉంటుం దని చౌహాన్ అన్నారు. వాస్తవాలను కొందరు యూజర్లు బయటపెట్టిన తర్వాత కంగన తన ట్వీట్‌ను డిలీట్ చేశారని తెలిపారు.

సంపాదకీయం

మరో పెద్ద తలకాయ కోసం...



విద్వేష విషం చిమ్మడంలోనే కాదు.. ప్రతిపక్ష పార్టీలపై కక్షసాధింపులోనూ తనకెవరూ సాటిరారని నరేంద్రమోడీ సర్కారు నిరూపించుకుంటోంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ వచ్చిన కమలం పార్టీ ప్రభుత్వం హోం శాఖ కనుసన్నల్లో నడిచే ఢిల్లీ పోలీసులను ఇప్పుడు ప్రయోగిస్తోంది. రిజర్వేషన్లపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై ఫేక్ వీడియో పోస్ట్ చేశారంటూ ఆ శాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆగమేఘాల మీద తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. విచారణకు హాజరు కావాలంటూ హుకుం జారీచేసి వెళ్లారు.

పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా తాను ప్రజలకు చేసిందేమిటో చెప్పుకుని ఓట్లడగటం సర్వ సాధారణం. మోడీ సారధ్యంలో పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, నల్ల చట్టాలు, రైతుల ఆందోళనలు ఉపసంహరణ.., కరోనా కాలంలో శవాల కుప్పలు, పళ్లాల మోతలు.. పెట్రో, గ్యాస్ ధరల బాదుడు, ఆకాశాన్నంటిన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇత్యాది ఘనకార్యాలను ఏమని చెప్పుకోగలరు? ఇక ప్రపంచ సూచీలన్నింటా పాతాళమేనాయె! పేదల్ని నిరుపేదలుగా దిగజార్చి కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు కట్టబెట్టడమే మోడీ నెరవేర్చిన గ్యారెంటీ!

అయోధ్య రామ్‌లల్లా ఓట్లు రాల్చ లేదనీ, వికసిత భారత్ కట్టుకథయేనని ప్రజలు గుర్తు పట్టేశారు. మొదటిదశ ఎన్నికల్లో అడుగుజారిందని అర్థమయ్యాక 2002 గుజరాత్ మారణకాండకు పురిగొల్పిన భాషను ప్రధాని మోడీ తన అంబుల పొదిలోంచి బయటకు తీశారు. మత విద్వేష వ్యాఖ్యలతో ఉద్రిక్తతలు పెంచేపని చేస్తున్నారు. ముస్లింలకు వ్యతిరేకం గా విషం చిమ్ముతున్నారు. అది చాలదన్నట్టు 400 సీట్లిస్తే రాజ్యాంగం మార్చేస్తామని తమ అంతే వాసుల రణన్నినాదాలు ప్రతిపక్షాలు సరిగ్గా వాసన పట్టాయి. మనరాష్ట్రంలో ప్రతిపక్షాలు మన ముఖ్యమంత్రి సైతం తీవ్ర స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. బీజేపీ ప్రచారం కూడా ప్రజలను ఆకట్టుకోవట్లేదు సరికదా రిజర్వేషన్లు పొందే తరగతుల వారు ఎదురు తిరిగే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ప్రజలను ఏమార్చడానికి ఈ నోటీసుల తతంగాన్ని ముందుకు తెచ్చారన్నది నిర్వివాదాంశం.

అసలు రిజర్వేషన్లపై బీజేపీ వైఖరి, దాని మాతృసంస్థ ఆరెస్సెస్ వైఖరేంటి? దాని వ్యవస్థాపకులేమన్నారు? బీజేపీ నేతలు ఇన్నాళ్లూ ఏం మాట్లాడారు? ఈ ప్రశ్నలకు వారెవ్వరూ సమాధానాలివ్వరు. ఇస్తే వారి బండారం బయటపడుతుంది. "ఇప్పుడు కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు అవసరం లేదు. ఎందుకంటే ఏ కులం కూడా వెనుకబడి లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పదేండ్లే కొనసాగించాలి. ఆ తరువాత కుల ప్రాతిపదిక రిజర్వేషన్లు రద్దు చేయాలి" అని ది హిందూ పత్రికతో ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక వేత్త ఎంజి వైద్య 2015లోనే కుండబద్దలు కొట్టారు. ఇక ప్రస్తుత ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఒక కమిటీ ఏర్పాటు చేసి సమీక్షించాలని, ఏ కేటగిరీకి ఎంతకాలం అవసరమో నిర్ణయించాలని 2015 లోనూ, రిజర్వేషన్ల అనుకూలురు, వ్యతిరేకుల మధ్య సామరస్య వాతావరణంలో చర్చలు జరగాలని 2019లోనూ సెలవిచ్చారు. పరివార్ మూల పురుషుడు హెడ్గేవార్ మొదలు అందరిదీ ఇదే మాట. ఇప్పుడు కొత్తగా ఏం చెబుతారు?

పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా తాను ప్రజలకు చేసిందేమిటో చెప్పుకుని ఓట్లడగటం సర్వ సాధారణం. మోడీ సారధ్యంలో పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, నల్ల చట్టాలు, రైతుల ఆందోళనలు ఉపసంహరణ.., కరోనా కాలంలో శవాల కుప్పలు, పళ్లాల మోతలు.. పెట్రో, గ్యాస్ ధరల బాదుడు, ఆకాశాన్నంటిన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇత్యాది ఘనకార్యాలను ఏమని చెప్పుకోగలరు? ఇక ప్రపంచ సూచీలన్నింటా పాతాళమేనాయె! పేదల్ని నిరుపేదలుగా దిగజార్చి కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు కట్టబెట్టడమే మోడీ నెరవేర్చిన గ్యారెంటీ! జీఎస్టీ పేరుతో రాష్ట్రాల వనరులన్నీ ఊడ్చేసినా, పన్ను కేటాయింపులను తొక్కిపెట్టినా, రుణ పరిమితిని తగ్గించేసినా కేరళ సహా అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు బీజేపీ పాలిత రాష్ట్రాలకన్నా మెరుగ్గా పాలన సాగిస్తున్నాయి.

కేంద్రం అన్యాయంపై కేరళ ప్రభుత్వం ఢిల్లీలో చేపట్టిన నిరసన ప్రతిపక్షాల ఐక్య గొంతును వినిపించింది. తొలుత జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సొరేన్, ఆ తరువాత ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌లను అరెస్టు చేయించిన కేంద్రం కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తెపై ఈడి ద్వారా కేసు పెట్టడం, పలు రాష్ట్రాల్లో దాడులు చేయించడం తదితర ఎత్తులన్నీ ముగిసిపోగా, తాజాగా రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులతో నోటీసులిప్పించింది. ఆయన నోటికి తాళం వేయాలని బహుశా కాషాయ నేతల పేరాశ కావచ్చు. ఇప్పటికే సీఎస్‌డీఎస్ -లోక్‌నీతి సర్వే తేల్చినట్టు ఆర్థికాంశాలే రేపటి ఎన్నికల్లో కీలకం కానున్నాయి. ఇక మిగిలింది నిరంకుశ పాలకులకు కర్రుకాల్చి వాతపెట్టేందుకు ఓటర్లు సిద్ధమవడమే.

'ఓటు' శక్తివంతమైన ఆయుధం



నీరా చాంధోక్

ప్రజాదరణ పొందిన నాయకున్ని తొలగించుకోడానికి, హత్య చెయ్యడమే ఏకైక మార్గంగా ఉన్న పురాతన రోమ్‌లో అదృష్టవశాత్తు మనం జీవించడం లేదు. మనకు ఎన్నికల వ్యవస్థ ఉంది. ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో ఎన్నికలు ప్రాముఖ్యత గల ఘట్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. అది స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాలను సాధించే ఏకైక ప్రభుత్వ రూపం కాబట్టి చాలా విలువైనది. ఇవన్నీ మంచి సమాజానికి చాలా ముఖ్యం. దీనిని అధికారంపై ఉన్న పరిమితులు సురక్షితంగా ఉంచుతాయి. ప్రజలను, ఒక వ్యక్తి నిరంకుశత్వం కంటే కూడా రాజ్యాంగమే పాలిస్తుంది. పౌరులుగా, మానవులుగా మన హోదాను ప్రాథమిక హక్కులు రక్షిస్తాయి. అధికారాన్ని సంక్లిష్టమైన నిరోధ, సమతౌల్యాలు (చెక్స్ అండ్ బ్యాలెన్సెస్) పరిమితం చేస్తాయి. పౌరుల మినహాయింపు, వారిపై విధించే నేరపూరిత చర్యలకు ఎన్నుకోబడిన నాయకులే బాధ్యత వహించాలి. ఈ నేపథ్యం ఉన్న ఎన్నికల మార్కెట్లో పార్టీలు ఓట్ల కోసం పోటీపడుతున్నాయి.

సంక్లిష్టమైన 2024 ఎన్నికల షెడ్యూల్లో ఇప్పటికే మనలో కొందరు ఓటు వినియోగించుకోగా, కొందరు ఇంకా వినియోగించు కోవాల్సి ఉంది. సమ న్యాయపాలన, క్రమబద్ధీకరించే స్వతంత్ర సంస్థలు, పౌరహక్కులు, బలహీన వర్గాల సంరక్షణ (ముఖ్యంగా మైనార్టీలు), పార్లమెంట్‌కు బాధ్యత వహించే కార్యనిర్వాహక వర్గం, అప్రమత్తంగా ఉండే మీడియా, పౌర సమాజం లాంటి ప్రజాస్వామిక మూల స్తంభాలు కూల్చివేయబడిన సమాజంలో మనం మన ఓటు హక్కును వినియోగిస్తున్నాం. తోటి పౌరులను మత ప్రాతిపదికన నిరంతరం లక్ష్యంగా చేసుకున్న సమాజంలో మనం ఓటును వినియోగిస్తున్నాం. ప్రజాస్వామ్యం అనే ధనిక ప్రపంచం ఏమీ లేనిదిగా బహిరంగమైంది. ఇప్పుడు మనకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఉంది. రాజకీయ ప్రసంగాల్లో, ఆచరణల్లో నీచత్వాన్ని ప్రవేశపెట్టిన పార్టీని ఓడించడానికి మనం ఉపయోగించే ఓటు ఒక శక్తివంతమైన ఆయుధం. పునః పంపిణీ గురించి, గుర్తింపు రాజకీయాల్లో అట్టడుగున ఉన్న భారతీయులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం గురించి మాట్లాడే పార్టీకి ఓటు వేసే అవకాశం మనకు ఉంది.

భారతీయ జనతాపార్టీ మ్యానిఫెస్టో దేనికి సంబంధించింది అనేది స్పష్టంగా లేదు. ఎందుకంటే, ఆ పార్టీ మోడీ పేరుతో హామీలకు, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను నిందించే రాజకీయ ప్రసంగాలకు మాత్రమే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో, సుదీర్ఘకాలంగా స్త్రీవాదులు డిమాండ్ చేస్తున్నట్లు గృహిణులకు అలవెన్సులు ప్రకటించారు. ప్రభుత్వ సంస్థల్లో, ప్రయివేటు రంగంలో ఉద్యోగాల్లోకి ప్రవేశించే యువకులకు స్టైపెండ్‌తో కూడిన శిక్షణ ఇస్తామని, ప్రభుత్వ రంగంలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మహిళలకు, కార్మికులకు, రైతులకు, వ్యాపారంలో, ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో అట్టడుగున ఉన్న వారికి సంవత్సరానికి లక్ష రూపాయల గ్రాంట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది.

సామాజిక ఆదాయం 'హామీలు', అట్టడుగునున్నవారి గుర్తింపుకు సంబంధించిన విషయాల ప్రస్తావన, నాయకుని ఔదార్యంతో కూడిన ప్రసంగంలో ఎక్కడా లేదు. పునః పంపిణీ మార్గం ద్వారా సమానత్వం కోసం చివరి వరకు నడిచేందుకు కాంగ్రెస్ పార్టీ సంకోచించింది. వనరుల కొరత కారణంగా అత్యంత సంపన్నులకు, నిరుపేదలకు మధ్య భయంకరమైన అంతరం ఉందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బహిరంగ సభల్లో మాట్లాడతాడు. లోతైన శ్రేణీగత, అసమాన సమాజంలో సామాజిక మార్పు తీసుకు రావాలనుకున్న గాంధీ, జవహర్ లాల్ నెహ్రూల పార్టీ సమానత్వం గురించి ఎందుకు



భారతీయ జనతాపార్టీ మ్యానిఫెస్టో దేనికి సంబంధించింది అనేది స్పష్టంగా లేదు. ఎందుకంటే, ఆ పార్టీ మోడీ పేరుతో హామీలకు, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను నిందించే రాజకీయ ప్రసంగాలకు మాత్రమే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో, సుదీర్ఘకాలంగా స్త్రీవాదులు డిమాండ్ చేస్తున్నట్లు గృహిణులకు అలవెన్సులు ప్రకటించారు. ప్రభుత్వ సంస్థల్లో, ప్రయివేటు రంగంలో ఉద్యోగాల్లోకి ప్రవేశించే యువకులకు స్టైపెండ్‌తో కూడిన శిక్షణ ఇస్తామని, ప్రభుత్వ రంగంలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మహిళలకు, కార్మికులకు, రైతులకు, వ్యాపారంలో, ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో అట్టడుగున ఉన్న వారికి సంవత్సరానికి లక్ష రూపాయల గ్రాంట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది.

మాట్లాడలేకపోతుంది? మన తోటి పౌరులు జీవించడానికి విలువైన జీవితాన్ని అందించే విషయంలో రాజకీయ చైతన్యం గల ప్రజలుగా మనం ఎందుకు మాట్లాడలేక పోతున్నాం?

ఉదాహరణకు పేదరికాన్ని తీసుకుంటే, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా వివరాలు ప్రభుత్వం విడుదల చేయనప్పటికీ, దారిద్ర్య రేఖ అంటే ఏమిటో మనకు చెప్పనప్పటికీ, పేదలు, ధనవంతులు, కానటువంటి మనం పూరి గుడిసెలు దాటి వెళ్ళేటప్పుడు అది మన రోజువారీ జీవితాల వెంట వస్తూనే ఉంటుంది. మండు వేసవిలో, ఎముకలు కొరికే చలిలో, వర్షాకాలంలో, తుఫాన్ సమ యంలో మన దేశ రాజధాని వీధుల్లో ప్రజలు నిద్రించడం మనం చూస్తాం. ట్రాఫిక్ లైట్ల వద్ద వికలాంగులు, చంటి పిల్లల్ని ఒళ్ళో పెట్టుకున్న మహిళలు, చిన్న పిల్లలు బిచ్చమెత్తుకుంటూ మన చుట్టూ చేరతారు. చాలామంది భారతీయులు పేదరికం నుండి బయట పడ్డారని చెప్పే నాయకుల మాటలు విశ్వసించే సంశయ వాదులకు ఇదే తగిన రుజువు. ఎనభై మూడు కోట్ల భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ గురించి ప్రధానమంత్రి మాట్లాడతాడు, కానీ తినడానికి తిండిని సంపాదించుకోలేని స్థితిలో ఉన్నవారు కూడా ఈ ప్రజలే. పేదరికానికి ఇంతకన్నా పెద్ద రుజువు అవసరమా?

అయితే పేదరికం గురించి సంగ్రహంగా మాట్లాడడానికి ఇది సరిపోదు. పౌర సమాజంలో 'అవసరాల విధానం' ఉత్పాదితమే పేదరికం అని జర్మన్ తత్వవేత్త విల్హెల్మ్ ఫ్రెడ్రిక్ హెగెల్ అన్నాడు. అదే ఒక ఆర్థిక వ్యవస్థ. పేదరికానికి, అనారోగ్యానికి ఆర్థిక క్రమమే కారణమైతే పేదలపై విధించిన తప్పిదాలను సరిచెయ్య డానికి మనం బాధ్యత వహించాలి. ఇది, న్యాయానికి ప్రాథమిక అంశాన్ని ఏర్పాటు చేస్తుంది. నేను కారు నడుపుతూ, ఎలాంటి హెచ్చరికలు లేకుండా అకాస్మాత్తుగా రద్దీగా ఉండే రోడ్డుపై కారును నిలిపివేస్తే, నా వెనుక ఉన్న కార్లకు జరిగే నష్టానికి నేనే బాధ్యత వహించాలి. ఒకవేళ ట్రాఫిక్ లైట్ల వద్ద స్థిరంగా నిల్చొని ఉన్న నా కారుపై, ఎవరైనా తమ కారుతో దూసుకొని వస్తే నాకు జరిగే నష్టానికి ఆ కారు నడిపే వ్యక్తి బాధ్యత వహించాలి. మన సమాజం చరిత్ర అంచులకు నెట్టి వేసిన వారికి, సామాజిక వివక్షతకు గురైన వారికి, మంచి జీవితాన్ని ప్రసాదించే వనరులు నిరాకరించబడిన వారికి, ఓటుకు భిన్నమైన రీతిలో గొంతెత్తి చాటే హక్కును కోల్పోయిన వారికి మనం రుణపడి ఉండాలి. చరిత్ర నుండి ప్రయోజనాలు పొందిన వారు, నష్టపోయిన వారికి రుణపడి ఉండాలి. ఇది, మంచి సమాజానికి ఉండే ప్రాథమిక నిబంధన. పేదరికాన్ని సృష్టించి, పునః సృష్టించిన సమాజంలో మనం భాగంగా ఉన్నాం కాబట్టి మనం తోటి పౌరులకు రుణపడి ఉండాలి. పేదలకు విధించబడిన తప్పిదాలను సవరించాలి. పెరుగుతున్న ఆదాయాలకు అనుగుణంగా పౌరులు చెల్లించే ప్రగతిశీల పన్నుల విధానాన్ని సంపన్నులు అంగీకరించాలి. మానవ జీవన ప్రమాణాలకు దిగువన జీవిస్తున్న మన సొంత ప్రజలకు కనీసంగా మనం రుణపడి ఉండాలి. ప్రభుత్వం ఈ పన్నులను తమ స్వంత విజయాలను ప్రచారం చేసుకోవడం కోసం కాక ప్రజా సంక్షేమం కోసం వినియోగిస్తుంది.

బడుగు, బలహీన వర్గాలకు డబ్బును వెచ్చించే విధానం దీర్ఘకాలంలో పని చెయ్యదు. ఇది, ఉపాధి కల్పన సృష్టి కోసం ప్రభుత్వాన్ని ఒత్తిడి చెయ్యకుండా అడ్డుకుంటుంది. ప్రభుత్వం నుండి డబ్బును తీసుకునే విధానం, ప్రభుత్వంపై హక్కులున్న పౌరుల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. నియంతలు ఉచిత రేషన్లను తమ వ్యక్తిగత సంచుల్లో ఇవ్వడానికి, పౌరుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వెయ్యడానికి కూడా సిద్ధపడి ఉన్నారు కాబట్టి, డబ్బు మంజూరు చేసే విధానం ఖచ్చితంగా సామాజిక ప్రజాస్వామ్యం ఏర్పాటుకు దోహదం చెయ్యదు. తరువాత, పని చేసే సాధారణ హక్కుకు చాలా

బడుగు, బలహీన వర్గాలకు డబ్బును వెచ్చించే విధానం దీర్ఘకాలంలో పని చెయ్యదు. ఇది, ఉపాధి కల్పన సృష్టి కోసం ప్రభుత్వాన్ని ఒత్తిడి చెయ్యకుండా అడ్డుకుంటుంది. ప్రభుత్వం నుండి డబ్బును తీసుకునే విధానం, ప్రభుత్వంపై హక్కులున్న పౌరుల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. నియంతలు ఉచిత రేషన్లను తమ వ్యక్తిగత సంచుల్లో ఇవ్వడానికి, పౌరుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వెయ్యడానికి కూడా సిద్ధపడి ఉన్నారు కాబట్టి, డబ్బు మంజూరు చేసే విధానం ఖచ్చితంగా సామాజిక ప్రజాస్వామ్యం ఏర్పాటుకు దోహదం చెయ్యదు. తరువాత, పని చేసే సాధారణ హక్కుకు చాలా ప్రాధాన్యత ఉంది. కార్ల్ మార్క్స్ చెప్పినట్లు శ్రమ, మనిషి యొక్క స్వీయ వ్యక్తీకరణ. అందుకే పని చేసే హక్కును చట్టం చెయ్యాల్సిన అవసరం ఉంది. ఇది ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న సామాజిక ప్రజాస్వామ్య రాజ్య లక్షణం. కొన్ని నిధులను మంజూరు చేయడం వల్ల మాత్రమే అసమానతలను అధిగమించలేం.

ప్రాధాన్యత ఉంది. కార్ల్ మార్క్స్ చెప్పినట్లు శ్రమ, మనిషి యొక్క స్వీయ వ్యక్తీకరణ. అందుకే పని చేసే హక్కును చట్టం చెయ్యాల్సిన అవసరం ఉంది. ఇది ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న సామాజిక ప్రజాస్వామ్య రాజ్య లక్షణం. కొన్ని నిధులను మంజూరు చేయడం వల్ల మాత్రమే అసమానతలను అధిగమించలేం. దానికి ఒకవైపు ప్రగతిశీల పన్నుల విధానం అవసరం కాగా, అది ప్రతి పౌరునికి పని చేసే సాధారణ హక్కును కల్పిస్తుంది.

సంస్థాగతంగా వనరులను పునః పంపిణీ చేసే ప్రగతిశీల పన్నుల విధానాన్ని రాజకీయ చైతన్యం గల ప్రజలు సమర్థించాలి. మనం, మన తోటి పౌరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. మనం ఒకే దేశంలో నివసిస్తున్నాం, దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం, జాతీయ జెండాకు వందనం చేస్తున్నాం, జాతీయ గీతం కోసం లేచి నిలబడు తున్నాం. అవే చట్టాలకు లోబడి ఉంటున్నాం. రాజకీయ చైతన్యం గల సమాజంలో ప్రతీ పౌరుడు సమానమైన నైతిక, రాజకీయ విలువల్ని కలిగి ఉండాలి. రాజకీయ జోక్యం, సమానత్వ సమాజాన్ని సృష్టించి, పోషించాలి.

చివరగా, ఇతరుల పట్ల మన బాధ్యత, కనీస సామాజిక ఆదాయం మంజూరు చేయడంతోనే నిలిచిపోతుందా? సంతృప్తిగా జీవించగలిగే సమాజం వైపు మనం కలిసి పయనించకూడదా? మనల్ని సమానత్వ మార్గంలో నడిపించే సరైన పార్టీకి ఓటు వేయడమే నవ భారతం కోసం జరిగే పోరాటానికి నాందీ. నవ భారతంలో చిన్న పిల్లలు ట్రాఫిక్ లైట్ల వద్ద యాచించరు, ఇక్కడ చిన్న పిల్లలు చెత్తా చెదారం కోసం చెత్త డబ్బాల్లో చేతులతో వెతికే పని చెయ్యరు. మనకున్న ప్రజాస్వామిక సాధనం, ఓటు ఒక్కటే. ప్రజాస్వామ్యం మనకందించిన అత్యంత అద్భుతమైన బహుమతి 'సమానత్వం'. దీని గురించి ఉచ్చరించని పార్టీకి ఓటు వేయడం లేక 'నోటా' పై ఓటు వేయడం ద్వారా మన ఓటును వృధా చెయ్యవద్దు.

("ద వైర్" సౌజన్యంతో)

(వ్యాసకర్త ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

నాయకులొస్తున్నారు



ఎలక్షన్లలో ఓట్ల కలెక్షన్స్ కోసం
సంకలెగరేస్తూ వస్తున్నారు
కద్దరంగీల మెరుపుల ఉరుకులతో
ఊహకందని ఆలోచనలతో
పరుగు పరుగున వచ్చేస్తున్నారు

వీధి వీధిలో
తూతూ మంత్రాల చిట్టింపుల్ని
ఎంతో ఆర్భాటంగా వల్లించడానికి
కనివిని ఎరుగని మమకారంతో
కారెక్కి ఇట్లనే వస్తున్నారు
భుజాల్ని తడిమేసి
నవ్వుల్ని విసిరేసి
వాగ్దానాల బాణాలతో
నమ్మకాన్ని వెంటాడి పట్టడానికి
రయ్యి రయ్యిన వచ్చేస్తున్నారు

గుడిసె గుడిసెను తట్టి
ప్రతి వ్యక్తిని నిద్ర లేపి
బాగోగులు కనుక్కొని
ఓటు కొనుక్కోడానికి ఏకంగా
బారులు తీరి నిలుచుంటారు
భవిష్యత్తులో
అభివృద్ధి అందలమెక్కే చిత్రాల్ని
అరచేతిలో చూపిస్తూ
నమ్మకాన్ని కొల్లగొట్టే తీరుకు
ఊతమిచ్చి కదులుతున్నారు
అయ్యా నాయకులొస్తున్నారు
ఆకలి కడుపుల్ని నింపుతామని
మనసు గాయాన్ని మాపుతామని
జెండాలేసుకు వచ్చేస్తున్నారు
ఎన్నడూ ఎరుగని దారుల్ని
వెతికి వెతికి పట్టుకుంటూ
నాలుగు చక్రాల వాహనాల్లో
అద్దంలో నుంచి చూస్తూ వస్తున్నారు

వలసెల్లిన పల్లెను ఓదార్చడానికి
చితికిల పడిన రైతు భుజం తట్టడానికి
బడుగులు అడుగంటిన తీరును
లాలించి బుజ్జగించడానికి
ముందస్తు ప్రణాళికలతో
సక్కగా ఇట్లనే వచ్చేస్తున్నారు
అయ్యా నాయకులొస్తున్నారు
ఐదేండ్లకోసారి
ముచ్చట్లతో మురిపించడానికి
ముద్దరేసే వేళ్లను లెక్కించడానికి
వచ్చేస్తున్నారు..

- నరెద్దుల రాజారెడ్డి
సెల్: 9666016636

'అష్టవంకర్ల నవభారతం' - పుస్తక పరిచయం

వి.విజయ్ కుమార్
8555802596

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, రచయిత పరకాల ప్రభాకర్ రాసిన 'అష్టవంకర్ల నవభారతం' పదేండ్ల మోడీ పాలన డొల్లతనాన్ని బయటపెట్టింది. తలకిందులుగా ఉన్న ప్రపంచంలో ఏ వ్యవస్థలైనా అడ్డదిడ్డంగా అష్టవంకర్లతో ఉండడం సహజమే. దశాబ్దన్నర కాలంగా ఈ దేశపు నడతా, నడకా భీతి గొలుపుతోంది. వెన్నెముక లేని మీడియా, మచ్చికైన అన్ని సమాచార వ్యవస్థలూ ఆప్టికల్ ఇల్యూషనరీ, డిజిటల్ ఇమేజరీ లతో అన్ని వంకర్లనీ సరళరేఖల్లా కనబడేలా చేయడంలో తమ పాత్రని బ్రహ్మాండంగా నిర్వర్తిస్తున్నాయి. మెజారిటీ ప్రజలకు అందే 90 శాతం సమాచారమంతా ఈ దేశపు నేతల తాలూకా స్తోత్ర పాఠాలు. మహా అయితే "డివైన్" కామెడీలు. జాతీయ వార్తలు రాజకీయ నాయకుల రోజువారీ డైరీల నివేదనలు. ప్రభాకర్ ఈ వ్యాసాలు విభిన్న సందర్భాల్లో రాసినవే అయినా వీటిలో లౌకిక, ఉదారవాద, బహుళవాద స్వభావంలోనూ, ప్రజాస్వామిక విలువల విషయంలో దారుణంగా రాజీపడినతీరు, గణతంత్ర వ్యవస్థ నుండి భారత్ ఎంతగా దిగజారిందో చెప్పే ప్రయత్నం చేశారు. జేఎన్‌యూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లాంటి ప్రతిష్టాకర విద్యాసంస్థల్లో చదువుకుని, సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్ని నికార్సైన సమాచారంతో సాధికారికంగా వ్యాఖ్యానిస్తూ వచ్చే ప్రభాకర్ ఈ వ్యాస సంకలనం చదువరులతో చాలా విషయాలు ముట్టడిస్తుంది. అందుకే ఈ పుస్తకం విలువ అపారం.


వలసవాద ఆలోచన నిర్మూలన గురించీ, మూలాల గురించి గర్వపడటం గురించీ, ప్రజలు విధులు పాటించటం లాంటి అమృత కాలపు ఐదు ప్రతిజ్ఞల గురించే కాదు, దరిద్ర నిర్మూలన, ఆకలి, అసమానతల గురించీ, విద్వేషాలకు తావివ్వని సమాజం గురించీ ఏ హామీలు లేవన్న విషయాన్ని గురించీ ప్రశ్నిస్తుంది. అంతేకాదు వంకర తిరిగిన ప్రతిపక్షం కాళ్లను తిన్నగాచేసి, కలిసికట్టుగా నిలబెట్టే పని జరక్కపోతే మోడీ, షాల నాయకత్వంలోని బీజేపీ, ఎన్నికల్లో ఓటమిపాలైనంత మాత్రాన భారత గణతంత్ర వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రమాదం అదృశ్య మవ్వదనే చేదు నిజాన్నీ చెబుతుంది. ఒకే మతస్తుల దేశమనే తప్పుడు పునాదిపై నిలబెట్టే సంకుచిత భావనని తుడిచేయాల్సిన అవసరాన్నీ, అమ్ముడుపోయే రాజకీయ పార్టీల గురించి అప్రమత్తం చేయకపోతే పొంచున్న ప్రమాదాల గురించీ చెబుతుంది.

1990 నుంచి నూతన బీజేపీ అంతకంతకు ఎదిగిన వైనాన్ని పూసగుచ్చినట్టు వివరించారు ప్రభాకర్. భారత చరిత్రలో హిందూ, హిందూత్వ, భారతీయ అస్తిత్వం చాలాకాలం వరకు ఒక అంగీకృత రాజకీయ భావనగా లేదనీ క్రమంగా హిందుత్వ భావన ప్రజల్లోకి ఎలా చొప్పించారో ప్రభాకర్ శక్తివంతంగా వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ "జనాభా" రాజకీయాల గురించి మాట్లాడుతూ, ఒకవైపు జనాభా పెరుగుదల (2.1) సాధారణ స్థాయిలోనే ఉన్నా, దేశాభివృద్ధికి జనాభా వేగంగా పెరగడమే ఆటంకం అంటూ చెప్పడం వెనుక చాలా స్పష్టమైన సంకేతం ఉందంటారు పరకాల. జనాభా లెక్కల్ని ఆసాంతం అధ్యయనం చేసి ఆ విస్ఫోటనలోని డొల్లతనాన్ని బయటపెట్టారు. మరీ ముఖ్యంగా యూపీలో ప్రభుత్వం వక్త్రం చేసే ఒక అసంబద్ధపు జనాభా అసమతుల్యత గురించి వాస్తవాలు విప్పే ప్రయత్నం చేశారు. మూడో బిడ్డని కంటే రూ.5 లక్షల జరిమానా లాంటి అంశాలను కూడా చర్చించారు.

2021 ప్యూ నివేదిక ఆధారంగా భవిష్య రాజకీయ వ్యవస్థ ఎలా ఉండబోతుందో విశ్లేషణ చేశారు. 95 కోట్ల వయోజనులున్న దేశంలో ఒక శాతం కంటే తక్కువ శాంపిల్ సర్వే తో దేశ భవిష్యత్తు ఎలా నిర్ణయిస్తారో అనూహ్యమన్నారు. అమెరికాలో జాతి వివక్ష మీద బాహ్యంగా వెలువరించే అభిప్రాయాలకంటే చాలా ఎక్కువ జాతి వివక్ష జనాల్లో ఉన్నట్లే, 'మనుషుల్ని కొట్టి చంపటం హిందూత్వకు విరుద్ధం' అని చెప్పే ఆర్ఎస్ఎస్ నాయకులు, సోషల్ మీడియాలో ముస్లిం వ్యతిరేక విద్వేష ప్రచారం చేయడం లాంటిదేననీ స్పష్టం చేస్తారు.

భారత్ వెలుగుతోందా? మిణుకుమిణుకు మంటోందా?

భారత్ 132వ స్థానంలో వెలిగిపోతోంది మిణుకు మిణుకుమంటూ! మనకు తోడుగా మయన్మార్ 149, నేపాల్ 143 స్థానంలో! ఆఖరికి శ్రీలంక కూడా 73వ స్థానంలో ఉంది! మరి విశ్వగురుత్వానికి ఈ రాంక్ చాలా? ప్రభుత్వ రంగ సంస్థల్ని ఆశ్రితులకు అప్పజెప్పి అచ్చేదిన్ ప్రజలకు తెచ్చివ్వడం సాధ్యమేనా? అని ప్రశ్నిస్తారు. 75 ఏళ్ల ఆజాదీ అమృత మహోత్సవంలో బిల్కిస్ బానో గ్యాంగ్ రేప్ నేరస్తులని విడుదల చేయడమూ, 2021 ఎన్నికల్లో ముఖ్యమంత్రే స్వయంగా, 80శాతం హిందువులకి 20శాతం ముస్లింలకీ మధ్య జరిగే ఎన్నికలే ఇవి అని ప్రకటించడమూ, ఉత్తరాఖండ్‌లో "ధర్మ సంసద్" లో "20 లక్షల మంది ముస్లింలను మనం వంద మందిమి చంపడానికి సిద్ధపడితే, భారతదేశం హిందూ దేశంగా మారిపోతుందని" ఒకడు నేరుగా ప్రకటించడమూ, యూనివర్సిటీలూ, శాస్త్ర సాంకేతిక విద్యాసంస్థలూ, సైన్స్ కాంగ్రెస్ సభలూ అన్నీ క్రమంగా కాషాయపు రంగు పులుముకోవడమూ, అహర్నిశలు పనిచేసే డిజిటల్ వేదికల ద్వారా పనిగట్టుకుని అశాస్త్రీయ అంశాలను ప్రచారంలో పెట్టి ప్రజలను గందరగోళపరచటమూ, ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్, యాజమాన్యాలపై పట్టు సాధించటమూ, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.5 వేల కోట్ల పార్టీ ఫండ్‌ను వసూలు చేసుకోవడమూ గురించి వివరించారు. స్కిల్



ఈ దేశపు అంతులేని అసమానతల గురించి మన ముందుంచిన సత్యాలు దిగ్భ్రాంతికరంగా ఉంటాయి. కోవిడ్ -19 కారణంగా 99శాతం మానవాళి ఆదాయాలు ఘోరంగా పడిపోగా అది ప్రారంభమైనప్పటి నుంచీ ప్రతి 26 గంటలకు ఒక కొత్త బిలియనీర్ సృష్టించబడగా, పేదరికపు కూపంలోకి జారిపోయిన భారతీయులు 60శాతం మందనీ, మొదటి పదిమంది ధనవంతుల్లో ఒక్కొక్కడు రోజుకు పది లక్షల డాలర్ల చొప్పున ఖర్చు పెడితే వాళ్ళ సంపద కరగటానికి 441 సంవత్సరాలు పడుతుందనీ, అదే సమయంలో సంవత్సరానికి 21లక్షల మంది ఆకలితో మరణిస్తున్నారనీ, ప్రతి నాలుగు సెకండ్లకు ఒకరు మరణిస్తున్నారనీ, 77,500 కోట్ల డాలర్ల 100 మంది భారతీయుల సంపదలో 5 శాతం పెరుగుదల ఒక్క ఆదానీ గ్రూప్‌దేననీ చెబుతారు.

ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, బేటి పడావో బేటి బచావో, అమృత్‌కాల్ లాంటి అంతూ పొంతూ లేని మిథ్యా ప్రతిబింబాల గురించి ఆందోళన చెందుతారు ప్రభాకర్.

ఈ దేశపు అంతులేని అసమానతల గురించి మన ముందుంచిన సత్యాలు దిగ్భ్రాంతికరంగా ఉంటాయి. కోవిడ్ -19 కారణంగా 99శాతం మానవాళి ఆదాయాలు ఘోరంగా పడిపోగా అది ప్రారంభమైనప్పటి నుంచీ ప్రతి 26 గంటలకు ఒక కొత్త బిలియనీర్ సృష్టించబడగా, పేదరికపు కూపంలోకి జారిపోయిన భారతీయులు 60శాతం మందనీ, మొదటి పదిమంది ధనవంతుల్లో ఒక్కొక్కడు రోజుకు పది లక్షల డాలర్ల చొప్పున ఖర్చు పెడితే వాళ్ళ సంపద కరగటానికి 441 సంవత్సరాలు పడుతుందనీ, అదే సమయంలో సంవత్సరానికి 21లక్షల మంది ఆకలితో మరణిస్తున్నారనీ, ప్రతి నాలుగు సెకండ్లకు ఒకరు మరణిస్తున్నారనీ, 77,500 కోట్ల డాలర్ల 100 మంది భారతీయుల సంపదలో 5 శాతం పెరుగుదల ఒక్క ఆదానీ గ్రూప్‌దేననీ చెబుతారు.

వ్యవసాయ రంగం గురించి

జీడీపీలో 27శాతం వ్యవసాయ రంగానిదే అయినా, 64శాతం గ్రామీణ శ్రామిక శక్తి ఈ రంగంలోనే వున్నా, 2004-2012 మధ్యలో మూడు కోట్ల మంది వ్యవసాయాన్ని ఎందుకు వదిలేశారో, ఈ నేపథ్యంలో వచ్చిన వ్యవసాయక చట్టాల రద్దును ఎందుకు కోరారో విశ్లేషించారు. ఈ దేశంలో వ్యవసాయం గురించి మాట్లాడటం అంటే ఈ దేశపు ప్రతి ఆరు కుటుంబాల్లో ఓ కుటుంబం గురించీ, 86శాతం చిన్న సన్నకారు రైతాంగం గురించీ మాట్లాడుతున్నట్టేనంటారు. వ్యవసాయం గురించి నిర్ణయం అంటే 54శాతం ప్రజల గురించి నిర్ణయమేననీ అయినా కూడా 1965లో జరిగిన వ్యవసాయ రంగం మీద చర్చ తర్వాత ఈ దేశపు వ్యవసాయ రంగం గురించి మళ్లీ కూలంకషంగా చర్చ జరిగిన దాఖలాలే లేవంటారు. ఇదే సమయంలో వ్యవసాయక చట్టాలు సమర్థించే ఆర్థికవేత్తలు, 'కనీస మద్దతు ధర' అవసరం లేదని ఎందుకు భావిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తారు.

మహమ్మారి - అరాజకీయం గురించీ

అన్నింటికన్నా ప్రముఖంగా కోవిడ్ సంక్షోభంలో ఆలోచించటాన్నీ, రాయడాన్నీ, మాట్లాడటాన్నీ ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమంగా ఎలా ముద్రవేశారో తాను స్వయంగా ఎదుర్కొన్న అనేక అనుభవాలని చెబుతారు. కోవిడ్ సమయంలో ట్విట్టర్‌ను ప్రభావితం చేయడం, బ్రెజిల్ తర్వాత కోవిడ్ మరణాల సంఖ్య ఇండియాలో ఎక్కువైనా మోడీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం, జీడీపీలో రూ.1.8 లక్షల కోట్ల మేర నష్టం జరిగినా, రెండే రెండు వారాల్లో 15 లక్షల మంది ముంబై నుంచి వలస కార్మికులు వెళ్లిపోయినా, ఒక్క మహారాష్ట్రనే రూ.82 వేల కోట్ల విలువైన ఆర్థిక ఉత్పత్తి కోల్పోవడం జరిగినా మౌనంగా ఉండిన ప్రభుత్వ అలసత్వాన్ని ప్రశ్నిస్తారు ప్రభాకర్. నార్వే, స్వీడన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, బ్రిటన్, బ్రెజిల్, ఇటలీ ఇంకా ప్రపంచంలో అనేక దేశాలు కోవిడ్ మీద దర్యాప్తులకు స్వయంగా ప్రభుత్వాలే చేపడితే ఇక్కడ కోవిడ్ కోసం 35 వేల కోట్ల రూపాయల ఖర్చు గురించీ, పిఎం కేర్ ఫండ్స్ గురించీ లెక్కల వూసే లేదంటారు. వ్యాక్సిన్ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంతవరకూ ప్రభుత్వ సంస్థల కంటే ప్రయివేటు ఆస్పత్రుల సరఫరాకే మొగ్గు చూపిన వైనాన్ని ఆధారాలతో సహా బయటపెడతారు. ఈ పుస్తకంలో ప్రముఖుల మూలాల్ని ఏవిధంగా పెకలించారో, ఫాదర్ స్టాన్ స్వామి వంటి వారి మరణానికి కారణమైన కాఠిన్య చట్టాల గురించీ, ఇతర అనేక అంశాల గురించీ వివరంగా రాశారు పరకాల ప్రభాకర్.

నార్వే, స్వీడన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, బ్రిటన్, బ్రెజిల్, ఇటలీ ఇంకా ప్రపంచంలో అనేక దేశాలు కోవిడ్ మీద దర్యాప్తులకు స్వయంగా ప్రభుత్వాలే చేపడితే ఇక్కడ కోవిడ్ కోసం 35 వేల కోట్ల రూపాయల ఖర్చు గురించీ, పిఎం కేర్ ఫండ్స్ గురించీ లెక్కల వూసే లేదంటారు. వ్యాక్సిన్ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంతవరకూ ప్రభుత్వ సంస్థల కంటే ప్రయివేటు ఆస్పత్రుల సరఫరాకే మొగ్గు చూపిన వైనాన్ని ఆధారాలతో సహా బయటపెడతారు. ఈ పుస్తకంలో ప్రముఖుల మూలాల్ని ఏవిధంగా పెకలించారో, ఫాదర్ స్టాన్ స్వామి వంటి వారి మరణానికి కారణమైన కాఠిన్య చట్టాల గురించీ, ఇతర అనేక అంశాల గురించీ వివరంగా రాశారు పరకాల ప్రభాకర్.

"నాది నిస్సందేహంగా, నిస్సంకోచంగా వినిపించే విమర్శనాత్మక అసమ్మతి గళం. సూటిగా, నేరుగా వినిపించే గొంతుక. మన ప్రభుత్వమూ, ప్రజావ్యవస్థలూ, నేతలూ, రిపబ్లిక్ ఆశయాల నుండీ, ప్రకటించిన లక్ష్యాలనుండీ, ప్రజలకు చేసిన వాగ్దానాల నుండీ వైదొలిగితే, అధికారంలో ఉన్నవారికి వాస్తవాన్ని నేరుగా ఎత్తిచూపే స్వరమిది." ప్రభాకర్ గారి ఈ స్వరం భాస్వరమై మండాల్సిన తరుణమిది.

(డాక్టర్ పరకాల ప్రభాకర్ రాసిన (THE CROOKED TIMBER OF NEW INDIA) "అష్టవంకర్ల 'నవ' భారతం" సంకలనంపై సమీక్ష)



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలక ఘట్టం

- భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది
- ద్వేషాలపై సమాజ నిర్మాణం జరగదు : తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-షాద్‌నగర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమైన ఘట్టమని, అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను స్కాన్ చేసి ఎలా ఓట్లు వేశారో, పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీజేపీని స్కాన్ చేసి ప్రజలు ఓట్లు వేయాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని హెూటల్ దేవి గ్రాండ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, శాసన, కార్య నిర్వాహక, న్యాయవ్యవస్థ సైతం విధ్వంసం అవుతుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత రాజ్యాంగం ఉంటుందా, రాజ్యాంగ ఫలాలు అందరికీ అందుతాయా.. లేదా.. అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారని తెలిపారు. దేశంలో సామాజిక నిర్మాణం ఎలా జరగాలనే విషయం కూడా రాజ్యాంగంలో పొందుపర్చారని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో బీజేపీ ఉందని వివరించారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులను ప్రజలు నిలదీయాలని, ప్రజాస్వామ్యం అంటే స్వేచ్ఛ, సమానత్వమని, కానీ దేశంలో మాత్రం ఎవరు ప్రశ్నించినా.. వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపే పరిస్థితి ఉందని విమర్శించారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థలు మరింత విధ్వంసమయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అంతేకాదు, జర్నలిస్టులతో కలిసి ఇలాంటి మీడియా సమావేశాలు ఉంటాయో లేదో అనే అనుమానమూ తలెత్తుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సింది మేధావులు, కవులు, రచయితలు, జర్నలిస్టులే కాదని, ప్రజలు కూడా చైతన్యవంతమై ప్రశ్నించాలని కోరారు. ద్వేషాలపై సమాజ నిర్మాణం జరగదని, ప్రేమ ఉంటేనే సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి హెూదా ఉన్న వారు విశాల మనసు కలిగి ఉండాలని సూచించారు. అందుకే ప్రజలు ఓటు వేసేటప్పుడు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రొఫెసర్ వనమాల, రాఘవాచారి, రవిచంద్ర, ప్రజా సంఘాల నాయకులు వెంకటరమణ, జనార్దన్, అర్జునప్ప, టీజీ శ్రీనివాస్, రవీంద్రనాథ్, రాము, అనంతయ్య, కరుణాకర్, బాల్ రాజ్, బీజిలిసత్యం, బుస జంగయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌భవన్‌లో రాసలీలలు?

పశ్చిమ బెంగాల్ గవర్నర్‌పై లైంగిక ఆరోపణలు

- మహిళా ఉద్యోగి అభియోగం
- తోసిపుచ్చిన సీ.వీ ఆనంద బోస్
- గవర్నర్‌పై తృణమూల్ కాంగ్రెస్ ఆగ్రహం
- ప్రధానిని ప్రశ్నించిన నేతలు
- నేడు పర్యటన.. గురువారమే రాజ్‌భవన్‌కు మోడీ



కోల్‌కతా : ప్రధాని మోడీ పర్యటనకు ఒక రోజు ముందు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర గవర్నర్ సీ.వీ ఆనంద బోస్‌పై లైంగిక ఆరోపణలు కలకలం రేపాయి. రాజ్‌భవన్‌లో ఒక మహిళా ఉద్యోగి రాష్ట్ర గవర్నర్ తనను వేధించారని ఆరోపించారు. ఈ ఆరోపణలను రాజ్‌భవన్ వర్గాలు, గవర్నర్ ఖండించారు. రాజ్‌భవన్ ఆవరణలోని క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న మహిళ ముందుగా రాజ్‌భవన్ అవుట్‌పోస్టు వద్దకు చేరుకున్నది. ఆ తర్వాత అక్కడి నుంచి హేర్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. దీంతో రాష్ట్ర పోలీసులు ఆ మహిళ వాంగ్మూలాన్ని నమోదు చేశారు.. అయితే ఈ విషయంలో ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం పదవిలో ఉన్నప్పుడు గవర్నర్ క్రిమినల్ ప్రొసీడింగ్‌ల నుంచి మినహాయింపు పొందుతాడు.


అయితే, ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగా పెద్ద దుమారం రేపింది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), బీజేపీల మధ్య వాగ్యుద్ధానికి దారి తీసింది. కాగా, గవర్నర్‌పై లైంగిక ఆరోపణల అంశాన్ని టీఎంసీ నేతలు సామాజిక మాధ్యమాల్లోకి లాగారు.

"బెంగాల్ గవర్నర్‌పై వేధింపుల ఆరోపణలు కోల్‌కతాలోని రాజ్‌భవన్ ప్రతిష్టను ఫణంగా పెట్టాయి. ప్రధాని మోడీ గురువారమే కోల్‌కతా చేరుకుని రాత్రికి రాజ్‌భవన్‌లో బస చేశారు. మోడీ.. సీ.వీ ఆనంద బోస్‌ను వివరణ అడుగుతారా?" అని టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు.

కాగా, ఆ మహిళ తన ఫిర్యాదులో రెండు విషయాలను ప్రస్తావించారు. ఒకటి ఏప్రిల్ 24న, మరొకటి గురువారం. రాజ్‌భవన్‌లో కాంట్రాక్ట్‌పై పనిచేస్తున్న ఆమె.. స్టాఫ్ క్వార్టర్స్‌లో నివసిస్తున్నది. గతనెల 19న తన రెస్యూమెతో తనను కలవాల్సిందిగా గవర్నర్ తనను కోరినట్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. "24న మధ్యాహ్నం 12.45 గంటలకు, అతను నన్ను తన ఆఫీసు గదికి పిలిచారు. కొంత చర్చ తర్వాత నన్ను హత్తుకున్నారు. నేను ఎలాగోలా ఆఫీస్ రూమ్ నుంచి బయటకి వచ్చాను. అతను ఏప్రిల్ 24న, ఈ నెల 2న మరోసారి నాకు కాల్ చేశారు. నేను భయపడి నా సూపర్‌వైజర్‌ని నాతో పాటు సమావేశ గదికి తీసుకెళ్లాను. పని గురించి కాసేపు మాట్లాడిన తర్వాత సూపర్‌వైజర్‌ని వెళ్లిపొమ్మన్నారు. అతను నా ప్రమోషన్ గురించి మాట్లాడుతూ సంభాషణను పొడిగించారు. రాత్రికి ఫోన్ చేస్తానని, ఎవరికీ చెప్పవద్దన్నారు. నేను నిరాకరించటంతో.. ఆయన నన్ను తాకటానికి ప్రయత్నించారు. నేను అభ్యంతరం తెలిపి వెళ్లిపోయా" అని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నది.

ఈ ఘటనపై రాష్ట్ర ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ రాత్రికి ప్రధాని వచ్చి రాజ్‌భవన్‌లో బస చేస్తారు. ఈ సమయంలో, ఒక మహిళపై అఘాయిత్యానికి పాల్పడినట్టు గవర్నర్‌పై ఆరోపణ ఉన్నది. ఇది సిగ్గుచేటు" అని ఆమె చెప్పారు. కాగా, గవర్నర్‌పై పరువు నష్టం, రాజ్యాంగ వ్యతిరేక మీడియా ప్రకటనలను పేర్కొంటూ కోల్‌కతా, డార్జిలింగ్, బరాక్‌పూర్‌లోని రాజ్‌భవన్ ప్రాంగణంలోకి మంత్రి చంద్రిమా భట్టాచార్య ప్రవేశాన్ని నిషేధిస్తూ రాజ్‌భవన్ గురువారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి హాజరయ్యే ఏ కార్యక్రమంలోనూ తాను పాల్గొనబోనని గవర్నర్ ప్రకటించారు. మంత్రిపై తదుపరి చట్టపరమైన చర్యల కోసం భారత అటార్నీ జనరల్‌ను సంప్రదించారు. అలాగే, ఎన్నికల సమయంలో అనధికారికంగా దర్యాప్తు చేస్తున్నారనే నెపంతో పోలీసులు రాజ్‌భవన్‌లోకి ప్రవేశించకుండా నిషేధించారు. పశ్చిమ బెంగాల్ మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి శశి పంజా గవర్నర్ తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బెంగాల్‌లో తన ర్యాలీల సందర్భంగా ప్రధాని ఈ అంశంపై స్పందించాలని కోరారు. గవర్నర్ చర్యలు సిగ్గుచేటని అన్నారు.

ఖండించిన గవర్నర్



గవర్నర్ సి.వి ఆనంద బోస్.. ఈ ఆరోపణలను ఖండించారు. "సత్యం విజయం సాధిస్తుంది. ఇలాంటి కథనాలకు భయపడను" అని అన్నారు. "ఎవరైనా నన్ను కించపరచటం ద్వారా ఎన్నికల ప్రయోజనాలను కోరుకుంటే, దేవుడు వారిని ఆశీర్వదిస్తాడు. కానీ బెంగాల్‌లో అవినీతి, హింసకు వ్యతిరేకంగా నా పోరాటాన్ని వారు ఆపలేరు" అని ఆయన అన్నారు. ఈ పరిణామం ప్రధాని పశ్చిమ బెంగాల్ పర్యటనకు ముందే చోటు చేసుకోవటం బీజేపీని ఇరుకున పెట్టిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. శుక్రవారం కృష్ణానగర్, బోల్పూర్, బీర్భూమ్ లోక్‌సభ నియోజకవర్గాల్లో మూడు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొననున్న ఆయన.. రాత్రి బస చేయటం కోసం గురువారం రాజ్‌భవన్‌కు చేరుకున్నారు.

అరాచక శక్తులను ఎదిరిద్దాం..

- ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు
- తానూ కమ్యూనిస్టు ఉద్యమాల్లో పనిచేశా : ఆత్రం సుగుణ
- బీజేపీని ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యం : జె.వెంకటేశ్
- ఆదిలాబాద్‌లో సీపీఐ(ఎం) పార్లమెంట్ స్థాయి సమావేశం



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రతినిధి

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వంటి అరాచక శక్తులను ఎదిరించడానికి కలిసి పోరాడుదామని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో తమకు మద్దతు ప్రకటించడం పట్ల సీపీఐ(ఎం)కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి డి.మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇది వరకు తాను కమ్యూనిస్టు ఉద్యమాల్లోనే పని చేసినట్లు గుర్తు చేశారు. సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించడం సంతోషంగా ఉందని తెలిపారు. బీజేపీకి ఓటు వేస్తే బతుకులు ఆగమవుతాయని, ప్రజలు ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఎన్నికల్లో సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని చెప్పారు. పదేండ్ల బీజేపీ పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదన్నారు. నిరుద్యోగులకు కొలువులు కల్పించడం, కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో విఫలమైందని, ఎలాంటి అభివృద్ధీ చేయలేదని విమర్శించారు. ఆదిలాబాద్‌లో సీసీఐ పరిశ్రమను తెరిపించలేదని, కొత్త పరిశ్రమలను నెలకొల్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత కలహాలు, కుల కొట్లాటలు తప్ప బీజేపీ చేసిందేముందని ప్రశ్నించారు. ఈ పదేండ్ల పాలన వీటి చుట్టే తిరిగిందని విమర్శించారు. మోడీ చెబుతున్న సబ్‌కా వికాస్ ఎక్కడా కనిపించడం లేదని, ఇప్పటికీ 5 లక్షల గ్రామాలకు తాగునీటి సరఫరా లేదని అన్నారు. తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి చేయని బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. వామపక్షాలు బలపడటం ప్రజాస్వామ్యానికి రక్ష అని.. పార్లమెంటు ఎన్నికల్లో రెండు అంకెల స్థానాలు గెలిచి లోక్‌సభలో అడుగుపెడుతామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తొడసం భీంరావు, సీనియర్ నాయకుడు లంక రాఘవులు, బండి దత్తాత్రి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శులు సంకె రవి, కూశన రాజన్న, నిర్మల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం నూతన్‌కుమార్, బద్రాద్రి జిల్లా కార్యదర్శి లంక జమున, నాయకులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్ పాల్గొన్నారు.

నన్ను, నా భర్తను చంపేస్తానని...

బెంగళూరు : తనను, తన భర్తను చంపేస్తానని బెదిరించి హస్సన్ నగరంలోని ఎంపీ క్వార్టర్స్‌లో జేడీ(ఎస్) ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తనపై అఘాయిత్యా నికి పాల్పడినట్టు ఆ పార్టీకి చెందిన 44 ఏండ్ల మహిళా కార్యకర్త ఫిర్యాదు చేశారు. దీనిపై ఈ నెల 1న బెంగళూరులో కేసు నమోదయింది. 2021లో ఈ దారుణం జరిగిందని, ఈ ఘటనను ప్రజ్వల్ రేవణ్ణ తన ఫోన్‌లో రికార్డు చేసుకున్నాడని తెలిపింది. ఈ ఫుటేజ్‌తో బెదిరిస్తూ జనవరి 1, 2021 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 25 వరకూ అనేకసార్లు లైంగికదాడికి పాల్పడ్డా డని బాధిత మహిళ తెలిపింది. తనకు, తన భర్త ప్రాణాలకు ముప్పు ఉందనే భయంతో ఇన్ని రోజులు ఈ విషయంపై ఫిర్యాదు చేయలేదని, తన కంప్లెయింట్‌లో మహిళ పేర్కొంది. ఈ ఫిర్యాదుతో ఐపీసీలోని సెక్షన్లు 376 (2) (ఎన్), సెక్షన్ 354 (బి), (సి)తో పాటు ఐటీ చట్టం 2000లోని వివిధ సెక్షన్ల ప్రకారం కూడా ప్రజ్వల రేవణ్ణపై కేసు నమోదయింది. ఒక హస్టల్లో కొంత మంది మహిళా విద్యార్థినులకు సీట్లు కోరుతూ 2021లో ఎంపీని కలవడానికి వెళ్లినప్పుడు తరువాత రోజు రమ్మని చెప్పారని, తరువాత రోజు ఎంపీ క్వార్టర్స్‌లో తుపాకీతో బెదిరించి బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డారని మహిళ తెలిపింది.

హెచ్.డి. రేవణ్ణపై కిడ్నాప్ కేసు ..

ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తండ్రి, జేడీ(ఎస్) ఎమ్మెల్యే హెచ్.డి. రేవణ్ణపై కేసు నమోదైంది. ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపులకు పాల్పడిన బాధితు రాలిలో ఒకరిని కిడ్నాప్ చేసినట్లు ఆరోపణలతో హెచ్‌డి రేవణ్ణపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. బాధితురాలు గతంలో హెచ్‌డి రేవణ్ణ ఇంట్లో పనిమనిషిగా ఆరేండ్ల పాటు పనిచేసిందని, ప్రజ్వల్‌రేవణ్ణ ఆమెపై దారుణానికి పాల్పడినట్లు ఇటీవల విడుదలైన వీడియోల్లో ఉందని పోలీసులు తెలిపారు. కిడ్నాపైన మహిళ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తు న్నారు. తనపై అరాచకానికి పాల్పడిన ప్రజ్వల్ రేవణ్ణకు వ్యతిరేకం గా సాక్ష్యం చెప్పకుండా నిరోధించేం దుకే ఆమెను కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు.

బాధితురాలి కుమారుడు గురు వారం సాయంత్రం మైసూరు జిల్లా లోని కె.ఆర్. నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలి పారు. ఏప్రిల్ 29న కె.ఆర్. నివాసి అయిన సతీష్ బాబన్న ఆమెను బలవంతంగా హెచ్.డి. రేవణ్ణ నివా సానికి తీసుకెళ్లా రని, అప్పటి నుంచి కనిపించడం లేదని ఫిర్యాదులో తెలిపారు. పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని ఏప్రిల్ 26న కూడా తమ ఇంటికి వచ్చి తన తల్లిదండ్రులను బెదిరించారని తెలి పారు. గతంలో ఆరేండ్ల పాటు తన తల్లి హెచ్.డి. రేవణ్ణ ఇంట్లో పని చేశారని, మూడేండ్ల క్రితం గ్రామానికి తిరిగి వచ్చారని అన్నారు. హెచ్.డి. రేవణ్ణ ఆదేశాల మేరకు సతీష్ బాబన్న తన తల్లిని కిడ్నాప్ చేశారని, ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొ న్నారు. తన తల్లిని రక్షించాలని, వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతు న్నాను అని ఫిర్యాదుదారు తెలిపారు.



బెయిల్ పిటీషన్ వెనక్కి తీసుకున్న రేవణ్ణ

లైంగిక వేధింపుల కేసులో జేడీఎస్ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ తన ముందస్తు బెయిల్ దరఖాస్తును వెనక్కి తీసుకున్నారు. బెంగుళూరు సెషన్స్ కోర్టులో ఆయన ఆ పిటీషన్ వేశారు. ఈ కేసులో హెచ్‌డీ రేవణ్ణపై నాన్ బెయిలబుల్ అభియోగాలు ఏమీ లేవని ప్రత్యేక దర్యాప్తు బృందం పేర్కొన్నది. దీంతో హెచ్‌డీ రేవణ్ణ తన బెయిల్ పిటీషన్‌ను వెనక్కి తీసుకు న్నారు. హసన్ జిల్లాలోని హోలెనర్సి పురా నియోజకవర్గం నుంచి రేవణ్ణ జేడీఎస్ ఎమ్మెల్యేగా గెలిచారు. హెచ్‌డీ రేవణ్ణ ఇంట్లో పనిచేస్తున్న ఒక మహిళ ప్రజ్వల్‌తో పాటు హెచ్‌డీ రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల కేసును నమోదు చేసిన సంగతి తెలిసిందే.



రోహిత్ వేముల ఆత్మహత్యపై
పోలీసుల నివేదిక

- తనకు తానుగా ఆత్మహత్య చేసుకున్నాడంటూ హైకోర్టుకు రిపోర్టు
- తప్పుడు నివేదిక అంటూ భగ్గుమన్న విద్యార్థి లోకం
- అప్పటి వీసీ అప్పారావును అరెస్టు చేయాలి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి నివేదిక
- కొత్త ప్రభుత్వమైనా సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలి : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక

నవతెలంగాణ-మియాపూర్

ఎనిమిదేండ్ల క్రితం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య కేసు.. తాజాగా మళ్లీ తెరపైకి వచ్చింది. శుక్రవారం తెలంగాణ హైకోర్టులో రోహిత్ వేముల కేసు విచారణ సందర్భంగా కేసు నివేదికను పోలీసులు సమర్పించారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని నివేదికలో పేర్కొన్నారు. తనకు తానుగా ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నివేదిక సమర్పించారు. అంతేకాదు, రోహిత్ ఎస్సీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి కాదని రిపోర్టులో పోలీసులు తేల్చి చెప్పారు. అయితే ఈ నివేదికపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి లోకం ఒక్కసారిగా ఆందోళనకు గురయింది. పోలీసులు నివేదికపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎనిమిదేండ్ల నుంచి విచారణ చేపట్టిన పోలీస్ వ్యవస్థ నివేదికను పూర్తిగా బీజేపీ పర్యవేక్షణలో తయారు చేసిందన్నారు. ప్రధాన ఆరోపణ ఎదుర్కొంటున్న అప్పటి వీసీ శాఖమూరి అప్పారావు పేరును తొలగించడం, వారితోపాటు దత్తాత్రేయ స్మృతి ఇరానీ, రామచంద్రరావు, ఏబీవీపీ నాయకులు సునీల్ కుమార్‌ను ఇందులో బాధ్యులుగా చేర్చకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముగ్గురు ఏసీపీలు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లుగా ఉండి అప్పటి ప్రభుత్వంలో పనిచేసిన వారి వల్లనే ఈ నివేదిక ఇలా ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అప్పటి ఆందోళన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ సైతం పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించి రోహిత్ వేములకు న్యాయం చేయాలని కోరారు.

పిడుగుపడి రైతు మృతి

నవతెలంగాణ-ములకలపల్లి



పిడుగుపడి రైతు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని సీతారామ ప్రాజెక్టు కాలువ ఒడ్డు సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పూసుగూడెం పంచాయతీ ఒడ్డు రామవరం గ్రామానికి చెందిన బోడ శివరామ్ (40) ధాన్యం ఆరబోసుకునేందుకు సీతారామప్రాజెక్టు కాలువ ఒడ్డుకు వెళ్లాడు. తోటి రైతులతో కలిసి ధాన్యం ఆరబోసుకుంటుండగా సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు పడింది. దీంతో బోడ శివరాం అక్కడికక్కడే మృతి చెందాడు. శివరామ్ పక్కనే ఉన్న సుమారు 10 మంది రైతులు సొమ్మసిల్లిపోయారు. కొద్దిసేపటికి వారంతా కోలుకున్నారు. మరో రైతు గుగులోతు శ్రీను అపస్మారక స్థితికి వెళ్లడంతో తోటి రైతులు పాల్వంచ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రచారంలో ముందున్న జహంగీర్

భువనగిరి లోక్‌సభలో సీపీఐ(ఎం)కు ఆదరణ

- ఇప్పటికే నియోజకవర్గాన్ని చుట్టేసిన అభ్యర్థి
- చర్చనీయాంశమవుతున్న ప్రజా సమస్యలు
- వెనుకబాటుతనంపై ఆందోళన
- బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై ప్రజల్లో నిర్లిప్తత



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఉధృతమవుతున్న వేళ భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో సీపీఐ(ఎం)కు ప్రజల ఆదరణ పెరుగుతున్నది. ఆ పార్టీ అభ్యర్థి ఎండీ. జహంగీర్ ప్రచారంలో ముందున్నారు. నిరుపేదల సమస్యలను ఎజెండా చేస్తున్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను ఇప్పటికే చుట్టేశారు. పునర్విభజన తర్వాత ఏర్పడిన భువనగిరి లోక్‌సభ స్థానంలో మూడుసార్లు సాధారణ ఎన్నికలు జరిగాయి. రెండుసార్లు కాంగ్రెస్, ఒకసారి బీఆర్ఎస్ గెలిచాయి. ఈ రెండు ప్రధాన పార్టీలు నియోజక వర్గం నుంచి పార్లమెంటుకు ప్రాతినిథ్యం వహించినా అభివృద్ధిలో అట్టడుగుస్థానంలోనే ఉంది. సంక్షేమం మరుగున పడింది. దీంతో నియోజకవర్గ ప్రజల్లో నిర్లిప్తత చోటుచేసుకుంది. గెలిచిన ఈ పార్టీలు అభివృద్ధి కార్యక్రమాలను ఆశించిన స్థాయిలో చేయకపోవడంతో స్థానిక ప్రజల్లో ఆందోళనకు కారణమైంది. ఎవరో వస్తారనీ, ఏదో చేస్తారని ఆశించిన స్థానికులకు భంగపాటే మిగిలింది. చివరకు జాతీయ పార్టీ కాంగ్రెస్, గత పదేండ్లుగా అధికారాన్ని ఏలిన బీఆర్ఎస్ రాజధానికి కూతవేటు దూరంలో భువనగిరి అభివృద్ధిని పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పుడు ఈ రెండు అంశాలు లోక్‌సభ ఎన్నికల్లో ఎజెండా అవుతున్నాయి. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ఏప్రిల్ 19న నామినేషన్ వేశారు. ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి చెరుపల్లి సీతారాములు తదితరుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం సాగుతున్నది.

ఎర్రటి ఎండల్లో ఉత్సాహంగా...

నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పార్టీ ప్రచారం చాపకిందనీరులా నడుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్‌సభ స్థానాలకు సీపీఐ(ఎం) భువనగిరిలో మాత్రమే బరిలోకి దిగింది. మిగతా చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. గత నెల రోజులుగా స్థానికంగా ఉండే సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, యువత జహంగీర్ తరపున ప్రచారం చేస్తున్నారు. మండు టెండల్లోనూ ముందుకుసాగుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఆయన లోక్‌సభ నియోజకవర్గమంతా చుట్టేశారు. భువనగిరి, ఆలేరు, జనగామ, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల పర్యటన చేపట్టారు. స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరిస్తున్నారు. పరిష్కారాలను చెబుతున్నారు. ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతున్నారు. ఎన్నికల ముందే కాదు ఎన్నికల తర్వాతా తాము ప్రజల్లోనే ఉంటామని స్పష్టం చేస్తున్నారు.

ఇంటింటికి సీపీఐ(ఎం) అభ్యర్థి

పార్లమెంటు స్థానంలో ప్రతిరోజూ ఏదో ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి జహంగీర్ వెళుతున్నారు. ఉదయం, సాయంత్రం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మధ్యాహ్నం ఆయా గ్రామాలు, పట్టణాలు, మున్సిపాల్టీ కూడళ్లతో, ప్రజలతో కార్నర్ మీటింగ్‌లు పెడుతున్నారు. లోక్‌సభ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 18 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని కలిసేందుకు సీపీఐ(ఎం) భారీ ప్రణాళిక రూపొందించింది. బృందాలు ఏర్పాటు చేసింది. ఒకవైపు ఎన్నికల వేడి కొనసాగుతుండగా, సూర్యునికి ఎదురేగి ప్రచారం చేస్తుంది. 45 డిగ్రీల ఎండలోనూ ఇటు అభ్యర్థి, అటు పార్టీ నాయకత్వం ఎన్నికల్లో సత్తాచాటే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసమే కాకుండా, నియోజకవర్గ వెనుకబాటు, అక్కడ నెలకొన్న సమస్యలు, వృత్తులు, రైతులు, కార్మికులు, పరిశ్రమలు, వ్యవసాయ కార్మికులు, సామాజిక తరగతుల పరిస్థితులు, మహిళలు, విద్యార్థులు, యువత, సాగునీటి, తాగునీటి పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నారు. ఎన్నికల అనంతరం స్థానిక సమస్యలపై సమరభేరి మోగిస్తామని కూడా తెగేసి చెబుతున్నారు.

పలువురి మద్దతు..పద్మశ్రీ విఠలాచార్య సైతం..

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు రోజు రోజుకు మద్దతు పెరుగుతున్నది. నియోజక వర్గం లోని మేధావులు, విద్యావంతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, యువత జహంగీర్ గెలుపుకోసం పట్టుదలతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మొన్నటిదాకా అధికారం పీఠంపై కూర్చున్న బీఆర్ఎస్ అభ్యర్థుల ను ఢీ కొంటున్నారు. నియోజకవర్గానికి చెందిన ఉపాధ్యాయులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య లాంటి మేధావులు సైతం సీపీఐ(ఎం)కు మద్దతు పలికారు. ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలకు బాహాటంగానే పిలుపునిచ్చారు. అలాగే ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సైతం అండగా ఉంటామంటూ మద్దతు తెలియజేసింది. ఇలా ఎందరో ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు చెబుతూ జహంగీర్‌ను ఆశీర్వదిస్తున్నారు.

సమస్యలపై ప్రత్యర్థులకు సవాల్

ఎన్నికల్లో గెలవడానికి, డబ్బులు, మద్యం పంపిణీ చేస్తూ, అవకతవకలకు పాల్పడుతున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజా సమస్యలను ఎజెండా చేస్తున్న జహంగీర్ సవాల్ విసురుతున్నారు. ఎన్నికల్లో నిజాయితీగా పోటీ చేయాలనీ, ప్రజలు ఎవరిని గెలిపిస్తారో చూద్దామని అంటున్నారు. భువనగిరి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నాయనీ, అయినా నియోజకవర్గం ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నిస్తున్నారు. ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీలను ప్రశ్నిస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో ప్రజలతో మమేకమవుతున్న జహంగీర్, నియోజకవర్గ సమస్యలపై ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులతో ముఖాముఖీ చర్చకు సై అంటున్నారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం గత 15 ఏండ్లుగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందంటూ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వాలను నిలదీస్తున్నారు. ప్రజలను చైతన్యం చేస్తున్నారు. నియోజకవర్గంలో సాగు,తాగునీటి సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటాన్ని జహంగీర్ తప్పుబడుతున్నారు. ప్రజల ఆరోగ్యం అంతంత మాత్రమే. విద్య, ఉపాధి అవకాశాలు మృగ్యమయ్యాయి. నిరుద్యోగం తీవ్రంగా పెరిగింది. ఇండ్లు, ఇండ్లస్థలాల కోసం పేదలు ఇంకా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈ సమస్యలపై ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను ప్రశ్నిస్తున్నారు. అధికారంలో ఉండి నిర్లక్ష్యం చేశారంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను గెలిపించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

బీజేపీ నోరు తెరిస్తే అబద్ధాలే

(మొదటిపేజీ తరువాయి)

సీతక్క ఇలా చెప్పుకుంటూ పోతే వెనుకబడిన తరగతుల నుంచి ఎంతో మంది రాజకీయాల్లో మంత్రుల స్థాయి వరకూ ఎదిగారన్నారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధమైన బీజేపీ తమ మనువాదాన్ని తీసుకొచ్చే కుట్ర చేస్తోందన్నారు. అలా 8 రాష్ట్రాల్లో అడ్డదారుల్లోకి అధికారంలోకి కూడా వచ్చిందన్నారు. రాష్ట్రాల్లో రిజర్వేషన్ల రద్దుపై తీర్మానం చేయించి 400సీట్లు వచ్చాక లోక్‌సభలోనూ ఎత్తివేయాలనే కుట్రకు తెరతీసిందన్నారు. దీన్ని రాష్ట్ర ప్రజలంతా గమనించి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన చట్టంలో ఖమ్మం జిల్లాలో బయ్యారం ఉక్కు కర్మాగారం, రంగారెడ్డి జిల్లాలో ఐటీఐఆర్, వరంగల్ రైల్వేకోచ్, గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎంలను కాంగ్రెస్ మంజూరు చేసినా.. మోడీ ఏ ఒక్కటీ ఇవ్వలేదన్నారు. గుజరాత్‌కు తప్ప తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని, ఆ పార్టీకి తెలంగాణలో ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు.

ఎన్నికల కోడ్ ముగియగానే బకాయిలు చెల్లిస్తాం..

'మొన్నటి వరకు ఉన్న ఉద్దెరోడు రాష్ట్రానికి రూ.40వేల కోట్ల బకాయిలు పెట్టి పోయిండు. సిరిసిల్ల చేనేతలకు రూ.270కోట్లు ఉద్దెర పెట్టాడు. మా ప్రభుత్వం ఇప్పుడు వెంటనే రూ.50కోట్లు చేనేతలకు విడుదల చేస్తుంది. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగతా బకాయిలు చెల్లిస్తాం' అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. మరోవైపు అన్నీ ఉన్నా.. అల్లుని నోట్లో శని అన్నట్టుగా.. ఈ ప్రాంత అల్లుడిగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ పదేండ్లలో రూ.20లక్షలు ఖర్చు చేసి, రూ.7లక్షల కోట్ల అప్పులు చేసి కూడా ఈ ప్రాంత నిర్వాసితులకు చేసిందేమీ లేదన్నారు.

రిజర్వేషన్లపై కేటీఆర్ మాట్లాడరేమీ..

కోనసీమ నుంచి చిత్రసీమ వరకు మాట్లాడే ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఇవ్వాల ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తుంటే మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కరీంనగర్‌లో అపరమేధావి వినోద్‌కూమార్, అరగుండు బండి సంజయ్‌కి ఓటుతో బుద్ధి చెప్పి కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పెద్దపల్లిలో ధర్మపురి ప్రజలు తిరస్కరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను బీఆర్ఎస్ గతిలేక బరిలో దింపిందన్నారు. ఆయన వ్యవహారం అందిరకీ తెలిసిందేనని, 2014 ఎన్నికల్లో లక్ష్మణ్‌కుమార్ గెలిచినప్పటికీ కలెక్టర్ కాళ్లు పట్టుకుని స్వల్పమెజార్టీ చూపించి గెలిచారని ఆరోపించారు. సింగరేణిని బీజేపీ ప్రయివేటుపరం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఉండిపోయారే తప్ప ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రతి అంశానికీ సానుకూలంగా స్పందించిన ఆయన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 30వేల ఓట్ల మెజార్టీకి తగ్గకుండా గడ్డం వంశీకి 2లక్షల మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ రెండు సభల్లో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్, వినోద్, రాజ్‌ఠాకూర్, విజయ రమణారావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, పెద్దపల్లి, కరీంనగర్ అభ్యర్థులు గడ్డం వంశీ, వెలిచాల రాజేందర్‌రావు పాల్గొన్నారు.

ఆలస్యంగా సభలకొచ్చిన సీఎం..

ధర్మపురిలో మధ్యాహ్నం 2గంటలకు, సిరిసిల్లలో సాయంత్రం 4గంటలకు కాంగ్రెస్ జనజాతర జరగాల్సి ఉండగా.. సీఎం రేవంత్‌రెడ్డి ఆ పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ నామినేషన్ కోసం రాయ్‌బరేలికి వెళ్లారు. అక్కడి నుంచి హుటాహుటిన వచ్చి తొలుత ధర్మపురి సభకు రాత్రి 7గంటలకు చేరుకున్నారు. అక్కడే గంటపాటు సభలో పాల్గొని తిరిగి సిరిసిల్లకు రోడ్డు మార్గంలో బయల్దేరి 9గంటలకు చేరుకున్నారు. ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నమే పార్టీ శ్రేణులు జనసమీకరణ చేయగా ముఖ్యమంత్రి రాక కోసం ఎదురుచూశారు. హాజరైన వారిలో చాలామంది ఇండ్లకు వెళ్లిపోయారు.

హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసే కుట్ర

- కులం,మతం పేరుతో బీజేపీ రాజకీయాలు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సీతాఫల్ మండి, అడ్డగుట్ట డివిజన్‌ల్లో రోడ్డు షో



నవతెలంగాణ-ఓయూ

"హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది. కుల, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నది. ప్రధాని మోడీ పేదోళ్లకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచి అదానీ, అంబానీలకు రూ.14 వేల కోట్ల రుణమాఫీ చేసిండు" అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం అడ్డగుట్ట, సీతాఫల్‌మండి డివిజన్‌లలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2014లో బడే భాయ్ మోడీ మస్త్ కథలు చెప్పిండన్నారు. ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని, ప్రతి ఒక్కరికీ ఇల్లు , రైతుల ఆదాయం డబుల్ అని పెద్ద పెద్ద బిల్డప్‌లు ఇచ్చిండన్నారు. ఇప్పుడు నల్లధనం ఏదయ్యా మోడీ అంటే తెల్లమొఖం వేసిండని విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రై ఐదేండ్లయిందని.. ఆయన చేసిందల్లా కుర్ కురే ప్యాకెట్లు పంచుడేనని అన్నారు. హైదరాబాద్‌లో వరదలు వస్తే రూపాయి ఇయ్యలే, మెట్రోకు పైసా ఇయ్యలే కానీ గుజరాత్‌లో వరదలు వస్తే మాత్రం మోడీ ప్రత్యేక విమానం వేసుకొని పోయి రూ. వెయ్యి కోట్లు ఇచ్చిండని గుర్తు చేశారు. సికింద్రాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం చేసిండో చెప్పి ఓట్లు అడగాలన్నారు. పెట్రోల్, డీజిల్ మీద రాష్ట్రాలకు వాటా ఇవ్వకుండా రూ.30 లక్షల కోట్లు వసూలు చేశారని, ఈ పైసలతో జాతీయ రహదారులు కట్టామంటున్నారని, మరి టోల్ ఎందుకు వసూల్ చేస్తున్నారని ప్రశ్నించారు. రూ.30 లక్షల కోట్లలో రూ.14 లక్షల కోట్లు అదానీ, అంబానీలకు రుణమాఫీ చేశారని తెలిపారు.

భారీగా బంగారం పట్టివేత

- 34 కిలోల బంగారం, 43 కిలోల వెండి స్వాధీనం
- శంషాబాద్‌లో ఘటన

నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో కారులో తరలిస్తున్న బంగారం, వెండి ఆభరణాలను ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకున్నారు. సుమారు 34కిలోల బంగారం, 43కిలోల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల నేపథ్యంలో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా కారులో తరలిస్తున్న 34 కిలోల బంగారం, 43 కిలోల వెండి ఆభరణాలను పట్టుకున్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. వీటిని ముంబాయి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ విషయంపై ఎలక్షన్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆభరణాలకు సంబంధించిన ఆధారాలు, తరలింపుపై ఆరా తీస్తున్నారు.

విలీన గ్రామాలను తిరిగి తీసుకొస్తాం

- ప్రతి ఇంటికీ సౌరశక్తి విద్యుత్ ఏర్పాటు
- మేడారం జాతరకు జాతీయ హోదా
- దేశానికి పాంచ్ న్యాయ్...రాష్ట్రానికి ఆరు గ్యారంటీలు : కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టోను ఆవిష్కరించిన దీపాదాస్‌మున్షీ, శ్రీధర్‌బాబు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలుపుతామని వాగ్దానం చేసింది. ప్రతి ఇంటికీ సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపింది. కోట్లాది ప్రజల ఆరాధ్యదైవం మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని భరోసానిచ్చింది. ఇప్పటికే దేశానికి పాంచ్ న్యాయ్ పేరుతో హామీలిచ్చిన కాంగ్రెస్... రాష్ట్రానికి ఆరు గ్యారంటీలను ప్రకటించి, అందులో కొన్నింటిని అమలు చేశామని పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ ప్రజలకు ప్రత్యేక హామీల పేరుతో ఆ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, అజరుద్దీన్, సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌తోపాటు పలువురు సీనియర్ నేతలతో కలిసి 'ఇందిరమ్మ రాజ్యం.... ఇంటింటా సౌభాగ్యం' పేరిట ప్రత్యేక మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దీపాదాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని మోడీ పదే పదే పప్పు అన్నారనీ, ఆయనే దేశ ప్రజల న్యాయం కోసం భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్ర చేపట్టారని తెలిపారు. రాహుల్ యాత్రలతో బీజేపీ ఓడిపోతుందనే భయం మోడీకి పట్టుకుందని ఎద్దేవా చేశారు.

మ్యానిఫెస్టోలోని అంశాలివే...

- హైదరాబాద్ మహా నగరంలో బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) ప్రాజెక్ట్ పున్ణప్రారంభం.
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014 ప్రకారం కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం), హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి పక్కనుంచి రాపిడ్ (వేగవంతమైన) రైల్వే వ్యవస్థ. మైనింగ్ విశ్వవిద్యాలయం
- భద్రాచలం దేవాలయ అభివృద్ధికి అడ్డుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం- 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామాలైన ఏటపాక, గుండాల, పురుషోత్తం పట్నం, కన్నెగూడెం, పిచుకలపాడు తిరిగి తెలంగాణాలో విలీనం
- పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హెూదా
- హైదరాబాద్‌లో నిటి అయోగ్ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు
- నూతన ఎయిర్‌పోర్టులు
- రామగుండం-మణుగూరు నూతన రైల్వే లైన్
- నాలుగు నూతన సైనిక పాఠశాలల ఏర్పాటు
- కేంద్రీయ విద్యాలయాల సంఖ్య పెంపుదల
- నవోదయ విద్యాలయాల సంఖ్య రెట్టింపు
- జాతీయ క్రీడల విశ్వవిద్యాలయ నిర్మాణం
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్)
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ)
- భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఏఆర్ఐ) క్యాంపస్
- నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ
- అధునాతన వైద్య పరిశోధనల కోసం ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) పరిధిలో కేంద్ర వైద్య పరిశోధన సంస్థ ఏర్పాటు
- 73, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయతీలకు బదిలీ

-ప్రతి ఇంటికి సౌర శక్తితో కూడిన సొంత విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటు

- నాలుగు ఇండస్ట్రియల్ కారిడార్లు. (ఏ). హైదరాబాద్- బెంగళూరు.(బీ) హైదరాబాద్ -నాగపూర్(సీ) హైదరాబాద్ - వరంగల్ (డీ) హైదరాబాద్ నుంచి నల్లగొండ మీదుగా మిర్యాలగూడ ఇండస్ట్రియల్ కారిడార్
- సింగరేణి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు
- అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంస్కృతిక, వినోద కేంద్రం
- మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హెూదా.
- డ్రై పోర్టు ఏర్పాటు
- హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు

ఈ దేశ ఆడబిడ్డలు ఓడారు

న్యూఢిల్లీ : లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ కుమారుడికి ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్ ఇవ్వడంపై ప్రముఖ రెజర్లు తీవ్రంగా స్పందించారు. 'దేశపు కుమార్తెలు ఓడిపోయారు, బ్రిజ్ భూషణ్ గెలిచారు. మేమంతా కెరీర్‌ని పణంగా పెట్టి అనేక రోజులు ఎండకు, వానకు వీధుల్లో నిరసన చేశాం. అయితే ఇప్పటి వరకు బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయలేదు. మేము ఏమీ డిమాండ్ చేయడం లేదు, మేము కేవలం న్యాయం మాత్రమే డిమాండ్ చేస్తున్నాము' అని ఒలింపిక్‌లో పతకం సాధించిన సాక్షి మాలిక్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే, 'పతకాలు సాధించిన కుమార్తెలను వీధుల్లోకి లాగడం, కుమార్తెలను లైంగికంగా వేధించిన వ్యక్తి కుమారుడికి టిక్కెట్ ఇచ్చి గౌరవించడం మన దేశ దౌర్భాగ్యం' అని మరోక ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పూనియా ఆవేదన వ్యక్తం చేశారు. 'లక్షాలాది మంది పార్టీ కార్యకర్తలు ఉన్న బీజేపీని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీల్లో ఒకటిగా పరిగణిస్తారు. అయితే ఇలాంటి బీజేపీ పార్టీ కూడా ప్రజ్వల్ రేవణ్ణ వంటి సమస్య చుట్టిముట్టిన సమయంలోనూ బ్రిజ్‌భూషణ్ కుమారుడికి టిక్కెట్ ఇచ్చింది' అని బజరంగ్ పూనియా ఎక్స్ ఖాతాలో విమర్శించారు. 'పంజాబ్, హర్యానాల్లో ఆందోళనలు జరుగుతున్న సమయంలో ప్రజలు 'ప్రభుత్వాల నుంచి ఏమీ ఆశించవద్దు, మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి' అనే ఒక నినాదాన్ని నినదించారు' అని కూడా పూనియా గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానం నుంచి బ్రిజ్‌భూషణ్ కుమారు కరణ్‌భూషణ్ సింగ్‌కు బీజేపీ టిక్కెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. శుక్రవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బీజేపీ మిత్రపక్షం జేడీ(ఎస్) ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక వేధింపులు ఫిర్యాదులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించినా, ప్రజ్వల్ రేవణ్ వద్ద 3 వేలకు పైగా అభ్యంతరక వీడియోలు, ఆడియో క్లిప్‌లు ఉన్నాయని వెల్లడైనా కరణ్ భూషణ్‌కు బీజేపీ టిక్కెట్ ఇవ్వడంపై రెజ్లర్లు నుంచి మాత్రమే కాకుండా, ఇతరుల నుంచి కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా సాక్షి మాలిక్, బజరంగ్ పూనియా, వినేష్ ఫోగట్‌తో సహా అనేక మంది ప్రముఖ రెజ్లర్లు దేశరాజధానిలో నెలల తరబడి ఆందోళనలు చేశారు. తమపై బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరుగురు రెజ్లర్లు ఆరోపించారు. ఒక మైనర్ రెజ్లర్ కూడా పోస్కో చట్టం కింద బ్రిజ్ భూషణ్‌పై ఫిర్యాదు చేశారు.

అయితే కుటుంబంపై బెదిరింపులు కారణంగా మైనర్ తన ఫిర్యాదును ఉపసంహరించుకుంది. బ్రిజ్‌భూషణ్‌పై ప్రస్తుతానికి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిల్లో మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం (రొమ్ములపై చేతులు వేయడం, నాభిని తాకడం), బెదిరింపులు వంటి అభియోగాలు ఉన్నాయి.

బ్రిజ్‌భూషణ్‌పై ఎన్ని విమర్శలు ఉన్నా అతని కుటుంబానికి మద్దతు ఇవ్వడాన్ని బిజెపి కొనసాగిస్తూనే ఉంది. బ్రిజ్‌భూషణ్ పెద్ద కుమారుడు ప్రతీక్ భూషణ్ ఇప్పటికే ఎమ్మెల్యేగా ఉండగా, ఈ సారి మరోకుమారుడు కరణ్ సింగ్‌కు బిజెపి లోక్‌సభ టిక్కెట్ ఇచ్చింది.

షా రిజర్వేషన్ల వీడియో కేసులో కఠిన చర్యలొద్దు

- హైకోర్టు


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర మంత్రి అమిత్ షా రిజర్వేషన్లను రద్దు చేస్తామనే ఫేక్ వీడియో కేసులో పిటిషనర్లు ఆరుగురిపై కఠిన చర్యలు తీసుకోరాదని ఢిల్లీ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అయితే, చట్ట ప్రకారం కేసు విచారణ చేసుకోవచ్చునని స్పష్టం చేసింది. పిటిషనర్ల అరెస్టు సహా ఎలాంటి కఠిన చర్యలు చేపట్టవద్దని చెప్పింది. అమిత్ షా ఫేక్ వీడియో కేసులో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె సతీశ్‌తో పాటు మరికొందరిని అరెస్టు చేశారు. వీరు బెయిల్‌పై విడుదలయ్యారు.

అయితే ఇదే కేసులో ఢిల్లీ పోలీసులు ఏప్రిల్ 29న జారీ చేసిన 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేయడాన్ని మన్నె సతీశ్, అస్మా తస్లీమ్, అంబాల శివకుమార్, పీ.నవీన్, కోయ గీత, పి.వంశీకష్ణ హైకోర్టులో లంచ్‌మోషన్ రూపంలో హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై జస్టిస్ విజయసేన్‌రెడ్డి విచారించి పైవిధంగా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసి తదుపరి విచారణను జూన్ 12కు వాయిదా వేశారు.

వచ్చేది సంకీర్ణమే

(మొదటిపేజీ తరువాయి)

ర్యాలీ నడుమ రామగుండం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని టీ జంక్షన్ నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, దీంతో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదనతో ఒక మాట అన్నందుకే ప్రభుత్వం కక్ష్య గట్టి ఈసీకి ఫిర్యాదు చేసి తనపై నిషేధం విధించేలా చేశారన్నారు. ఇదే ప్రధాని, కేంద్ర మంత్రి ఇష్టానురీతిగా మాట్లాడితే ఎన్నికల కమిషన్ ఎలాంటి నిషేధాలు విధించడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు నెలల కిందటి పరిస్థితులకు ఇప్పుడున్న పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని, జిల్లాలో 50వేల ఎకరాలకుపైగా పంట ఎండిపోయిందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో సాగునీరు అందక పంట ఎండిపోయిన దాఖాలాలు లేవని, కరెంట్ కోతలు లేవని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో పాత పరిస్థితులే ఎదురవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న బస్సు ఫ్రీని సమర్థిస్తున్నామని, తమకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ దీనివల్ల ఎంతో మంది ఆటో కార్మికులు కుటుంబం గడవక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేసేలా ఉద్యమించాలని, దానికి అండగా తాము అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో అడ్డగోలుగా హామీలు ఇచ్చి అమలు చేయడంలేదన్నారు. సింగరేణిని నిండా ముంచిందే కాంగ్రెస్ అని, గతంలో వారసత్వ ఉద్యోగాలను తిరిగి కారుణ్య నియామకాల కింద అమలు చేయించి, 19వేల మంది పిల్లలకు ఉద్యోగాలు కల్పించామని, సింగరేణి పేరిట మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించామని తెలిపారు. ఇప్పుడు నరేంద్ర మోడీ, రేవంత్ రెడ్డి కలిసి సింగరేణిని ప్రయివేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, కార్మికులు జాగ్రత్తగా ఉండాలన్నారు. సింగరేణి ప్రయివేటీకరణను అడ్డుకోవాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఎంపీలుగా గెలవాలని, ఆ బాధ్యత ప్రజలపైనే ఉందని, ఈ సారి బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుడిగా పని చేసిన, కార్మిక కష్ట సుఖాలు తెలిసిన కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్క సుమన్, దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కౌశిక హరి, టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరుగా కోర్టులో హాజరయ్యేందుకు అనుమతివ్వండి

- కల్వకుంట్ల కవిత దరఖాస్తు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్‌లో ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రౌస్ అవెన్యూ కోర్టు(ట్రయల్ కోర్టు)ను ఆశ్రయించారు. గతంలో ట్రయల్ కోర్టు విధించిన జ్యుడీషియల్ కస్టడీ ఈ నెల 7తో ముగియనున్న నేపథ్యంలో... తనను కోర్టులో నేరుగా హాజరుపరిచేలా అనుమతివ్వాలని అప్లికేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు శుక్రవారం ట్రయల్ కోర్టును ఆశ్రయించినట్టు ఆమె తరపు న్యాయవాది మోహిత్ రావు తెలిపారు. గత నెల 23న జ్యుడీషియల్ కస్టడీపై పొడిగింపు సందర్భంగా తీహార్ జైలు నుంచే వర్చువల్ మోడ్‌లో కవిత కోర్టులో హాజరైనట్లు తెలిపారు. అయితే ఈ సారి ఆమె కోర్టు ముందు నేరుగా హాజరుకావాలని కోరుకుంటున్నట్టు మోహిత్ రావు కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో మెన్షన్ చేశారు. కాగా లిక్కర్ స్కాం వ్యవహారంలో ఈ ఏడాది మార్చి 15 న ఈడీ, ఏప్రిల్ 11 న సీబీఐలు కవితను అరెస్ట్ చేశాయి. అనంతరం ఆమెకు ట్రయల్ కోర్టు 14 రోజులు చొప్పున మొత్తం మూడుసార్లు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ప్రస్తుతం తీహార్ జైల్‌లో ఉన్న కవిత ఈడీ, సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా స్పెషల్ జడ్జ్ కావేరి బవేజ ఈ నెల 6 కు తీర్పు రిజర్వ్ చేశారు. అయితే 6న ఆమెకు బెయిల్ మంజూరు రాకపోతే, 7న ఆమె జ్యుడీషియల్ కస్టడీపై విచారణ జరగనుంది.

మరోవైపు ట్రయల్ కోర్టు బెయిల్ నిరాకరిస్తే, ఢిల్లీ హైకోర్టుకు వెళ్లేందుకు ఆమె తరపు న్యాయవాదులు యోచిస్తున్నట్లు తెలిసింది. గతంలో మైనర్ కొడుకు పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేయగా, ఈ బెయిల్ ఇచ్చేందుకు ఇది సరైన కారణం కాదంటూ ట్రయల్ కోర్టు పిటిషన్ ను కొట్టివేసింది.

'ఓటుకు నోటు' కేసు విచారణ జులై చివరికి వాయిదా

- ఇరు పక్షాల న్యాయవాదుల తీరుపై సుప్రీం అసహనం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు' కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్‌ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు జులై చివరి వారానికి వాయిదా వేసింది. తెలంగాణ వెలుపల మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్‌ఎస్ నేతలు జగదీష్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, సత్యవతి రాథోడ్, మహ్మూద్ అలీ సుప్రీంకోర్టులో ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, దామ శేషాద్రినాయుడు, మోహిత్ రావు హాజరయ్యారు. ప్రతి వాదులైన తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఇతరుల పక్షాన సీనియర్ న్యాయ వాదులు ముకుల్ రోహత్గి, సిద్ధార్థ లూత్రా, మేనకా గురుస్వామి, తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. వాస్తవానికి ఇదే రోజు(శుక్రవారం) రిజిస్ట్రార్ కోర్టులో ఈ పిటిషన్ పై విచారణ జరగాల్సి ఉండగా... పిటిషనర్లు ఉద్దేశపూర్వకంగా రెగ్యులర్ బెంచ్ ముందుకు మెన్షన్ చేసి తీసుకువచ్చారని తెలంగాణ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి, మేనకా గురుస్వామి తొలుత వాదనలు వినిపించారు. మధ్యలో జోక్యం చేసుకున్న ధర్మాసనం, దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ హైకోర్టుకు మాత్రమే ఎందుకు ఎంపిక చేసుకున్నారని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. మరోసారి రోహత్గి వాదనలు కొనసాగిస్తూ రాజకీయ ప్రమేయం ఉన్న ఈ కేసును ఉద్దేశపూర్వకంగానే కోర్టు ముందుకు తెచ్చారని వాదించారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా చేశారని ధర్మాసనానికి నివేదించారు. ఇందుకు న్యాయవాది సిద్ధార్థ దవే అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా రోహత్గి, దవే ఒకరినొకరు తమ వాదనలను అడ్డుకున్నారు. చివరిగా తాము పిటిషనర్ అని, తమకు వాదించే అవకాశం ఇవ్వాలని దవే వాదనలను కొనసాగించారు. ప్రతివాదులు సమయం కోరడం లేదని అన్నారు. కేసు విచారణ త్వరితగతిన జరగాలన్న ఉద్దేశంతోనే తాము ఉన్నామన్నారు. మరోవైపు సిద్ధార్థ లూత్ర సైతం ఆన్‌లైన్‌లో వాదనలు కొనసాగించడంతో జస్టిస్ బీ.ఆర్ గవాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'న్యాయవాదుల ప్రవర్తన ముగ్గురితో కూడిన మా ధర్మాసనానికి కొత్తగా ఉంది. మీ వాదనలను కంట్రోల్ చేయడం కష్టంగా ఉంది. హైకోర్టు చాలా ఉత్తమం. క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు.' అని కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం మరోసారి న్యాయవాదులు ఒకరినొకరు లక్ష్యంగా చేసుకుని వాదనలు కొనసాగించడంతో జస్టిస్ గవాయి జోక్యం చేసుకొని... 'నేను ముంబాయి, ఔరంగబాద్, నాగ్‌పూర్, పంజీ హైకోర్టులో పని చేశాను. కానీ ఎప్పుడూ ఇలాంటి క్రమశిక్షణ రాహిత్యాన్ని చూడలేదు' అని అన్నారు. దీంతో న్యాయవాదులు ధర్మాసనానికి క్షమాపణలు చెప్పారు. అయితే ఇరుపక్షాల న్యాయవాదులను విన్న ధర్మాసనం, తదుపరి విచారణ జులై చివరి వారంలో చేపడతామని స్పష్టం చేసింది.



ముంబయి విలాపం

- 170 ఛేదనలో 145 ఆలౌట్
- నైట్‌రైడర్స్ ఖాతాలో ఏడో విజయం

కోల్‌కత 169/10, ముంబయి 145/10

వాంఖడేలో వికెట్ల జాతర. సిక్సర్లు, ఫోర్ల సునామీ కొనసాగుతున్న ఐపీఎల్ 17వ సీజన్లో ఓ మ్యాచ్‌లో ఏకంగా 20 వికెట్ల నేలకూలాయి. కోల్‌కత నైట్‌రైడర్స్ తొలుత 169 పరుగులకు ఆలౌట్ కాగా.. ఊరించే ఛేదనలో ముంబయి ఇండియన్స్ 145 పరుగులకే కుప్పకూలింది. 57/5తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న నైట్‌రైడర్స్‌ను వెంకటేశ్ అయ్యర్ (70) అర్థ సెంచరీతో ఆదుకోగా.. ఛేదనలో సూర్యకుమార్ యాదవ్ (56) మెరిసినా సహచరుల మద్దతు లభించలేదు.

నవతెలంగాణ-ముంబయి

170 పరుగుల ఛేదనలో ముంబయి ఇండియన్స్ చేతులెత్తేసింది. సూర్యకుమార్ యాదవ్ (56, 35 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) అర్థ సెంచరీతో మెరిసినా.. ఇషాన్ కిషన్ (13), రోహిత్ శర్మ (11), నమన్ దిర్ (11), తిలక్ వర్మ (4), నెహాల్ వదేరా (6), హార్దిక్ పాండ్య (1) విఫలమయ్యారు. ఆఖర్లో టిమ్ డెవిడ్ (24, 20 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఓటమి అంతరాన్ని కుదించాడు. కోల్‌కత బౌలర్లలో మిచెల్ స్టార్క్ (4/33), వరుణ్ (2/22), నరైన్ (2/22), రసెల్ (2/20) రాణించారు. అంతకుముందు, బుమ్రా (3/18), తుషార (3/42) దెబ్బకు తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 19.5 ఓవర్లలో 169 పరుగులకు కుప్పకూలింది. వెంకటేశ్ అయ్యర్ (70, 52 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్థ సెంచరీతో కోల్‌కతను ఆదుకున్నాడు. కోల్‌కత నైట్‌రైడర్స్‌కు ఇది ఏడో విజయం కాగా.. ఎనిమిదో ఓటమితో ముంబయి ఇండియన్స్ ప్లే ఆఫ్స్ ఆశలను ఆవిరి చేసుకుంది.

ఆదుకున్న అయ్యర్ : తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన నైట్‌రైడర్స్‌కు నువాన్ తుషార కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఫిల్ సాల్ట్ (5), రఘువంశీ (13) సహా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (6) వికెట్లతో అదరగొట్టాడు. హార్దిక్ పాండ్య ఓవర్లో సునీల్ నరైన్ (8) వికెట్ కోల్పోయాడు. రింకూ సింగ్ (9) సైతం నిరాశపరచటంతో 6.1 ఓవర్లలో 57 పరుగులకే నైట్‌రైడర్స్ 5 వికెట్లు కోల్పోయింది. స్వల్ప స్కోరుకే పరిమితమయ్యే ప్రమాదంలో పడిన కోల్‌కతను వెంకటేశ్ అయ్యర్ (70), మనీశ్ పాండే (42) ఆదుకున్నారు. ఈ జోడీ ఆరో వికెట్‌కు 62 బంతుల్లో 83 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. 19.5 ఓవర్లలో ఆలౌటైన కోల్‌కత నైట్‌రైడర్స్ 169 పరుగులు చేసింది.



భారత్‌లో సఫారీ టూర్

- వన్డే, టీ20, టెస్టు సిరీస్‌కు భారత్ ఆతిథ్యం



ముంబయి : భారత మహిళల జట్టు మరో టెస్టు మ్యాచ్ సమరానికి సిద్ధం కానుంది. రెడ్ బాల్ ఫార్మాట్‌ను ప్రోత్సహించేందుకు భారత క్రికెట్ బోర్డు సానుకూలంగా ఉండటంతో చెన్నై చెపాక్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా అమ్మాయిలు టెస్టు మ్యాచ్‌లో తలపడనున్నారు. మూడు వన్డేలు, మూడు టీ20లు సహా ఓ టెస్టు మ్యాచ్ కోసం దక్షిణాఫ్రికా అమ్మాయిల జట్టు జూన్‌లో భారత పర్యటనకు రానున్నారు. జూన్ 16న తొలి వన్డే జరుగనుండగా.. 19, 23న చివరి రెండు వన్డేలు షెడ్యూల్ చేశారు. జులై 5, 7, 9న టీ20 మ్యాచులు జరుగుతాయి. ఆరు వైట్‌బాల్ ఫార్మాట్ మ్యాచులకు బెంగళూర్ చిన్నస్వామి స్టేడియం వేదిక కానున్నట్టు సమాచారం. జూన్ 28 నుంచి ఏకైక టెస్టు ఆరంభం కానుండగా.. చెన్నై చెపాక్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. గత ఏడు నెలల్లో టీమ్ ఇండియా అమ్మాయిలు ఆడనున్న మూడో టెస్టు కావటం గమనార్హం. 2023 డిసెంబర్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాపై టీమ్ ఇండియా చారిత్రక టెస్టు విజయాలు సాధించిన సంగతి తెలిసిందే.

చేజారిన నం.1 ర్యాంక్!

అగ్రస్థానంలోకి ఆస్ట్రేలియా

దుబాయ్: ఐసీసీ వార్షిక టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం ఆస్ట్రేలియా వశమైంది. నం.1 స్థానంలో కొనసాగిన భారత్.. రెండో స్థానానికి పడి పోయింది. 124 పాయింట్లతో ఆసీస్, 118 పాయింట్లతో భారత్ టాప్-2 స్థానాల్లో నిలిచాయి. ఈ ర్యాంకింగ్స్‌కు మే 2021 తర్వాత జరిగిన మ్యాచులనే పరిగణనలోకి తీసుకున్నారు. దీంతో ఆసీస్‌లో భారత్ 2-1 టెస్టు సిరీస్ విజయం లెక్కలోకి రాలేదు. ఫలితంగా, తాజాగా ఎటువంటి మ్యాచులు లేకపోయినా ఆస్ట్రేలియా వరల్డ్ నం.1గా అవతరించింది. వైట్‌బాల్ ఫార్మాట్‌లో భారత్ వరల్డ్ నం.1గా కొనసాగుతుంది. వన్డేల్లో భారత్ (122), ఆస్ట్రేలియా (116) టాప్-2లో నిలువగా.. టీ20 ర్యాంకింగ్స్‌లోనూ భారత్ (264), ఆస్ట్రేలియా (257) తొలి రెండు స్థానాల్లో నిలిచాయి.

టీ20 వరల్డ్‌కప్‌లో మనోళ్లు ముగ్గురు!

ఐసీసీ మ్యాచ్ అధికారుల జాబితా

దుబాయ్ : 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో మరో ముగ్గురు భారతీయులు కనిపించనున్నారు. ఐసీసీ మ్యాచ్ అధికారులను జాబితాను శుక్రవారం వెల్లడించగా.. అందులో మనోళ్లు ముగ్గురు చోటు దక్కించుకున్నారు. మ్యాచ్ రిఫరీగా జవగళ్ శ్రీనాథ్ ఎంపికవగా.. అంపైర్లుగా జయరాం మదనగోపాల్, నితిన్ మీనన్‌లు ప్రపంచకప్‌లో బాధ్యతలు నిర్వర్తించనున్నారు. 26 మందితో కూడిన తొలి జాబితాలో ఆరుగురు మ్యాచ్ రిఫరీలు, 20 మంది అంపైర్లను ఐసీసీ ఎంపిక చేసింది.

నవతెలంగాణ
హైదరాబాద్
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి విశేష స్పందన

● ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పద్మారావు గౌడ్‌కు అత్యధిక మెజారిటీ కట్టబెడుతుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని నియోజకవర్గంలోని గాంధీ నగర్, ముషీరాబాద్, బోలక్పూర్ డివిజన్ లో కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ప్రజల గమనిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ ల ప్రెసిడెంట్ లు రాకేష్ కుమార్, వై శ్రీనివాస్, కొండా శ్రీధర్ రెడ్డి, మచ్చకుర్తి ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు

హామీలను నేరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కుమ్మరి వాడి, తదితర ప్రాంతాలలో పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 పైగా హామీలు ఇచ్చి ఒకటి రెండు అమలు చేసి అన్ని పతాకాలు అమలు చేశావని చెప్పుకోవడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. రాష్ట్రానికి అధికంగా నిధులు కావాలన్నా ప్రశ్నించే గొంతు కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గాప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజు, డివిజన్ అధ్యక్షులు, చంద్రమోహన్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేసేందుకు కసరత్తు

● డీఆర్‌సీ సెంటర్లను పరిశీలించిన సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియపూర్తి చేసేందుకు పోలీస్ అధికారులు అన్ని చర్యలపై దృష్టి సారించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా నగరంలోని హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన పలు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లను నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.ఓ అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో తీసుకోవాల్సి జాగ్రత్తలు, బందోబస్తు చర్యలుపై సూచనలు సలహాలను అందించారు. శుక్రవారం నగరంలోని పలు డీఆర్‌సీ సెంటర్లను పరిశీలించారు. నాంపల్లి అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన మాసబ్ ట్యాంక్‌లోని జేఎన్టీయూ ఫైనాన్స్ యూనివర్సీటీలోని డీఆర్‌సీ సెంటర్‌తోపాటు ముషీరాబాద్ నియోజక వర్గానికి చెందిన ఏవీ కాలేజ్‌లోని డీఆర్‌సీను పరిశీలించారు. అంతేకాంకుడా దోమలగూడా, అంబర్‌పేట్, నారాయణగూడా, ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఫర్ కామర్స్, ఓయూ క్యాంపస్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాలల్లో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ సెంటర్లను పరిశీలించిన సీపీ పలు సూచనలు, సలహాలను అందించారు. విధుల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని, భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

మెట్రోతో పర్యావరణ, ట్రాఫిక్ సమస్యలకు చెక్

- రెండో దశలో 70 కిలోమీటర విస్తరణకు ప్రణాళికల తయారీ
- 50 కోట్ల మంది జర్నీ..14.5 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్ పొదుపు
- 3.4 లక్షల టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించాం
- హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి
- అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్ ప్రారంభం
- ప్రయాణికురాలిని సన్మానించిన ఎన్వీఎస్ రెడ్డి, కేవీబీ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రస్తుత ట్రాఫిక్, పర్యావరణ సవాళ్లకు మెట్రో ఒకటే సమాధానం అని, ఆ దిశగా ప్రభుత్వం మెట్రోను హైదరాబాద్‌లో మరింత విస్తరించడానికి అడుగులు వేసిందని హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. గడిచిన అయిదేండ్లలో మెట్రోలో ప్రయాణించిన వారి సంఖ్య మొత్తం 50 కోట్లకు దాటిన సందర్భంగా అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఎల్అండ్‌టీ మెట్రో రైల్ వేడుకలు నిర్వహించింది. ఈ సందర్భంగా మెట్రోలో తరచుగా ప్రయాణించే వారికి ప్రోత్సాహకంగా గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్ కార్యక్రమాన్ని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్అండ్‌టీ మెట్రో సీఎండీ కేవీబీ రెడ్డి ప్రారంభించారు. అనంతరం 50కోట్ల ప్రయాణికురాలు రాజశ్రీని వారు సన్మానించి.. ఏసీని బహుమతిగా ఇచ్చారు. ఆ తర్వాత నగరంలో మెట్రో నిర్మాణంతో జరిగిన మేలు, ప్రయాణికులు మెట్రో స్టేషన్లు, జర్నీలో పాటించాల్సిన జాగ్రత్తలు, భద్రతపై ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సవాళ్లను అధిగమించి మెట్రో రైల్ వ్యవస్థను ఈ స్థాయికి తీసుకురాగలిగామని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా హైదరాబాద్ మెట్రో కొన్ని కీలకమైన మైలు రాళ్లను దాటిందన్నారు. 14.5 కోట్ల లీటర్ల పెట్రోలు, డీజిల్ పొదుపు చేయగలిగామని, రికార్డు స్థాయిలో 3.4 లక్ష టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించగలిగామన్నారు. స్టాండ్ ఫోర్డ్ యూనివర్సిటీ మన మెట్రోపైన రీసెర్చ్ చేయడం గొప్పవిషయం గుర్తుచేశారు. మెట్రో రైల్‌ను విజయవంతంగా నడపడం వల్ల ఇప్పుడు అనేక ప్రాంతాల నుంచి ఈ రైళ్ల కోసం డిమాండ్ పెరిగిందన్నారు. అందువల్ల హైదరాబాద్ మెట్రో-2వ దశను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిశాక రెండో దశకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)లను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం, కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే మెట్రో రెండో దశ పనులు ప్రారంభిస్తామన్నారు. హైదరాబాద్ పరిసరాలు అన్ని వైపుల నుంచి కలుపుతూ దాదాపు 70 కిలో మీటర్ల 5 మెట్రో లైన్‌లు ఫేజ్-2లో ఉంటాయన్నారు. ఎల్అండ్‌టీ మెట్రో సీఎండీ కేవీబీ రెడ్డి మాట్లాడుతూ అర్బన్ ట్రాన్స్‌పోర్టులో ఏకో ఫ్రెండ్లీ ట్రాన్స్‌పోర్టు అంటే మెట్రోనే అని అన్నారు. దేశంలో ప్రస్తుతం 19 మెట్రోలు నడుస్తున్నాయని, వచ్చే 7-8 ఏండ్లలో 3వేల కిలోమీటర్ల మెట్రో అందుబాటులోకి రానుందని తెలిపారు. 50కోట్ల మంది మెట్రోలో ప్రయాణించడం గర్వంగా ఉందన్నారు. ప్రతీ రోజు సగటున 4.80 -5లక్షల మంది మెట్రోలో ప్రయాణిస్తున్నారని, ప్రతి ఒక్కరూ మెట్రో ప్రయాణాన్ని మరింతగా ఎంకరేజ్ చేయాలన్నారు. రెగ్యులర్‌గా మెట్రో ప్రయాణికులను గ్రీన్ మైల్స్ లాయల్టీ కార్యక్రమం లాంచ్ చేశామని, లాయల్టీ ప్రోగ్రామ్ కింద ప్రతి 40 ట్రిప్స్ చేయాల్సి ఉంటుందన్నారు. లాయల్టీ క్లబ్‌లో..3 క్యాటగిరిలో సిల్వర్-20, గోల్డ్ 21-40, 40పై ట్రిప్స్ చేసిన వారికీ ప్రతి నెల బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మురళి వరదరాజన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్ బిప్లంకర్, ఇతర హైదరాబాద్ మెట్రో, ఎల్అండ్‌టీ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు వికలాంగుల జేఏసీ సంపూర్ణ మద్దతు

● తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ కన్వీనర్ డా.నారా నాగేశ్వర్ రావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా.నారా నాగేశ్వర్‌రావు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో 21 రకాల వికలాంగుల జనాభా సుమారు 20 లక్షల మంది, తమ కుటుంబాలతో కలుపుకుంటే సుమారు 50 లక్షల మంది ఓటు బ్యాంకు ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం, సాధికారత కోసం జాతీయ మ్యానిఫెస్టోలో వికలాంగుల భద్రతకు అనేక పథకాలను రూపొందించి వారి సాధికారతకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. గతంలో బీజేపీ ప్రభుత్వం వికలాంగుల హక్కుల చట్టం 2016ను ఆమోదించి కేవలం 4 శాతం రిజర్వేషన్‌ను కల్పించిందని, అదే కాంగ్రెస్ ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్లకు ఆమోదించిన కేవలం బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను 4 శాతానికే పరిమితం చేసిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చేర్చిన నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీలను నెరవేర్చలేదన్నారు. వికలాంగులను కేవలం పెన్షన్ దారులుగానే గుర్తించి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున వికలాంగులు, వికలాంగుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వృద్ధులు, ట్రాన్స్ జెండర్స్, ఉద్యోగులు, వికలాంగుల కుటుంబాలు ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి తమ అమూల్యమైన ఓటు వేయాలని ఆయన కోరారు.తద్వారా తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని తీర్చుకున్న వారమవుతామని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్‌ది డిసేబుల్డ్ చైర్మన్ ఎం. గంగారం, అఖిల భారత దివ్యాంగుల ఐక్యవేదిక అధ్యక్షులు పల్లెబోయిన సుధాకర్ వర్మ, డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ అధ్యక్షులు ప్రసాద్, దివ్యాంగుల మహిళా సాధికారత సంఘం అధ్యక్షులు కె.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సఫాయిా కార్మికులతో ఈద్ మిలాప్ వేడుకలు



నవతెలంగాణ-ధూల్ పేట్

ఈద్ మిలాప్ వేడుకలను జమాఅతె ఇస్లామీహింద్ నాయకురాలు ఆయిషా సుల్తానా సఫాయిా కార్మికులతో జరుపుకున్నారు. శుక్రవారం పాతబస్తీలోని మీరాలం మండీ ప్రాంతంలోని తమ ఇంటికి సఫాయిా కార్మికులను ఆహ్వానించి వారికి షీర్ ఖుర్మా పాయసాన్ని అందించారు. మీరాలంమండీ ప్రాంతాన్ని ఎప్పుడూ శుభ్రంగా ఉంచడంలో ఎలాంటి లోటునూ రానీయని సఫాయిా కార్మికులతో ఈద్ మిలాప్ జరుపుకోవడం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించిందన్నారు. పవిత్ర రంజాన్ నెలలో తమ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సఫాయిా కార్మికులు ప్రత్యేక శ్రద్ధ వహించారని ఆమె ప్రశంసించారు. తమ ప్రాంతాన్ని కుల, వర్ణ, మతాలకు అతీతంగా సామరస్య సౌహార్ద బంధాలను సుస్థిరం చేసుకునేందుకు ఈ రంజాన్ పండుగను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా జరుపుకున్నామని ఆమె పేర్కొన్నారు.

5 నుంచి తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ఈ నెల 5వ తేది నుండి తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వేడుకలను లయన్ లీడర్ షిప్ ఇనిస్టిట్యూట్ సికింద్రాబాద్ నందు నిర్వహించ బడతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన కౌన్సిలింగ్ కేంద్రాల్లో ఉచిత కౌన్సిలింగ్ అందజేస్తామన్నారు. తమ సంఘాన్ని ఏడేళ్లుగా విజయవంతంగా క్రియాశీలకంగా ఉంచడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు.గత ఏడాది మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 35 మంది సైకాలజిస్టులచే అవగాహన కల్పించి 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నందు చోటు దక్కించుకోవడం జరిగిందన్నారు.ఎంతో మంది విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి జీవితం పట్ల విరక్తితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్ అందిస్తున్నామన్నారు. 50 వేల పాఠశాల విద్యార్థులకు పరీక్షల ఒత్తిడిని తగ్గించడానికి, చేనేత కార్మికులు, రైతులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. 2,500 మందికి ఉచిత ఫోన్ కౌన్సిలింగ్ అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

'నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలి'

● తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధులు రాష్ట్ర వేతన సవరణ సంఘంకు విన్నవించింది.పెరిగిన ధరలు, జీవన వ్యయం దృష్టిలో పెట్టుకుని నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ.35 వేలు ఉండేటట్లు చూడాలని, 51 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తదితరుల నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్రవారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మెన్ ఎన్.శివశంకర్‌ను కలిసి నాలుగో తరగతి ఉద్యోగుల ప్రతిపాదనలు అందచేశారు. అనంతరం గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్‌లు మీడియాతో మాట్లాడుతూ పలు ప్రభుత్వ శాఖల్లో పార్ట్ టైం, డైలీ వేజెస్, ఎన్ఎంఆర్ లుగా 30 ఏళ్లుగా పని చేస్తున్నప్పటికీ తక్కువ వేతనం ఇస్తున్నారని, దీని దృష్ట్యా కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలని కోరారు. 10 ఏళ్లుగా యూనిఫాం ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు 5 ఇంక్రిమెంట్లు ఇస్తున్నారని, వీటిని ఏడుకు పెంచాలని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కొంగర కలాన్ కు మారడం వల్ల కేవలం 15 శాతం హెచ్ఆర్ఏ ఇస్తున్నారని, కొత్త పీఆర్సీలో 30 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని కోరారు. అటవీ, సహకార, పంచాయతీరాజ్, నీటి పారుదల, జూపార్క్‌లలో పని చేసే నాలుగో తరగతి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. తమ ప్రతిపాదనల పట్ల పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బిన్ హుస్సేన్, పి. రాజేందర్, కృష్ణవేణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

● ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ అభివృద్ధి చూసి ఆకర్షితులై ఇతర పార్టీ నాయకులు, యువత బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని బోలక్ పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంద్రనగర్‌లో బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ సంబంధించిన 80 మంది నాయకులు బీఆర్ఎస్‌లోకి కండువా కప్పి సాదరం గా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కేఎల్ సత్య నారాయణ, వెంకట రమణ, భాస్కర్, సుఖ బాల నరసింహ, బి.నర్సింగ్ రావు మిత్రబృందం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి యువ నాయకులు ముఠా జై సింహ, మొహమ్మద్ అలీ, షరీఫుద్దీన్, రామారావు, బింగి నవీన్, రహీం, కళ్యాణ్, లోకేష, శంకర్ గౌడ్, ఆర్.శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల్లో 'చికెన్ పాక్స్' పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

● ఆగాపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సమ్రిన్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వేసవికాలంలో చిన్నపిల్లల్లో చికెన్ పాక్స్ (అమ్మవారు) పట్ల చిన్న పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సమ్రిన్ అన్నారు. శుక్రవారం హిందీ నగర్ లోని ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చికెన్ పాక్స్ (అమ్మవారు)ఏ వయసు వారికైనా రావచ్చునన్నారు. ఈ లక్షణాలు శరీరంలో చికెన్ పాక్స్ ఆరోగ్య నిపుణులను సంప్రదించాలన్నారు. ఇది వరిసెల్లా జోస్టర్ అనే వైరస్ వల్ల వచ్చే సాధారణ వ్యాధి అన్నారు. ఈ వ్యాధి పిల్లలు, యువకులలో కనిపిస్తుందని చెప్పారు. శరీరంపై చిన్న ఎరుపు రంగు దద్దుర్లు మొదలవుతాయన్నారు. కొన్నిసార్లు చీము కూడా ఏర్పడుతుందన్నారు. వేసవికాలంలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుందని తెలిపారు. ఈ లక్షణాలు ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే వ్యాధిని నివారించవచ్చునన్నారు. చికెన్ పాక్స్ లక్షణాలు ముఖం, శరీరం యొక్క ఇతర భాగాలపై దద్దుర్లు, చేతులు, కాళ్ళు, ముఖం యొక్క చర్మం యొక్క ఎరుపు.అధిక జ్వరం, తలనొప్పి శరీరంలో దురద, బలహీనత ఇలాంటి లక్షణాలు ఉంటాయన్నారు. తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 57, 480 పాపులేషన్ ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ కే.సుజాత, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీ హెచ్ ఏ (ఎఫ్)) లు జ్యోత్స్న, బి.విమల, సాజిద బేగం, కే లక్ష్మి, పి.పావని, ల్యాబ్ టెక్నీషియన్ బి.స్వాతి, సపోర్టింగ్ స్టాఫ్ విద్యా, పరిశోరాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పాతనగరం అభివృద్ధి



● హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మహమ్మద్ వలిఉల్లా సమీర్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు పాత నగరం అభివృద్ధికి ఏమాత్రం నిధులు ఇవ్వలేదని హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మహమ్మద్ వలిఉల్లా సమీర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పాత నగరం అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహదూర్ పుర నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సంజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకొస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పుర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ సంజయ్ కుమార్ యాదవ్, ఎస్.రాజేష్, పెద్ద ఎత్తున కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

దానం గెలుపునకు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అంబర్‌పేట



సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు పొలినేని రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, ఆర్ లక్ష్మణ్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తోలుపునూరి కృష్ణ గౌడ్, విజితా రెడ్డి,కట్టెల సుభాష్, దిలీప్ తదితరులున్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో చిన్నారుల సమ్మర్ క్యాంప్


నవతెలంగాణ-ధూల్‌పేట్



నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో కిక్ పేరుతో 4, 10వ తరగతి వరకు చదివే పిల్లల కోసం ఒక రోజు వేసవి శిబిరాన్ని ప్రారంభించింది. ఈ శిబిరాన్ని జూ డైరెక్టర్ , క్యూరేటర్ డాక్టర్ సునీల్. ఎస్. హిరేమత్, పాల్గొని బయోస్కోప్ హాల్‌లో ఒక రోజు వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ వయసుల, తరగతులు, పాఠశాలలకు చెందిన సుమారు 9 మంది విద్యార్థులు శిబిరంలో పాల్గొన్నారు. జంతుపక్షాదుల పరిరక్షణ పెంపకంలో సందర్శకులకు అవగాహన కల్పించడంలో వారి పాత్రను క్లుప్తంగా వివరించారు. పిల్లల కోసం ఈ ఒక రోజు వేసవి శిబిరం జంతువుల ప్రవర్తన, వాటి ఆవాసాలు, రోజువారీ కార్యకలాపాలను అధ్యయనం చేయడానికి సంక్షిప్త ఆలోచనను తెలియజేశారు. జూ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వాటిని రాత్రి ఎన్క్లోజర్‌లు, సఫారీ పార్క్, రెప్టైల్ హౌస్, బర్డ్స్ ఎన్క్లోజర్, నాక్టర్నల్ యానిమల్ హౌస్, బిగ్ క్యాట్స్, మెగా శాకాహారులు, కోతులు తదితర జూ యానిమల్ ఎన్క్లోజర్‌ల చుట్టూ తీసుకెళ్లి అవగాహన కల్పించారు. మధ్యాహ్నం సెషన్‌లో డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బయట వీడియో ప్రభావ కంటే జూలోని చల్లటి అనుభూతిని విద్యార్థులు ఆహ్లాదాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ ఏ.నాగవాణి, అసిస్టెంట్ క్యూరేటర్ బి లక్ష్మణ్, జూ పిఆర్ ఓ అనీఫ్, ఈవో దీపక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఓటర్లను కోరారు. శుక్రవారం గోషా మహల్ నియోజకవర్గం పాదయాత్రలో భాగంగా పుల్ బాగ్, చిరాగ్ అలీ లెన్, నేతాజీ నగర్, నందనం అపార్టుమెంట్స్, మహేష్ నగర్ కాలనీ, గద్వాల్ కాంపౌండ్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధే తన లక్ష్యమని తెలియజేశారు. బీఆర్ఎస్ గెలుస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టి సీనియర్ నాయకులు ఆర్‌వి. మహేందర్ కుమార్, పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళా నేతలు, పాల్గొన్నారు.

'కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ఐఎన్‌టీయూసీదే కీలక పాత్ర'

- ఐఎన్ టీయూసీ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి
- ఘనంగా ఐఎన్ టీయూసీ 77వ వ్యవస్థాపక దినోత్సవం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ఐఎన్ టీయూసీయే నేటికీ కీలక పాత్ర పోషిస్తుందని ఐఎన్ టీయూసీ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి అన్నారు.దేశ స్వాతంత్రం అనంతరం కేంద్రంలోని కాంగ్రెస్ పాలనలో కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సామాజిక, కార్మికుల భద్రత, పారిశ్రామిక వివాదాల, కార్మిక సంఘాల, కనీస వేతనాల చట్టాల వంటి కార్మికుల రక్షణకు సంబంధించిన చట్టాలను రూపొందించడంలో ఐఎన్ టీయూసీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక పోరాటాలు చేసి కార్మికుల సంక్షేమం కోసం 44 కార్మిక చట్టాలను తీసుకువచ్చి ఐఎన్ టీయూసీ అమలు చేయించిందని, 2014 ఏర్పడ్డ నిరంకుశ మోదీ ప్రభుత్వం ఈ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని పూర్తిగా హరించివేసిందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఐఎన్ టీయూసీ 77వ వ్యవస్థాపక దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల సభకు ఐఎన్ టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్ స్వాగతం పలుకగా అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అంబటి కృష్ణ మూర్తి మాట్లాడుతూ నేడు మోదీ ప్రభుత్వ పాలనలో శ్రామిక వర్గంపై తీవ్ర ప్రమాదకరమైన దాడులు జరుగుతున్నాయని, కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యోగులందరినీ ఐక్యం చేసేందుకు, అవగాహన కల్పించేందుకు ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల జీవితాలను మెరుగు పరిచేందుకు జరిగిన పోరాటాలలో ఐఎన్‌టీయూసీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. గూడా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని పదేళ్ల బీజేపీ ప్రభుత్వం కార్మికుల జీవనోపాధి, పని పరిస్థితులపై కనికరంలేని దాడి చేసిందన్నారు. ఈ సభలో ఐఎన్ టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ బాబు, దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ.వి. జేమ్స్, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఐఎన్ టీయూసీ జాతీయ కార్యని ర్వాహక కార్యదర్శి నడిమిటి నాగరాజు, నేతలు ఎ.రమేష్ యాదవ్, వి.అనిల్ రెడ్డి, జి.భాస్కర్, సి.గురు ప్రసాద్ రావు, ఎం.కృష్ణ రెడ్డి మహిళా నాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ దొంగ అరెస్ట్..

రైల్వే పోలీస్ ఇన్ స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



రైల్వే స్టేషన్ లో సెల్ ఫోన్ దొంగతనానికి పాల్పడిన దొంగను నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుండి రూ.20వేల విలువగల సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ న్యూ అల్లాపూర్ ప్రాంతానికి చెందిన షేక్ భురాన్ కుమారుడు షేక్ పర్వేజ్ అలియాస్ సోను అలియాస్ ఎలియాజ్ మెమరీ(21) ఆటో డ్రైవర్ బోరబండ ప్రాంతానికి చెందిన శంకర్ మాలిక్ శుక్రవారం సాయంత్రం బోరబండ రైల్వే స్టేషన్‌లో 2వ ఫ్లాట్ ఫాం నుండి ఎంఎంటీఎస్ బయటకు వెళ్తున్న క్రమంలో డీబోర్డ్ చేస్తూ నేరానికి పాల్పడ్డాడు. బాధితుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీసులు సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి'



నవతెలంగాణ-కీసర

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌతమ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కీసర మండలంలోని బోగారంలోని హోలీ మేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటరు రిజిస్ట్రేషన్ రిజిస్టర్‌లను, ఓటింగ్ సరళిని పరిశీలించారు. మే 8వ తేదీ వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో రజిని, హసీనా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రైలాపూర్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రైలాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్ అధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉత్తన్నగారి శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, రాజిరెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు మహేందర్, ఎండీ. సలీం, సూర రవి, రామచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

'బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోంది'



నవతెలంగాణ-కాప్రా

వచ్చే ఎన్నికల్లో బీజేపీ మరోసారి గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని, ప్రజలు బీజేపీని ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ పేర్కొన్నారు. శుక్రవారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జిల్లెల దామోదర్ రెడ్డి అధ్యక్షతన సీపీఐ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జరిగిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చడానికే మెజారిటీ సీట్లు అడుగుతున్నామని బీజేపీ నాయకులే అంటున్నారని పేర్కొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అంతమొందించి మనుస్మృతిని రాజ్యాంగంగా అమలు చేయాలని చూస్తున్నాయని చెప్పారు. ఈడీ, ఐటీ, ఎన్ఐఏ, సీబీఐ వంటి సంస్థలను బీజేపీ రాజకీయ సాధనలుగా వాడుకుంటున్నదని విమర్శించారు. ఓట్ల కోసం రాజ్యాంగం జపం చేస్తున్నే దానిని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగిస్తారని పేర్కొన్నారు. యువతకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీ నేటికీ అమలు కాలేదన్నారు. విదేశాల్లోని నల్ల డబ్బును తెచ్చి ప్రతీ ఒక్కరి కుటుంబంలో రూ.15లక్షలు వేస్తామని చెప్పి వేయలేదని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీపీఐ కార్యదర్శి సాయిలు గౌడ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, దశరథ్, జే.లక్ష్మి, తోటపల్లి శంకర్, ఎస్.శంకర్ రావు, ఎస్.వెంకట్ రెడ్డి, కె.స్వామి, రచ్చ కిషన్, కె. దర్మేంద్ర, హరినాధ రావు, తదితరులు పాల్గొన్నారు. అంతకముందు సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ అకాలమరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

'అను' వాటర్ ప్లాంట్ ప్రారంభించిన శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని జమ్మిగడ్డలో ఏర్పాటు చేసిన 'అను' వాటర్ ప్లాంట్‌ను చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజల దాహం తీర్చడానికి తాగునీరు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అను వాటర్ ప్లాంట్ ప్రొప్రైటర్ యాకయ్యను అభినందించారు.

ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలి



నవతెలంగాణ-కాప్రా

యువత జాతీయ సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని ఏఐవైఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్. బాల మల్లేష్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన యువజన సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. నేటి పాలకులు స్వార్థ రాజకీయాల కోసం యువతను చెడు మార్గంలో పయనించేలా చేస్తున్నారని ఆరోపించారు. సమాజ బాధ్యతను నేర్పకుండా అభివృద్ధి సాధించలేమన్నారు. ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా పౌరులందరికీ సమాన విద్య వైద్యం అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే నినాదంతో ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో మతోన్మాదం హెచ్చుమీరిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కాషాయ భావజాల విధానాలను ప్రజలపై రుద్దడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ చర్యలు పౌరులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సతీష్ కుమార్, గిరిబాబు, హస్మాత్, రవళీ, సంతోష్, కిరణ్, పద్మ, మాతృశ్రీ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన సుజాత కిషన్ నాయక్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని సైదోనిగడ్డ తండా మాజీ సర్పంచ్ బానోత్ సుజాత కిషన్ నాయక్, పూడూరు రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మెన్ శ్యాంలాల్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. వారికి నందారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాలాబాపని నర్సింహరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శైలజ హరినాథ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ బానోత్ కిషన్ నాయక్, మాజీ వార్డు సభ్యురాలు కమల, నాయకులు విజయ్ చందర్, రాజు నాయక్, శంకర్, శ్రీనివాస్, రాజేందర్, రత్తు, ధరావత్ విఠల్, ప్రభాకర్, రవీందర్, లక్ష్మణ్, భిక్షపతి నాయక్ తదితరులు ఉన్నారు. నూతనకల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మద్దెల అనురాధ, మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణప్రియ మల్లారెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు తలారి బాలకృష్ణ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ప్రవీణ్ ,మల్లేష్ యాదవ్, గిరి,రాజు యాదవ్,ఆకుల రాజు యాదవ్, బాలయ్య యాదవ్, పర్వతాలు, శ్రీశైలం యాదవ్ ఉన్నారు.

మేడ్చల్‌లో బీజేపీ ఇంటింటా ప్రచారం

మేడ్చల్ మండల పరిధిలోని మైసిరెడ్డిపల్లి, కోనాయిపల్లి గ్రామాల్లో బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలిపించాలని జిల్లా ఉపాధ్యక్షు డు గౌరారం జగన్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరిలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని జగన్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈయన వెంట మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పోచయ్య, మహేష్, సురేందర్ సింగ్, కృష్ణ, భూపాల్, చిట్టిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

డీజే వాహనం బ్రేకులు ఫెయిల్.. వ్యక్తి మృతి



నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో శుక్రవారం అపశృతి చోటు చేసుకుంది. ప్రచారంలో ఉపయోగించే డీజే వాహనం బ్రేకులు ఫెయిల్ కావడంతో ర్యాలీలో ఉన్న జనాలపైకి రావడంతో ఒక వ్యక్తి మృతి చెందగా, మరికొందరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 9 గంటలకు బోడుప్పల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్‌లో మాజీ మంత్రి మల్లారెడ్డితో కలిసి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహిస్తుండగా ర్యాలీలో పాటల కోసం ఏర్పాటు చేసిన డీజే వాహనానికి బ్రేకులు ఫెయిలయ్యాయి. దీంతో ర్యాలీలో ఉన్న వ్యక్తులను ఢీకొట్టడంతో చిలుకానగర్ చెందిన శ్రవణ్ (24) అక్కడికక్కడే మృతి చెందాడు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

- లోక్‌సభలో వామపక్షాల బలం పెంచండి
- దేశాన్ని తిరోగమనంలోకి తీసుకెళ్తున్న మోడీ పాలన
- అవినీతికి చట్టబద్ధత కల్పించిన బీజేపీ
- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం
- భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 18వ లోక్ సభ ఎన్నికల ప్రణాళిక విడుదల



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీని ఓడించాలనీ, లోక్ సభలో సీపీఐ(ఎం) వామ పక్షాల బలం పెంచాలనీ, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పడాలని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం ఈసీఐఎల్, కమలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ సంస్థలను బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ, రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ పేరుతో తమకు అనుకూలంగా మారని వారిపై కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి కూతురి మీద ఐటీ దాడులు, సీఎం రేవంత్ రెడ్డి వీడియో మార్ఫింగ్‌పై కేసులు నమోదైనట్టు తెలిపారు. అకారణంగా ప్రొఫెసర్ సాయిబాబాను జైల్లో ఉంచారని తెలిపారు. పౌర హక్కులు, ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల బాండ్ల రూపంలో అవినీతిని చట్టబద్ధం చేసిన బీజేపీకి, అదే ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చిన దాంట్లో సగం బీజేపీకే చేరిందన్నారు. ఈ విషయమై తాము గట్టిగా కొట్లాడి కోర్టులో కేసు వేసినట్టు తెలిపారు. ఎన్నికల బాండ్లకు దూరంగా ఉన్న పార్టీ సీపీఐ(ఎం) మాత్ర మే అన్నారు. జీఎస్టీ నిధులను కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వడం లేదన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ, అంబానీల ఆస్తులు పెరిగాయన్నారు. రూ.17 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలు మాఫీ చేసిన బీజేపీ సర్కార్ రైతుల రుణమాఫీ చేయలేదన్నారు. మేడ్చల్-.మల్కాజిగిరి జిల్లా లోని ఐడీపీఎల్, హెచ్‌సీఎల్‌తో పాటు మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. 90 శాతం మీడియా అదానీ, అంబానీ చేతుల్లో ఉందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి పారిశ్రామిక జిల్లా అనీ, ఇక్కడ అధికంగా కార్మికులు ఉన్నారనీ, కేంద్రం వారి హక్కులను కాల రాస్తుందన్నారు. భువనగిరిలో తమకు మద్దతు ఇస్తే, మిగతా 16 చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని చర్చించినట్టు తెలిపారు. తమ పోరాటాల వల్లనే ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం వచ్చిందని గుర్తు చేశారు. తమ బలం పెరిగితే ప్రజానుకుల చట్టాలను తీసుకురావడానికి అవకాశం ఉందన్నారు. లోక్ సభలో వామపక్షాల బలం తగ్గడంతో అనవసర చట్టాలను చేస్తున్నారని చెప్పారు.

సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలి : కోమటి రవి

మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కోమటి రవి అన్నారు. బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలన్నా, సెక్యూలరిజం రక్షించబడాలన్నా, స్వతంత్ర సంస్థలు స్వతంత్రంగా పని చేయాలన్నా బీజేపీ తక్షణమే ఓడిపోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చినట్టు తెలిపారు. ఇండియా కూటమి ఏర్పాటులో తమ పార్టీది కీలక పాత్ర అన్నారు. గడిచిన పదేండ్ల బీజేపీ పాలనలో పేదలు మరింత పేదలుగా.. ధనవంతులు మరింత ధనికులుగా మారారు అన్నారు. ధనికులు, పేదల మధ్య అంతరాలు తగ్గించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు చేపట్టనున్నట్టు తెలిపారు. పబ్లిక్ మీటింగ్స్, డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం, ఈ నెల 7వ తేదీన చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న కార్మికులతో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి సునీత హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర అశోక్, జె.చంద్రశేఖర్, చింతల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, ఐ.రాజశేఖర్, ఎన్.సబిత, జి.శ్రీనివాసులు, ఎం.శంకర్, ఎన్.శ్రీనివాస్, ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తమను బలపరిస్తే..

1. గ్రామీణ హామీ ఉపాధి చట్టాన్ని పట్టణాల్లోనూ అమలు చేస్తాం
2. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచుతాం
3. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి మనిషికీ 10 కిలోల బియ్యం ఇస్తాం
4. రిటైర్డ్ అయిన వారికి, వారి చివరి జీతంలో సగం పెన్షన్ ఇస్తాం
5. 4 లేబర్ కోడ్లను రద్దు చేస్తాం
6. విద్య, వైద్యం ఉచితంగా అందిస్తాం
7. దేశ జీడీపీలో విద్యకు 6 శాతం, వైద్యానికి 5 శాతం కేటాయింపులు చేస్తాం
8. ధరల నియంత్రణకు ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తాం
9. అర్హులకు పని చేసే హక్కు కల్పిస్తాం
10. ఉద్యోగం కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇస్తాం
11. వృద్యాప్య పెన్షన్ రూ.6 వేలకు పెంచుతాం
12. ప్రజలపై అధిక పన్నులు వేయకుండా, కార్పొరేట్లపై పన్నులు వసూలు చేస్తాం



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్
- పలు చోట్ల ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నాలుగో డివిజన్‌లో కార్పొరేటర్ మారగోని నాగరాణి వెంకటేష్‌గౌడ్, కాయిత హైమ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు హాజరై పోచమ్మ దేవాలయంలో పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, చేతి గుర్తుకు ఓటు వేసి సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, కాంగ్రెస్ పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి సదానంద్, మెట్టు వెంకన్న, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, నంగునూరి అశోక్, మంద ఆనంద్, కాసగళ్ళ కరుణాకర్, రాజు, రాము, శేఖర్, గుగ్గిళ్ళ శివ, రవికుమార్, రాజశేఖర్, సోమరాజు, అంజి, న్యాలపల్లి నరేందర్, రాజ్యలక్ష్మి, ప్రియ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

గబ్బిలాలపేటలో...



పట్నం సునీతా మహేందర్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 డివిజన్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జవహర్ నగర్ నుంచి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. వారి వెంట పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

కాప్రాలో..



ప్రజలకు కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ ఫలితాలు అందుతాయని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చర్లపల్లిలోని వీఎన్‌రెడ్డి కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చాలనీ, రిజర్వేషన్లను తీసివేయాలనే ఉద్దేశ్యంతో ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ వచ్చిన 100 రోజుల్లోనే నాలుగు గ్యారెంటీలు అమలు చేసిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మహిళలకు నెలకి రూ.2500, రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నారని పేర్కొన్నారు. హస్తం గుర్తుపై ఓటేసి మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీతా మహేందర్ రెడ్డిని భారీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతారాంరెడ్డి, యాదగిరి, పోచయ్యగౌడ్, బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, శ్రీకాంత్ యాదవ్, క్రాంతి, రాజుగౌడ్, ప్రేమ్ గౌడ్, సుజీత్‌రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సదానంద, హీరాలాల్ నాయక్, ముస్తాక్, సాయిచరణ్, సాకేత్ గౌడ్, వెంకటేష్, సత్యనారాయణ, యాదగిరి గౌడ్, భాను నేత, రాంరెడ్డి, మహిళ నాయకురాలు నవనీత, పుష్పలత, సంధ్య, నీరజారెడ్డి, రామ రెడ్డి, అరుణ, మున్నీ, గిరిజ, శిరీష, వరలక్ష్మి, లత, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో..



మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో శుక్రవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసుదన్ రెడ్డి, లక్ష్మినారాయణ, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, హరిగోపాల్, జాఫర్, నాగమణి, జగదీశ్ గౌడ్, సాయి మనీష్, ప్రచార కమిటీ చైర్మెన్ రాంచందర్ యాదవ్, మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ రాజు, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్,7 వ వార్డు అధ్యక్షులు భిక్షపతి తదితరులున్నారు.

వందశాతం ఉత్తీర్ణతతో ఉప్పల్ భాష్యం ప్రభంజనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ఉప్పల్‌లోని భాష్యం ఉన్నత పాఠశాల 10/10 జీపీఏ 11 మంది విద్యార్థులు సాధించడమే కాకుండా, 100శాతం ఉత్తీర్ణతతో విజయ ఢంకా మోగించి మరోసారి సాటి ఎవరూ లేరని చాటి చెప్పింది. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జి అంకమరావు మాట్లాడుతూ 10/10 జీపీఏ సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు పొందిన విద్యార్థులతోపాటు అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, సహాయ సహకారాలు అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో ఇంకా ఎన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మైక్రో అబ్జర్వలను ఆన్‌లైన్ ద్వారా జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ సమక్షంలో రెండో రాండమైజేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. కేటాయించిన వారికి ఈనెల 7వ తేదీన కూకట్‌పల్లి జేఎన్‌టీయూలో సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంకశుక్లా ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్‌రెడ్డి, డీఆర్‌వో హరిప్రియ, డీఈఓ విజయకుమారి పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మన అభ్యర్థిని గెలిపిస్తే రానున్న రోజుల్లో మన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి జంపాల్ రెడ్డి, బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, వసంత రావు, రవి, శివాజీ, నవీన్‌గౌడ్, రమేష్, రాజ్‌కుమార్, మోహన్, హరినాథ్‌రెడ్డి, భూపాల్‌గౌడ్, జయపాల్, నరహరి, అజయ్, కుమార్, చక్రవర్తి, నిస్సార్, అహ్మద్ గోరి, శేఖర్‌గౌడ్, నరేందర్, భూలక్ష్మీ, అలివేలు, భారతి, రత్నమాల, లక్ష్మీ, లావణ్య, శారద, శ్రీవాణి, ఉన్నారు.

చర్లపల్లి డివిజన్‌లో..

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు



ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చర్లపల్లి డివిజన్ లోని ఐజీ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు గిరిబాబు, ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ ఉన్నారు.

సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో..



ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఏపీ ఫుడ్స్ గుడిసెల్లో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఓటేయాలని కోరారు. తమకు 30ఏండ్లుగా ఎవరూ చేయని మంచినీటి సరఫరా చేయించిన నాచారం డివిజన్ కార్పొరేటర్ వెంటే ఉంటామంటూ ఏపీఫుడ్స్ గుడిసెవాసులు ప్రతిజ్ఞ చేశారు.

ఉప్పల్‌లో..



పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. శుక్రవారం చిల్కానగర్ డివిజన్‌లోని వివిధ బూత్‌ల్లో బూత్ కమిటీ సభ్యులతో విస్తృతంగా పర్యటించారు. కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఒక్కరికీ సమన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా తీసుకువెళ్లిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్ధం భాస్కర్ గౌడ్, బన్నాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, కోళ్ల రవి, ప్రకాష్ లావణ్య, మైసల్ శ్రీనివాస్, రాహిలమ్మ, బిక్కు, సంతోష్, సికందర్, రహీం పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..



పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో 'బీఆర్ఎస్' ను గెలిపించి కేసీఆర్‌కు గిఫ్ట్ ఇద్దామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి నివాసంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్కాజిగిరి గడ్డ..బీఆర్ఎస్ అడ్డా అని, అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించారని తెలిపారు. కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి శ్రమించాలని కోరారు. ఇంటి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసేలా చొరవ చూపాలని సూచించారు. మల్కాజిగిరి, బొల్లారం రైల్వే ట్రాఫిక్ చక్రబంధం సమస్యల నుంచి ప్రజలను విముక్తి చేయాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి శ్రీధర్, కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, అంజయ్య, కరంచంద్, జీ.కె.హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, రమేష్, విక్రమ్, వసంత్, నవీన్, బాలరాజ్, దీన్ దయాల్, శంకర్రావు, రాజు, అర్జున్, గబ్రియల్, శోభ, రమ, ఉమ, ప్రమీల, రుబీనా, పద్మ, జయమ్మ భవిత, నవనీత, రేణుక, దీపిక పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

జీహెచ్ఎంసీలో ఈ-పేమెంట్ సిస్టం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో ఈ నెల 1వ తేదీ నుంచి చెక్కుల స్థానంలో ఈ-పేపెంట్‌ను తీసుకొచ్చింది. పెన్షన్స్, వేతనాలు సహా అన్ని చెల్లింపుల కోసం పార్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. క్యాష్ మేనేజ్‌మెంట్ ప్రొడక్ట్ ఈ-చెల్లింపుల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు జీహెచ్ఎంసీ ఈఆర్‌పీ చెల్లింపుల మాన్యువల్‌ను నివారించడానికి ఎస్‌బీఐ పోర్టల్, సీజీజీ హెచ్‌ఆర్ఎంఎస్ మాడ్యూల్‌తో అనుసంధానించారు. ఈ-చెల్లింపులు అన్ని చెల్లింపులను తక్కువ ప్రాసెస్ చేస్తాయి. ఇది డిజిటల్ చెల్లింపుల వైపు పెద్ద అడుగు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పద్మానగర్ ఫేజ్-2లోని శ్రీ గంగా లలితా కామేశ్వరి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి వారి దేవాలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం. గౌరిష్, బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, కిరణ్ కుమార్, పద్మా నగర్ ఫేజ్ 2 వెల్ఫేర్ అసోసియేషన్, మురళి గారు, విశ్వనాధ శర్మ గారు, ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

విజయ భేరి మోగించిన సూరారం దీక్ష స్కూల్



Nissi Nirikshna 9.7/10



Shaguftha 9.3/10

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

టెన్త్ ఫలితాల్లో సూరారం దీక్ష స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులతో 97 శాతం ఫలితాలు సాధించి, అందరికీ ఆదర్శంగా నిలిచారు. పాఠశాలకు చెందిన నిస్సి నిరీక్షణ 9.7/10 గ్రేడ్ పాయింట్స్ సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. అలాగే షాగుఫ్తా 9.3/10, గ్రేడ్ పాయింట్లు, తులసి కుమారి 8.8/10 , ఎస్ అజిత్ కుమార్ 8.7/10, పవన్ రాయ్ 8.5/10 , కె.ప్రియ 8.5/10 , ఎండి ఖాసీఫ్ ఉద్దీన్ 8.3/10 , బి కౌశిక్ కుమార్ 8.3/10 , వై హర్ష వర్ధన్ రెడ్డి 8.2/10, పూజ 8.2/10 , ఎస్.కె ఉమేరా 8.0/10 సాధించారు. ఆపై ఎంతోమంది విద్యార్థులు మంచి గ్రేడ్ పాయింట్లు సాధించడం విశేషం. ఈ నేపథ్యం లో పాఠశాల చైర్మెన్ పి.శివయ్య తమ విద్యార్థులు అత్యుత్త మ ప్రతిభ కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి , శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా దీక్ష స్కూల్ పనిచేస్తుందని పాఠశాల చైర్మెన్ పి.శివయ్య పేర్కొన్నారు. ప్రతిష్టమైన అకాడమీ ప్రణాళిక, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, విద్యార్థుల నిర్విరామ కృషి ,తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహం వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు.

నత్త నడకన డ్రయినేజీ పనులు

- మూసాపేట్ మెట్రో స్టేషన్ సర్వీస్ రోడ్డులో నాలాలు తెరిచి ఉంచిన వైనం
- ఇబ్బందులు పడుతున్న స్థానిక వ్యాపారస్తులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ మెట్రో స్టేషన్ సర్వీస్ రోడ్డు పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. గత రెండు నెలల కిందట సర్వీస్ రోడ్డులోని భూగర్భ డ్రయినేజీ లైన్ మరమ్మతుల నిమిత్తం, సర్వీస్ రోడ్డులో పలుచోట్ల జీహెచ్ఎంసీ అధికారులు తెరిచి ఉంచారు. డ్రయినేజీ లైన్ ఓపెన్ చేసి రోడ్డు పై మట్టికుప్పలు, బారికేడ్‌లు అలాగే ఉంచి మరమ్మతుల పనులు మరిచిపోయారని విమర్శలు వస్తున్నాయి. నిరుపయోగంగా సర్వీస్ రోడ్డు మారిపోయి. సర్వీస్ రోడ్డులో ఉన్న దుకాణాదారులకు వ్యాపారాలు తగ్గిపోయాయి. అలాగే రోడ్డు పక్కన మెకానిక్ వంటి పనులు చేసుకుంటూ బతుకు వెళ్లదీస్తున్న వారి పై దీని ప్రభావం తీవ్రంగా పడుతోంది. దాంతో జీహెచ్ఎంసీ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని అక్కడి వ్యాపారులు కోరుతున్నారు.

నాలా తెరిచి ఉంచడం వల్ల నాళాల్లో చెత్త ,చెదారం పేరుకుపోవడంతో పాటు,మురుగు నీరు అక్కడే నిలిచిపోవడం వల్ల చుట్టుపక్కల మొత్తం దుర్గంధం వెలువడుతోంది. దాంతో అనారోగ్యాలకు గురవుతున్నామని వాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ రోడ్డు ఉపయోగంలో లేకపోవడంతో వినియోగదారుల రాకపోకలు తగ్గడం, వ్యాపారాలు సైతం దెబ్బతిని కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని, అక్కడి దుకాణదారులు చెబుతున్నారు. అంతే కాక నాల ఓపెన్ ఉండటంతో ఎప్పుడు ఎవరు ప్రమాదాల బారిన పడుతారో అని భయపడాల్సి వస్తున్నదని, మరమ్మత్తు పనులు ఇంత నెమ్మదిగా చేస్తుండటం పలువురు వారు ప్రశ్నిస్తున్నారు. వచ్చే వర్షాకాలం వరకు కూడా మరమ్మతు పనులు పూర్తయ్యేలా లేవని,అదే జరిగితే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కోవలసి వస్తుందని, కాబట్టి ఇప్పటికైనా డ్రయినేజీ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా తగు చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్డు అందుబా టులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ అధికారులను స్థానిక దుకాణదారులు కోరుతున్నారు.



కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ రావాలి

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ 'శేరిలింగంపల్లి' ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్



నవతెలంగాణ - కూకట్ పల్లి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్‌లు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, శంశిగుడా పరిధిలోని సాయి చరణ్ కాలనీ, ఇందిరానగర్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ, హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కరపత్రాలు పంచుతూ రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ, బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించడమే 'మంటేస్సోరి' లక్ష్యం



నవతెలంగాణ - కూకట్‌పల్లి

విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతే పునాది కావడంతో, విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టుల వారిగా తర్ఫీదు అందిస్తూ, అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా మంటేస్సోరి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని మోంటెసరీ స్కూల్ ప్రిన్సిపాల్ అన్నారు. పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటూ ఫలితాలలో కూడా తమ సత్తా చాటినందుకు పాఠశాల డైరెక్టర్స్ ప్రిన్సిపల్స్ డీన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతిభను చూపిన విద్యార్థులకు శుక్రవారం సన్మానం చేసి చిరు సత్కారాన్ని అందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠ్యాంశబోధనే కాకుండా విద్యార్థులకు ప్రేరణ కలిగే విషయాలను చెబుతూ ఉత్తేజ పరుస్తున్నారని తెలిపారు. దాంతో పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో కూకట్‌పల్లి విజయనగర్ కాలనీలో ఉన్న మంటేస్సోరి పాఠశాలలో విద్యార్థులు మార్కులను లక్ష్యాలను ఛేదించారన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు తమ ప్రతిభను చాటి సత్తా చూపించారన్నారు. సాత్విక్ 10/10 జీపీఏ తీసుకురావడం పాఠశాలకు చాలా గర్వకారణమని, అలాగే ప్రవీణ్, జయశ్రీ, ఇషా ఇర్ఫాన, మనీషా బాటి, నలుగురు విద్యార్థులకు 9.8 జీపీఏ రావడం చాలా గర్వకారణంగా ఉందని అందుకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రోత్సహం పుష్కలంగా అందిందని చెప్పారు. అదేవిధంగా 9.0 జీపీఏ 20 మందికి పైగా రావడం మంటేస్సోరి చరిత్రలోనే నిలిచిపోయిందన్నారు.



కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలి

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్

నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బూత్ కమిటీ ఏజెంట్లుగా నియమితులైన ప్రతి ఒక్కరూ వారి డివిజన్ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లాలని, పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేసి కాంగ్రెస్‌కే ఓటు వేసేలా చూడాలని కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్ సూచించారు. శుక్రవారం బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూర్తిస్థాయిలో బూత్ కమిటీల నియామకం అనంతరం ఏజెంట్లుగా ఆయా డివిజన్లలో డివిజన్ అధ్యక్షులు స్థానిక నాయకులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశారు. సమావేశాలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై బూత్ ఏజెంట్లు నిర్వహించాల్సిన పాత్ర పై మాట్లాడారు. బాలనగర్ డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాన్ని, ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను తీసుకు వెళ్లి ప్రజలకు వివరించి వారి మనసులను చూరగొ నాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి, టీపీసీసీ ప్రతినిధులు సత్యం శ్రీరంగం, ఏ బాలక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, మహిళా కార్యదర్శి పుష్ప రెడ్డి, సంజీ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మయ్య, మధు గౌడ్, టైగర్ యాదగిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పనిచేసే రాగిడికి మద్దతివ్వండి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మైనార్టీల సంక్షేమ కోసం పనిచేసే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కోరారు. 129 - సూరారం డివిజన్ కళావతి నగర్ మహమ్మదీయ మజీద్ గల్లీలో రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే కేపీ. వివేకానంద శుక్రవారం ప్రజలను కలుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం, అభివద్ధి కోసం నిత్యం పాటుపడే పార్టీ బీఆర్ఎస్ అన్నారు. గత పదేండ్ల కాలంలో మైనారిటీల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం తనకు మద్దతు నివ్వాలని మత పెద్దలను కలిసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మైనారిటీ నాయకులు షేక్ మొహమ్మద్, అమీర్ ఖాన్, బీఆర్ఎస్ 129 డివిజన్ అధ్యక్షులు ఎండి. మొయిజుద్దీన్, జనరల్ సెక్రటరీ సిద్దిక్, సీనియర్ నాయకులు ఫెరోజ్, డాక్టర్ హుస్సేన్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



130 - సుభాష్ నగర్ డివిజన్ కృషి కాలనీలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులైన ఈటల, పట్నం సునీత మహేందర్ రెడ్డిలు రాజకీయాల కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తారన్నారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుండి గెలిచిన రేవంత్ రెడ్డి ఏ రోజూ నియోజకవర్గంలో తిరిగింది లేదని, ప్రజా సమస్యలను పట్టించుకున్నది లేదన్నారు. కానీ మన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గత 25 ఏండ్లుగా ప్రజాక్షేత్రంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారని, ఇలాంటి వ్యక్తిని మనం మే 13న జరిగే ఎన్నికల్లో గెలిపించుకుంటే ప్రజా సమస్యల పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి. హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, వెంకటస్వామి, ప్రభాకర్, రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీనారాయణ, శివాజీ, చారి, మంగ, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మేరు అవేక్ష డే కేర్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిర్మాణ కార్మికుల పిల్లలకు పూర్తి సంరక్షణను అందిచడానికి మేరు అవేక్ష డే కేర్ సెంటర్ శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా రెండో సెంటర్‌ను ప్రారంభించింది. ప్రతి ఒక్కరికీ నిర్వచించిన అభ్యాస ఫలితాలతో 3 నుంచి 15 ఏండ్ల వయస్సు వారందరికీ అవసరమైన సౌకర్యాలను అందిస్తుంది. ఈ సెంటర్‌ను మేరు ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ మేఘనా గోరుకంటి, జూపల్లి అండ్ మై హెూమ్ కన్‌స్ట్రక్షన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మెన్ రామురావు జూపల్లి ప్రారంభించారు. మే 1వ తేదీన కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లాపూర్‌లోని మై హెూమ్ విపిన వద్ద కేర్ సెంటర్, మేరు ఇంటర్నేషనల్ స్కూల్, మై హెూమ్ కన్స్ట్రక్షన్స్ అండ్ సీఓడబ్ల్యూఈ మధ్య ఈ ఉమ్మడి చొరవ, నిర్మాణ సైట్ కార్మికుల పిల్లలకు ప్రోత్సాహకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించడం, వారి భావోద్వేగ, మేధో, శారీరక అభివృద్ధికి భరోసా ఇవ్వడం, 100 మంది పిల్లలకు బాల్యం నుంచి 15 ఏండ్ల వయస్సు వరకు ప్రయోజనం చేకూర్చనున్నారు.



జీవన్‌జ్యోతి హై స్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సత్కారం

నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని తులసి నగర్‌లో గల జీవన్ జ్యోతి హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షలలో అద్భుత మార్కులు సాధించిన బాబ్లీ (10/10 జీపీఏ), అంబిక (9.5 జీపీఏ), అమత (9.3), ఫ్రెడ్రిక్ (9.3), రఘుపతి (9.3)లను, ఉపాధ్యాయులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ జె.రాజ శేఖర్, లూయిస్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ వ్యవస్థాపక దినోత్సవ సమావేశంలో భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఐఎన్‌టీయూసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ జరిగిన 313వ ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ వర్కింగ్ కమిటీ సమావేశంలో, ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు, జి సంజీవ్ రెడ్డి తో పాటు ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ కార్యదర్శులు వి భాస్కర్ రెడ్డి, ఆర్‌డీ చంద్రశేఖర్,నాగన్న గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ పని, గౌరవప్రదమైన వేతనాలు అందించేలా కృషి చేయడం, శ్రామికుల జీవనాన్ని ప్రోత్సహించే విధానాలు, శిక్షణ ల కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే అనధికారిక కార్మికులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ కార్మికులు, జీఐజీ కార్మికులకు న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని సౌకర్యాలు కల్పించడంతో పాటు, కార్మికులకు ఉద్యోగ భద్రతకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈ రంగాలలో ఆర్థిక వృద్ధిని పెంపొందించడం ద్వారా ఐఎన్‌టీయూసీ పేదరిక నిర్మూలనలో నిరంతరం సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు ,ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే కలలు సాకారం



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- పది ఫలితాల్లో సత్తా చాటిన ఠాగూర్ హై స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే ఇష్టపడి చదివితే భవిష్యత్తులో కలలు సాకారం అవుతాయని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో (2023-24) రంగారెడ్డినగర్ డివిజన్, గాంధీనగర్ ప్రాంతంలో గల ఠాగూర్ హై స్కూల్‌లో ఇద్దరు విద్యార్థులు హాస్న జీపీఏ 10/10, పావని10/10 గ్రేడులు సాధించి ఈ ప్రాంతానికే తలమానికంగా నిలిచారు. 12 మంది విద్యార్థులు జీపీఏ 9.8 నుండి 9.0 గ్రేడులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే పుష్పగుచ్ఛాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆసక్తి గల పలు రంగాలలో రాణించి ఈ ప్రాంత,తెలంగాణ మన దేశ ప్రతిష్టను పెంపొందించాలని, ఆ దిశగా విద్యార్థులు ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ తల్లిదండ్రులకు,గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఇటువంటి ఫలితాలు రావడానికి శ్రమించిన బోధించిన యాజమాన్యం, అధ్యాపకుల కషిని ప్రశంసించారు. పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ బండారు సాయికుమార్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ సబ్జెక్టులో అనుభవజ్ఞులైన అధ్యాపక బందంతో విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా విద్యనందిస్తూ ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా కార్మికులు, పేద మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఫీజులో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ ఫలితాలు సాధించగలుగు తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బండారు నేహా,విజయ్ కుమార్,సామాజిక వేత్త ఇక్కుర్తి నారాయణ రావు ఉపాధ్యాయులు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ విజ్ఞాన సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

- రాష్ట్రంలోనే మొదటి తెలుగు క్యాలెండర్ : వెంకట స్వామి

నవతెలంగాణ - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రంలోనె ఎక్కడలేని విధంగా తెలుగులో ఈ ఏడాది ఉగాది నుంచి వచ్చే ఏడాది ఉగాది వరకు విశ్వకర్మ విజ్ఞాన సమితి తెలుగు క్యాలెండర్ రాసినట్టు క్యాలెండర్ రచయిత మేడారం వెంకటస్వామి తెలియజేశారు. కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ ఆయన కార్యాలయంలోక్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ విజ్ఞాన సమితి విశ్వకర్మల కు సంస్కృతి, సంప్రదాయాల పట్ల, పూర్తి అవగాహన కల్పించి వారి హక్కులకై పోరాడే విధంగా సంస్థ పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ, విశ్వకర్మల అభ్యున్నతికి విశ్వకర్మ విజ్ఞాన సమితి పనితీరు చాలా బాగుందని అభినందించారు. తెలంగాణ వైద్యరత్న అవార్డు గ్రహీత సత్యనారాయణ చారి మాట్లాడుతూ ఇంత పెద్ద వయసులో కూడా మేడారం వెంకటస్వామి విశ్వకర్మల అభ్యున్నతికి పనిచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక రామాచారి ,శంషాబాద్ నరసింహ చారి, కనకాచారి, శివాజీ చారి, భాస్కరాచారి శైలేష్ చారి, దురుశెట్టి విద్యాసాగర్, భగవంతచారి, ప్రముఖ చారి,రమణాచారి, గురురాజు చారి, నారాయణ చారి, సుధాకర్ చారి, వడ్ల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్డు షో విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో శనివారం జరగనున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ రోడ్డు షో విజయవంతం చేయాలని పలు డివిజన్ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణులకు స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చింతల్ లోని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో, జగద్గిరిగుట్ట డివిజన్ మక్దుమ్ నగర్ కార్పొరేటర్ కార్యాలయ ఆవరణలో,గాజుల రామారం ఉషోదయ కాలనీ కమ్యూనిటీ హాల్లో వేరువేరుగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కేటీఆర్ చేపట్టనున్న రోడ్డు షోకు నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్,బి.విజయ శేఖర్ గౌడ్,ఆయా డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య,రుద్ర అశోక్,ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్, కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్,మాజీ వార్డు సభ్యులు ఎస్.లక్ష్మణ్ గౌడ్,అబ్దుల్ ఖాదర్, బింగి ఇందిరా గౌడ్, మహబూబ్ బీ,నాయకురాళ్ళు రాణి, ఈశ్వరి, పద్మ,అర్షద్,క్రాంతి, కార్తీక్,బాలు నేత,వేణు యాదవ్,ఓంకార్ రెడ్డి, మహమూద్,తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-అంబర్‌పేట

నిరుద్యోగ యువతి యువకుల కోసం పరావస్తు క్రియేటీవ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్(గ్రీన్లాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్ విజ యలక్ష్మి, గురుసెవార్, విద్యాభూషన్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా అర్హతతో ఎస్ఎమ్ఎ ఆపరేటర్స్, ప్రోడక్షన్ ఆపరేటర్స్ 150 ఉద్యోగా అవకాశాలు ఉన్నాయి. వీరికి వేతనం నెలకు రూ. 16 వేలు ఉంటుంది. ఐటీఐ అర్హతతో ఎస్ఎమ్జీ ఆపరేటర్స్, ప్రొడక్షన్ ఆపరేటర్స్ 220 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. వీరికి వేతనం నెలకు రూ.15 వేలు ఉంటుంది. 10, ఇంటర్ అర్హతతో ఎస్ఎమ్జీ ఆపరేటర్స్కు, 180 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. వీరికి వేతనం నెలకు 14 వేలు ఉంటుంది. ఈ ఉద్యోగాలకు యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చు గరిష్ట వయో పరిమితి 33 సంవత్సరాలు, ఆసక్తి గలవారు ఈ నెల 8వ తేదిలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. మరిన్నీ వివారాలకు ఫోన్: 9542433427 / 9515658033 లలో సంప్రదించవచ్చును అని అన్నారు.

ఆకట్టుకున్న రోడ్డు షో.. ఆకట్టుకున్న కళా రూపాలు

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి రోడ్ షో శుక్రవారం రాత్రి సికింద్రాబాద్ వారాసిగూడ చౌరస్తా నుంచి నామలగుండు, సీతాఫల్మండి చౌరస్తా, మైలగడ్డ చౌరస్తా, చిలకలగూడ గాంధీ బొమ్మ , అమర్ టాకీస్ చౌరస్తా వరకు ఈ రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళ్‌సై సౌందర్‌రాజన్, సినీనటుడు డైలాగ్‌కింగ్ సాయి కుమార్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బండ కార్తీకరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సుక్క గణేష్, సారంగపని, రవి ప్రసాద్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పరిధి నేతలు కార్య కర్తలు పాల్గొన్నారు. రోడ్డు షో వివిధ కళ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి



● రోడ్డుషోలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేఆర్, తలసాని, పద్మారావు

నవతెలంగాణ-బేగంపేట్

ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం రాత్రి సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్‌లో గల జబ్బార్ కాంప్లెక్స్ వద్ద బీఆర్ఎస్ నాయకులు రోడ్ షో నిర్వ హించారు. ఈరోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచరణకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీ లలో 5 హామీలను అమలు చేశామని ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీ గా గెలిచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తనను గెలిపించిన ప్రజలకు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. జై శ్రీరామ్ అంటేనే హిందువు అవుతారా అని ప్రశ్నించారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిదిలో తాను నిర్మించినన్ని దేవాలయాలు ఎవరు నిర్మించలేదని చెప్పారు. ఏ ఆపద వచ్చినా.. ఎలాంటి సమయంలోనైనా అండగా ఉంటూ వచ్చామని గుర్తు చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే పద్మారావు గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, పద్మారావుగౌడ్

● అమీర్‌పేట డివిజన్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో 5హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయ కులు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని, మాజీమంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో కలిసి శుక్రవారం ఇంటింటి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముందుగా సుప్రబాత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాల యాన్ని తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించి అనంతరం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శిం చుకు న్నారు. అక్కడి నుంచి బీజేఆర్‌నగర్, రేణుకనగర్, బల్కంపేటతదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు మంగళహారతులు పట్టి పూలమాలలు, శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, అభ్యర్థి పద్మారావుగౌడ్‌లు మాట్లాడుతూ, ప్రజలకు ఏం చేశామో చెప్పి ప్రజలను ఓట్లు అడిగే ధైర్యం బీఆర్ఎస్ పార్టీకు ఉందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయ కులు ఏం చేశారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. సనత్ నగర్ నియోజకవర్గంతో పాటు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజక వర్గాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చెందాయని వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాని దేనన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే పద్మారావుగౌడ్‌కు ప్రజలు నీరా జనాలు పడుతున్నారని తెలిపారు. సికింద్రా బాద్ పార్లమెంట్‌పై బీఆర్ఎస్ జెండా ఎగరడం తథ్యమన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి వెంకటేశ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ పార్టీ అమీర్ పేట, సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు,కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు అశోక్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నర్సింహ, గులాబ్‌సింగ్, సుమిత్ సింగ్, బలరాం, ఉత్తమ్ కుమార్, హరిసింగ్, పీయూష్ గుప్తా, వనం శ్రీనివాస్, లలితా గోపిలాల్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో పొంగులేటి రోడ్డు షో





● పాల్గొన్న పొంగులేటి, మైనంపల్లి, గద్దర్ వెన్నెల రఘునాథ్ యాదవ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి 8వ వార్డు బొల్లారంలో శుక్రవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ మద్దతుగా రోడ్‌షో నిర్వహించారు. మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు, మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మైనంపల్లి హనుమంతరావు, కంటోన్మెంట్ కాంగ్రె స్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో కంటోన్మెంట్ నియోజవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ గెలిచిన వెంటనే కంటోన్మెంట్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి కంటోన్మెంట్ అభివృద్ధి చేయడంతో పాటు అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాకా కంటోన్మెంట్‌లో నివసించే పేదలకు 6000 డబుల్ బెడ్రూంలో కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నెలగద్దర్, ఉపఎన్నికల ఇన్‌చార్జి రఘునాథ్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరేందర్‌రెడ్డి, కదిరివన్, నరసింహన్, బాల రాజు యాదవ్, అరవింద్, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోరబండ డివిజన్‌లో బాబా ఫసియుద్దిన్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ శుక్రవారం, కార్పొరేటర్, మాజీ డిప్యూటి మేయర్, మొహమ్మద్ బాబా ఫసియుద్దిన్‌లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నమాజ్ అనంతరం స్వయంగా ముస్లిం సోదరులను కలిసి కర పత్రాలు పంచి పంపిణీ చేసి హస్తం గుర్తుకు ఓటు వేసీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి దానం నగేందర్ నుభారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

గాంధీ గిరిజన బస్తీలో బీజేపీ ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని మహేశ్వరినగర్, గాంధీ గిరిజన బస్తీలో ప్రచారం, పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, డివిజన్‌లోని సీనియర్ నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలో 'ఎస్ ఇన్‌ఫ్రా' కొత్త శకానికి నాంది



నవతెలంగాణ-బంజారాహిల్స్

రియల్‌ఎస్టేట్ రంగంలో నమ్మకమైన సేవలు అందించేందుకు నగరంలో "ఎస్"ఇన్‌ఫ్రాహైట్స్ ప్రయి వేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు యూత్ ఐకాన్ అయిన డాక్టర్ స్రవంతి ఎల్లసిరి, మేనేజింగ్ డైరెక్టర్ బొల్లిం పల్లి కృష్ణ సాయిలు బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హెూటల్‌లో శుక్రవారం ఎస్ ఇన్‌ఫ్రా లోగో కంపెనీ వెబ్‌సైట్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ మార్కె టింగ్,సేల్స్, బ్రాండింగ్ పట్ల ఆమెకున్న అభిరుచితో, డాక్టర్ స్రవంతి విజయవంతమైన డెంటల్ కెరీర్ నుంచి ప్రముఖ వ్యాపారవేత్తగా మారారనీ, దీనికి ముందు, ఆమె కంప్లీట్ బిజినెస్ డెవలపింగ్ కన్సల్టెన్సీకి అధిపతిగా తెలంగాణలో తనదైన ముద్ర వేశారన్నారు. "ఆఫ్‌లైన్ఆన్‌లైన్ మార్కెటింగ్ వ్యూహాలలో నైపుణ్యంతో, రియల్ ఎస్టేట్ రంగంలో ఈకొత్త వెంచర్‌ను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉందని ఫ్లాట్లు, విల్లాలు వ్యాపార వాణిజ్య సముదాయాల కొరకు ఏర్పాటు చేసి సమగ్రమైన రియల్ ఎస్టేట్ ఎంపికలను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. కస్టమర్లు వారి రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు సంబంధించిన సమాచారంతో నిర్ణయా లు తీసుకునే దిశగా మంచి మార్గనిర్దేశం చేయడమే మా లక్ష్యమని వారు తెలిపారు. ఈ ప్రారంభ వేడుకలో ఎస్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ మేనేజర్ కె. సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ భావన ఎల్లసిరి, బిజినెస్ స్ట్రాటజిస్ట్ ఫణిభూషణ్ కుక్కడపు, ఆసిఫ్ అలీ-ఆరోన్ ఆర్కిటెక్చర్, స్మార్ట్ బ్లూమ్స్ వ్యవస్థాపకుడు ఎస్.ఈశ్వర్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

కంటోన్మెంట్ అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా





● కాంగ్రెస్‌కు క్యాడర్, ఏజెండా లేవు

● బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా అని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచార సరళిపై బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం నిర్వహిం చారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఎజెండా లేదని, కండువాలు మార్చడమే ఆ పార్టీ ఎజెండా అని విమర్శించారు. కాంగ్రెస్‌కు లీడర్లు, క్యాడర్ లేదని.. అందుకే బీఆర్ఎస్ నేతల ఇండ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని ధ్వజమెత్తారు. చివరకు కాంగ్రెస్ అభ్యర్థి కూడా ఇతర పార్టీల నుంచి దిగుమతి అయ్యారని చురకలంటించారు. బీఆర్ఎస్ నేతలను ప్రలోభాలకు గురిచేస్తూ, వినకుంటే బెదిరిస్తూ బల వంతంగా కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే హస్తం నేతలు ఇలాంటి డ్రామాలాడుతున్నారని, దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా కంటోన్మెంట్ ప్రజలు అంతా గమనిస్తున్నారని.. కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయమని, తేలాల్సింది మెజార్టీయేనని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో తండ్రిని, చెల్లిని కోల్పోయిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు అందరూ అండగా నిలవాలన్నారు. నివేదితను ఏకగ్రీవంగా గెలిపించుకోవాల్సింది పోయి బలవంతంగా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ చేర్చుకుం టోందని ధ్వజమెత్తారు. అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, మైనంపల్లి లాంటి నేతలు వ్యక్తిగతంగా కక్షగట్టి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని, ప్రచారంలో తనకు లభిస్తున్న అపూర్వ స్పందనను కాంగ్రెస్ నేతలు ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తనను ఆశీర్వ దించేం దుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోక్ నాథ్, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్ తో పాటు పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నేతలు, సాయన్న అభిమానులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో బండ కార్తీకరెడ్డి ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డగుట్ట మున్సిపల్ డివిజన్ పరిధిలో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. కార్నర్ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకురాలు మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని మరోసారి కొనసాగించాలంటే ఎన్నికల్లో కిషన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జిలు వెంకటేష్, శ్రీధర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మహేష్, కళావతి, హంసరాజ్ కన్నాభిరాం, సాయి, శ్రీధర్, బూత్ ప్రెసిడెంట్లు, కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత బూత్ స్థాయి నేతలదే





● అదం సంతోష్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. లాలాపేటలోని నఫీజ్ గార్డెన్ లో శుక్రవారం నియోజకవర్గస్థాయి బూత్‌లెవెల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలి పారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడానికి ప్రతి ఒక్కనాయకుడు కార్యకర్త కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిన తీరును ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణు లకు సూచించారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి పనులను బూత్ స్థాయిలో గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఐసిసి ట్రై నర్, సికింద్రాబాద్ ఎన్నికల కో ఆర్డినేటర్ వల్లభ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆదం సృజన కుమార్, అమర్‌నాథ్ గౌడ్, బ్రహ్మాజీలతో, కొండల్ రావు, రవి, గణేష్ యాదవ్, గంటసాగర్, అనిల్‌కుమార్, చింటూ, షకీల్‌ఖాన్, వహిద్ ఖాన్ ,కిషోర్ యాదవ్, జలెందర్‌రెడ్డి, సందీప్ రాజ్ ,కల్పన పాటు నియోజకవర్గంలోని 220 బూత్ లెవల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం





● ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి దానం

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రధాని మోడీపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం బంజారాహిల్స్ లేక్ వ్యూలో ఖైరతాబాద్ కార్పొరేటర్ నియోజకవర్గం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డితో కలిసి ఏఐసీసీ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని నియోజక వర్గ బూత్ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం, శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే మా ప్రథమ కర్తవ్యం ఆ దిశగా కృషి చేస్తూ దేశ ప్రజల ఆకాంక్ష మేరకూ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేద్దమని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

కార్డినల్ పూల ఆంథోనిని కలిసిన బీజేపీ అభ్యర్థులు



నవతెలంగాణ-బేగంపేట్

హైదరాబాద్ ఆర్చి డయాసిస్ బిషప్, కార్డినల్ పూల ఆంథోనీని బీజేపీ సికింద్రాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్ పార్లమెంటు అభ్యర్థులు జీ కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, మాధవిలత, కంటోన్మెంట్ అంసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంశీ తిలక్‌లు ఆయనను కలిశారు. శుక్రవారం ఎస్పీరోడ్‌లోని బిషప్ నివా సంలో ఆయనను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారితో పాటుగా కార్పొరేటర్ కొంతం దీపికా, మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్ నాయకులు ఆరుల్రాజ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కిన్నెర వాయిద్య కళాకారుడు మొగులయ్యను ఆదుకోవాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ తెలంగాణ కిన్నెర వాయిద్య కళాకారుడు పద్మశ్రీ మొగులయ్య కడుదీన జీవితం గడుపుతున్నారని సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా తెలిపారు. శుక్రవారం జిల్లాపార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మొగులయ్యకు గత ప్రభుత్వం నెలకు పదివేల రూపాయలు భత్యం కేటాయిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడాలని ప్రయత్నం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం రూపాయి కూడా ఇవ్వకపోవడంతో అత ను, అతని కుటుంబం రోడ్డున పడి కూలీపని చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కిన్నెర మొగుల య్యను ఆదోకోవాలని కోఆరు. తెలంగాణ సాంస్కృతిక వైభవాలకు ప్రతీకగా నిలిచిన మొగులయ్య ఈ విధంగా రోడ్డున పడడం తెలంగాణ కలలకు అవమానకరమని అతనికి ఏదైనా జీవనోపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు సాయిబాబా, ప్రధానకార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పై కేసు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మొఘల్ పురా పోలీసు స్టేషన్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పై కేసు నమోదైంది. ఈ నెల1వ తేదీన అమిత్ షా పాతబస్తీ పర్యటన సందర్భంగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారంటూ కాంగ్రెస్ పార్టీ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ ఢిల్లీ లో ఎన్నికల ప్రధాన అధికారికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. అమిత్ షా పర్యటనలో ఓ చిన్నారి చేతిలో ఉన్న బ్యానర్ పై కమలం పువ్వు గుర్తు ఉందని, ఇద్దరు చిన్నారుల చేతిలో ఆప్ కీ బార్ 400 సీట్స్ అంటూ రాసి ఉందని ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమాలను బీజేపీ పట్టించుకోలేదని...చిన్నారులతో ప్రచారం చేయించారని కంప్లైంట్ ఇచ్చారు. ఫిర్యాదు పై స్పందించిన ఈసీ జరిగిన సంఘటన పై విచారణ జరిపించాలని హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహరాకు ఆదేశాలు జారీతో మొఘల్ పురా పోలీసులు విచారణ చేసి సెక్షన్ 188 ఐపీసీ కింద కేసు నమోదు యమాన్ సింగ్, బీజేపీ అభ్యర్థి మాధవి లత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే రాజసింగ్ పై కేసు నమోదు చేశారు.



మలక్ పేట్ పల్టాన్‌లో మంచినీటి కోసం అధికారులు గుంత తీసి మరవడంతో ఆ ప్రాంత వాసులకుఅది చెత్త చదారానికి నిలయంగా మారింది. దాంతో పక్కనే కమ్యూనిటీ భవన్ ఉండటం,చిరు వ్యాపారాల దుకాణాలు ఉండడంతో వారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. వ్యర్థాలు పడేయటంతో తాగు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్రజలకు సురక్షిత తాగు నీరు అందించే అధికారులు పట్టించుకోక పోవటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంటను పూడ్చాలని, చెత్తను నిల్వ చేసుకునేందుకు తొట్టెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నవతెలంగాణ-మలక్‌పేట్

మెట్రోకు పెరుగుతున్న ఆదరణ

- ఈ ఏడాది ఫిబ్రవరి 2 నాటికి 50 కోట్లకు చేరిన ప్రయాణికుల సంఖ్య
- మే 2 నాటికి 54 కోట్లకు...

నవతెలంగాణ -సిటీబ్యూరో

నగర రవాణాలో కీలకమైన మెట్రోకు రోజు రోజుకు అద్భుతమైన స్పందన లభిస్తుంది. నగరవాసులకు వేగవం తమైన, సురక్షితమమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రారంభించిన మెట్రో రైళ్లకు ఆదరణ అంతకంతకు పెరుగుతోంది. ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతున్న రైళ్లు రాత్రి 11 గం టల వరకు నిర్విరామంగా నడుస్తూ అన్ని వర్గాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. ప్రతి 3 నుంచి 6 నిమిషాలకోసారి రైలు వస్తుం డడంతో ప్యాసింజర్లు పెద్ద ఎత్తున వాటిని సద్వినియోగం చేసుకుం టున్నారు. అయితే 2017 నవంబర్ 28న ప్రారంభ మైనప్పటి నుంచి రైళ్లలో రోజుకు గరిష్ఠస్థాయిలో ప్రయా ణం చేస్తున్నారు. తొలిరోజుల్లో సగటున 1.60-2.10 లక్షల మంది వరకు రాకపోకలు సాగించగా.. ప్రస్తుతం 4.80 లక్షల నుంచి 5.10 లక్షల వరకు ప్రయాణి స్తుండడం ఆసక్తికరంగా మారింది. కొవిడ్ కాలంలో కొంతమేరకు తగ్గినా మళ్లీ పుంజుకుంది. కాగా, 2017 నవంబర్ నుంచి డిసెంబర్ 31 వరకు 34.05 లక్షల మంది ప్రయాణించారు. అయితే 2017 నుంచి 2024 ఫిబ్రవరి 2 వరకు ఏకంగా 50 కోట్ల మం ది మెట్రోను వినియోగించుకోవడం రికార్డు సృష్టించింది. ఇది దేశంలో రెండో అతిపెద్ద సంఖ్య అని అధికారులు చెబుతున్నారు.

మెట్రో రైళ్లలో ప్రయాణికులు

సంవత్సరం	సంఖ్య
2017	34.05 లక్షలు
2018	3.44 కోట్లు
2019	9.02 కోట్లు
2020	3.04 కోట్లు (కొవిడ్ కాలం)
2021	5.01 కోట్లు (కొవిడ్ కాలం)
2022	11.02 కోట్లు
2023	15.80 కోట్లు
2024 ఫిబ్రవరి 2 వరకు	మొత్తం 50 కోట్లు
2024 మే 2 వరకు	54 కోట్లు



పోస్టల్ బ్యాలెట్ ద్వారా 852 మంది ఓటుహక్కు వినియోగం

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ అధికారులు సిబ్బంది శుక్రవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా లో మొత్తం మొదటి రోజున 852 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవ డానికి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో పికేట్ కేంద్రీయ విద్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయగా అందులో 342 మంది ఓటు వేశారు. ఇక హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో హ్యాబిట్స్ / కోఠి అల్ సెయింట్ స్కూల్ లోఫెసిలిటేషన్ సెంటర్ లో 488 మంది, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా కంటోన్మెంట్ సీఈఓ కార్యాలయంలో ఫెసిలిటేషణ్ సెంటర్ లో22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ శుక్రవారం ఫెసిలి స్టేషన్ సెంటర్లను, ఓటింగ్ సరళి, ఓటరు ఇబ్బందులు లేకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటుతో పాటుగా సెంటర్ వద్ద మినిమం ఫెసిలిటీస్ ను పరిశీలించారు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు.

హోమ్ ఓటింగ్ ప్రారంభం



- హైదరాబాద్‌లో 121 మంది ఓట్ ఫ్రమ్ హోమ్‌కు అర్హులు : కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

2024 లోకసభ ఎన్నికల్లో తొలిసారి వద్ధులు, వికలాంగుల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఓట్ ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని కల్పించిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఓట్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ఎన్నికల సిబ్బంది సదరు ఓటరు ఇంటి వద్దకే వెళ్లి ఓటు వేయించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

గుడి మల్కాపూర్, తాళ్లగడ్డ బస్ స్టాప్ కార్వాన్ రోడ్డు సమీపంలో ఉన్న వికలాంగుడు ఎస్ భాస్కర చారి ఓట్ ఫ్రమ్ హోం లో భాగంగా శుక్రవారం తన ఇంటి నుంచే ఈసీఐ నిబంధనలకు అనుగుణంగా ఓటింగ్ కంపార్ట్మెంట్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాంతో ఆయనను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటిన వద్ధులు,40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటు వేసేలా కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 121 మంది హోమ్ ఓటింగ్ వినియోగించుకోనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎస్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని మలక్ పేట్, కర్వాన్, చార్మినార్, చంద్రాయణగుట్ట, యాకూత్ పురా, బహాదూర్ పూర అసెంబ్లీ సెగ్మెంట్ ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ను నిషితంగా పరిశీలించేందుకు డ్రా పద్ధతిలో 15 మంది మైక్రో అబ్జర్వర్‌లను ఆయన నియమించారు. అనంతరం ఓటింగ్ సరళి పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా జరిగేలా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వెంకటాచారి, ఆర్ డీఓ, కే మహిపాల్ రెడ్డి, నోడల్ అధికారి రమేష్, ఏఆర్వోలు ప్రేమ్ కుమార్, జయమ్మ, చంద్రశేఖర్, జయశ్రీ, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి లో కేటీఆర్ రోడ్డు షో..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నాంపల్లి నియోజకవర్గంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ సభలో మాట్లాడారు. మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్ రావు , పార్టీ ఇన్‌చార్జి సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ , పార్టీ కార్యకర్తలు

చీర్యాల లక్ష్మీ నృసింహ్మా స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం





నవతెలంగాణ-కీసర

చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ నివాసం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ విధులల్లో కన్నుల పండువగా ఊరేగించారు. భక్తుల నృత్యాలు,కోలాటాలు ,కళాకారుల ఆటపాటలతో ఎంతగానో అలరించాయి.



భక్తుల కోసం ఉచిత వైద్యశిబిరం : ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ

చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి షోడశ 16 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ కేర్ హాస్పిటల్ వారిచే భక్తుల కోసం బ్రహ్మోత్సవాలు జరిగే నాలుగు రో జుల పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

రెండో దశ ర్యాండమైజేషన్ పూర్తి

- మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా , ఎన్నికల అధికారి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పారదర్శకంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రెండో దశ, ఈవీఎం, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్టు మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజక వర్గ సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్ఓ హరిప్రియతో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఈవీఎం యంత్రాల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, ఎల్బీనగర్, ఈ ఆరు నియోజకవర్గాల్లో గల 2,996 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్‌లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించినట్టు తెలిపారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 కంట్రోల్ యూనిట్లు, 1476 బ్యాలెట్ యూనిట్లు, 827 వీవీ ప్యాట్‌లు కేటాయించగా, మల్కాజిగిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూని ట్‌లు, 1044 బ్యాలెట్ యూనిట్లు, 585 వీవీ ప్యాట్‌లను, కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూని ట్లు, 1042 బ్యాలెట్ యూనిట్లు, 583 వీవీ ప్యాట్ లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు 740 కంట్రోల్ యూనిట్లు, 1480 బ్యాలెట్ యూనిట్లు, 828 వీవీ ప్యాట్‌లు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 కంట్రోల్ యూనిట్లు, 1016 బ్యాలెట్ యూనిట్లు, 569 వీవీ ప్యాట్‌లు, ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో 571 పోలింగ్ స్టేషన్లకు 713 కంట్రోల్ యూనిట్లు, 1428 బ్యాలెట్ యూనిట్లు, 799 వీవీ ప్యాట్‌లు, మొత్తం 3,742 సీయూలు, 7486 బీయూలు, 4191 వీవీ ప్యాట్ లు కేటాయించినట్టు తెలిపారు. ఇందుకు సంబం ధించిన హార్డ్, సాఫ్ట్ కాపీలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అంద జేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలు అడ్డుకోవాలంటే గులాబీ దళం గెలవాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ - కూకట్‌పల్లి

హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని,ఆ కుట్రలను అడ్డుకోవాలంటే పార్లమెంట్‌లో గులాబీ దళం తమ గొంతుకను వినిపించాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం రాత్రి కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ లో బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి లక్ష్మారెడ్డి కి మద్దతుగా,స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడా భాయ్ మోడీ, చోటా భాయ్ దేవంత్ రెడ్డి అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి, రాష్ట్రానికి, నగరానికి వలస వచ్చి బతుకుతున్న వేరే ప్రాంత ప్రజలను, కేసీఆర్ కాపాడుకున్నారని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రజలలో కేసీఆర్ గుర్తింపు లేకుండా చేస్తానని కంకణం కట్టుకుని రేవంత్ రెడ్డి పని చేస్తున్నాడు తప్ప ప్రజల కోసం చేస్తుంది ఏమీ లేదన్నారు. హైదరాబాద్ నగరంలోని 16 స్థానాలలో ఎమ్మెల్యేలను గెలిపించిన ప్రజలకు తలవంచి పాదాభివందనం చేసుకుంటున్నానని, బీఆర్ఎస్ పార్టీపై, కేసీఆర్ పై ప్రజలకు ఉన్న విశ్వాసం వమ్ముకానివ్వమన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రేవంత్ రెడ్డి.. లంకే బిందెలు ఉంటాయని వస్తే ఖాళీ బిందెలు ఉన్నాయని మాట్లాడటం విడ్డురంగా ఉందని చెప్పారు. రాష్ట్ర పరిస్థితులు తెలుసుకోకుండానే ఎన్నికలలో హామీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. లంకె బిందెల కోసం ఎవరు వస్తారో ప్రజలే ఆలోచించాలని అన్నారు. ఇష్టం వచ్చిన హామీలు, చిల్లర మాటలు, ఉద్దెర పనులు తప్ప గడిచిన నాలుగున్నర నెలలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిందేమి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రూపాయి ఇచ్చే ఒక్క పథకం ఇవ్వకపోగా, రంజాన్, క్రిస్మస్ పండగల సందర్భంగా అందించే కానుకలు ఇవ్వకుండా తప్పించుకున్నారని తెలిపారు. రానున్న బతుకమ్మ పండుగకు కానుకలు, బతుకమ్మ చీరలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ కార్యక్రమంలో అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ కుమార్, కార్పొరేటర్ పాండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రామకృష్ణపురంలో కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ - చైతన్యపురి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి రామకృష్ణపురం డివిజన్‌లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకుడు ఎస్కే మహమ్మద్, మాధవి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అదుపు తప్పితే.. అపాయం



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మారుతి నగర్ రోడ్ నెంబర్ 12 సామ రెసిడెన్సీ వద్ద డ్రైనేజీ కొత్త పైపులైను కాల్వ నిర్మాణం కోసం తవ్వారు. రక్షణ చర్యలు చేపట్టలేదు. పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. దీంతో దుకాణాల యజమానులు వినియోగదారుల కోసం ఇలా కర్రలను ఏర్పాటు చేశారు. కర్ర విరిగినా, కాలు జారిన ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో వాహనాలు అదుపు తప్పితే అందులో పడే ప్రమాదం ఉంది.

మోడీ సర్కార్‌ను
సాగనంపాల్సిన అవసరం ఉంది



- టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్

నవతెలంగాణ - హయత్‌నగర్

పదేండ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలనను అంతమొందించిన ప్రజలు.. దేశంలో అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హయత్ నగర్ స్వామి శంకర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన లంబాడీల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటే అభివృద్ధి వేగమవుతుందన్నారు. మరోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని, రాజ్యాంగాన్ని రద్దు చేసి నిరంకుశ పాలన తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పట్నం సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఎల్బీనగర్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రామ్ రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ సుజా3త నాయక్, కాంగ్రెస్ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు చిన్నగోని రవి, బుద్ద సత్యనారాయణ, మాజీ డివిజన్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, కళ్లెం సుజాత రెడ్డి, దేరంగుల కృష్ణ, నల్ల రఘుమారెడ్డి పాల్గొన్నారు.

న్యూ చైతన్య హై స్కూల్ 'పది'లో వంద శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ- సిటీబ్యూరో

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని న్యూ చైతన్య హై స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ చైర్మన్ శేషాచారి, కరస్పాండెంట్ పి. ఇంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ వి. గోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వి. గోవర్ధన్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యనందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మా స్కూల్ నుండి ఎంతోమంది విద్యార్థులు మంచి స్థానాల్లో ఉన్నారని అన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయిస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు కృషి, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం వలన మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఎం. మోక్షిత 10/10, ఎస్. నవ్య శ్రీ10/10, కే. రామ్ చరణ్ 9.8, పీ .మహేష్ 9.8, ఎం.శైలజ 9.8, జె.శాలిని 9.8లు జీపీఏలు సాధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి




కార్పొరేటర్ సిద్దాల పద్మ అంజయ్య

నవతెలంగాణ - మీర్ పేట్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ కార్పొరేటర్ సిద్దాల పద్మ అంజయ్య కోరారు. శుక్రవారం 4వ డివిజన్ పరిధిలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, గడ్డం రంజిత్ రెడ్డిలు గతంలో టీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన వారేనని గుర్తు చేశారు. ఎవ్వరికి తెలియని వాళ్లని మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు తెలిసే విధంగా ఒక గుర్తింపును ఇచ్చారని.. దాన్ని మర్చిపోయి ఈరోజు తమ స్వలాభం కోసం అధికార పార్టీలలో చేరారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో నమ్మకద్రోహులను ఓడించాలని, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యకమంలో పార్టీ డివిజన్ నాయకులు కాటంరాజు, యాదగిరి గౌడ్, జంగయ్య, ప్రసాద్ గౌడ్, కృష్ణ గౌడ్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

భానుడు భగభగ..
ప్రాణులు విలవిల..



20 రోజులుగా భానుడి ప్రతాపానికి జనజీవనం తట్టుకోలేక అతలాకుతలం అవుతుంది. ఉదయం 7గంటల నుండి సాయంకాలం 6గంటల వరకు కాస్తున్న ఎండకు మనుషులే కాక.. భూమిపై ఉన్న ప్రతీ జీవరాశి వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడుతున్నాయి. ఉదయం 9 దాటిందంటే మండుతున్న ఎండలకు పనుల నిమిత్తం బయటికి వెళ్లాలంటే జంకుతున్నారు. జీవనోపాధి కోసం వెళ్లేవారు, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలు చేసేవారు తప్పని పరిస్థితుల్లో నిప్పులు చెరిగే ఎండల్లో కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వెళ్తున్నారు. వివిధ పనుల నిమిత్తం ఇంటి నుండి బయటికి వెళ్లినవారు ఎండలకు తట్టుకోలేక షాపింగ్ మాల్స్‌లలో, చెట్ల కిందకు వెళ్లి చల్లదనాన్ని పొందుతున్నారు.

నవతెలంగాణ - నాగోల్





ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో దాహార్తితో అల్లాడుతూ కొబ్బరి బొండాలను, ఇతర శీతల పానీయాలను సేవించి దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఇళ్లలో ఉన్నవారు ఫ్యాన్లు వాడినా ఉక్కపోతను భరించలేక ఈత కొలనులను ఆశ్రయిస్తూ వేసవి తాపం నుండి ఉపశమనం పొందుతున్నారు.

ఉదయం 11 గంటలు దాటిందంటే ఎండ వేడిమి భయానికి జనాలు రోడ్లపై రాకపోకలు లేకపోవడంతో ఎప్పుడు రద్దీగా ఉండే రోడ్లు సైతం జనం లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

ఎండల్లో దాహంతో అల్లాడుతున్న వారికి దాహం తీర్చేందుకు నాగోలు డివిజన్లో కొన్ని స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు అక్కడక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో తమ తమ పనుల నిమిత్తం ఇంటి నుండి బయటకు వచ్చిన వారు చలివేంద్ర కేంద్రాలను ఆశ్రయించి తమ దప్పికను తీర్చుకుంటున్నారు. చలివేంద్రాలు లేని చోట్ల ప్రజలు తమ ఆర్థిక స్థితులను బట్టి శీతల పానీయాలను సేవించి దాహాన్ని తీర్చుకుంటున్నారు.



నాగోల్ డివిజన్లో కొన్ని బస్‌స్టాప్‌లలో బస్ షెల్టర్లు లేక నిలువ నీడ కరువై బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు ఎండ వేడిమి తట్టుకోలేక అల్లాడిపోతున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు బస్సు సెంటర్లు లేని బస్‌స్టాప్‌లను గుర్తించి ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు కోరుతున్నారు.

రోజు కూలీలు మండుతున్న ఎండలకు పనికి వెళ్తే ఎక్కడ ఏ అనారోగ్యాలకు గురి కావలసి వస్తుందోనని జంకుతున్నారు. రోజువారి కూలీలే కాకుండా రోడ్లపై పండ్లు, పూలు, కొబ్బరి బోండాలు, కూరగాయలు తదితర వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారస్తుల కష్టాలు కూడా వర్ణనాతీతం. ఒకవైపు పెట్టుబడులు పెట్టి తెచ్చిన సరుకులను ఎండలకు కాపాడుకో లేక మరోవైపు నిప్పుల కొలిమి పక్కన ఉన్నట్టుగా ఎండలకు కూర్చుని కొనుగోలుదారుల కోసం వేచి చూస్తూ వ్యాపారం చేయలేక తలకు మించిన భారంగా మారిందంటూ పలువురు వాపోతున్నారు. కొనుగోలుదారులు లేక ఒకవైపు వ్యాపారం కొనసాగక, మరోవైపు తెచ్చిన సరుకులు పాడవుతున్నడంతో నష్టాలను చవి చూడాల్సి వస్తుందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





మనుషుల పరిస్థితి ఇలా ఉంటే.. మూగజీవాలు అయినా పక్షులు, జంతువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని పలువురు వాపోయారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ అవకాశం ఉన్న చోట్లలో వాటికి కూడా ఎంతో కొంత నీటి వనరులను కల్పించి వాటిని కాపాడుకుంటే బాగుంటుందంటూ పక్షులు, జంతువుల ప్రేమికులు కోరుకుంటున్నారు.



ఏదేమైనా మండుతున్న ఎండలకు అత్యవసర పని ఉంటే తప్ప బయటకి రావొద్దని.. ఒక వేళ వచ్చినా తగిన జాగ్రత్తలు తీసుకొని ఎండల నుండి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యాధికారులు సూచిస్తున్నారు.



చైతన్యపురిలో బీజేపీ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - చైతన్య పురి

చైతన్యపురి డివిజన్ భవానినగర్ ప్రాంతంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్ యాదవ్ , జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు రుద్రారపు శంకర్, రాంమోహన్, శ్రీకాంత్ రెడ్డి, దీపక్ రెడ్డి, యశోద, జానకి, భార్గవ్, చిన్నా, నవీన్ యాదవ్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అమలుకు నోచుకోని హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ - చైతన్యపురి

అమలుకు నోచుకోని అబద్ధాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం మళ్లీ అబద్దాల హామీలతో ప్రజల ముందుకు వచ్చి మాయమాటలు చెబుతుందని మహేశ్వర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శుక్రవారం సరూర్నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేసే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆకుల అరవింద్, సీనియర్ నాయకులు అంకిరెడ్డి, అశోక్, ఋషి, సుధామ, ఇస్మాయిల్, జహీర్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ వర్ధంతి



నవతెలంగాణ సంతోష్ నగర్

భారత మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ వర్ధంతి వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మలక్‌పేట్ నియోజకవర్గం స్థానిక నాయకులు డివిజన్ పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాఫర్ ఇక్బాల్, రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురంలో
గడప గడపకూ బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ సిరినగర్, వాస్తు కాలనీలలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా ఇంటింటీ ప్రచారాన్ని మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రచారంలో నాయకులు నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాజీద్, గొడుగు శ్రీనివాస్, శేఖర్, కొంద్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, రహీం, మమ్ము, బాలు, జగన్ జాహెద్, మహేందర్ కుమార్, కృష్ణా, పటేల్, శబరి, హైమ, రేవతి, కల్పన పాల్గొన్నారు.

ఎన్నికల డ్యూటీలో ఉన్న సిబ్బందికి
ముందుగా ఓటు వేసే అవకాశం

నవతెలంగాణ - ఎల్బీనగర్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 049-ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ 07-మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఎలక్షన్ విధులలో పాల్గొంటున్న ఉద్యోగులకు, పోలీస్ సిబంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో ఓటును వేసే అవకాశం కలిపించారని ఎల్బీనగర్ అసిస్టెంట్ రిటర్నింగ్ తెలిపారు. సరూర్ నగర్ లోని ఇండోర్ స్టేడియంలో మే 03 నుండి 08 వరకు ఓటర్ తమ ఓటును వేయవచ్చు అని చెప్పారు. ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని కోరారు.

సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ సాయిబాబా ఆలయం వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటప్ప మాట్లాడుతూ సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఆదేశం మేరకు సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్టు తెలిపారు. ఈ డ్రైవ్లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులు కలిగిస్తున్న లోడ్ బండ్లు, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలను విధించినట్టు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను సష్టిస్తున్నారని, అదే విధంగా పండ్ల బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందుల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. టు వీలర్..100, త్రీ వీలర్..30, ఫోర్ వీలర్..50 చలాన్లు విధించినట్టు పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్లయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) కింద రూ. 2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాతనగర అభివృద్ధే మజ్లిస్ లక్ష్యం




- ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ

నవతెలంగాణ - సంతోష్ నగర్

పాత నగర అభివృద్ధే మజ్లిస్ పార్టీ లక్ష్యమని, మళ్లీ గెలిపిస్తే కొత్త నగరంగా మారుస్తానని మజ్లిస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. సైదాబాద్, అక్బర్ బాగ్ డివిజన్ల పరిధిలోని జయ నగర్, ఫర్హాకాలనీ, ప్రెస్ కాలనీ, రోజ్ ల్యాండ్ కాలనీ, ఎల్ఐసిహెచ్ కాలనీ, సపోటాబాగ్, మామిడిరామయ్య నగర్, అక్బర్బాగ్, పల్టన్, దయానంద్ నగర్, ఆనంద్ నగర్ తో పాటు అనేక కాలనీల్లో ఇంటింటీ ప్రచారాన్ని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్లిస్ పార్టీ పాతబస్తీ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పాతబస్తీని కొత్త నగరంగా తీర్చిదిద్దడానికి తాము కృషి చేస్తున్నామన్నారు. అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మజ్లిస్ పార్టీ పతంగి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మలకపేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, వివిధ డివిజన్లకు చెందిన మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఎంత ఎదిగినా తల్లిదండ్రులకు తమ పిల్లలు చిన్నవారిగానే కనిపిస్తారు. అయితే పెండ్లి చేసిన తర్వాత కూడా వాళ్ళకేం తెలియదు అనుకుంటారు చాలా మంది. అన్ని విషయాల్లో తామే కల్పించుకుని సరిదిద్దాలనుకుంటారు. దాంతో ఆ జంటల మధ్య అనేక సమస్యలు వస్తున్నాయి. పెద్దల జోక్యానికి తోడు నేటి జంటల్లో 'నేను గొప్పంటే నేను గొప్పా' అనే భావన కూడా బాగా పెరిగిపోయింది. కుటుంబం అంటే సర్దుకుపోవడం అనే విషయమే మర్చిపోయారు. వీటన్నింటి ఫలితంగా యువ జంటలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. అలాంటి ఓ సమస్యే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...

పెద్దల జోక్యం తగ్గాల్సిందే..



ముజఫర్ తన ముప్పై ఏండ్ల కూతురు రిజ్వానాని వెంటబెట్టుకుని ఐద్వా ఆఫీస్‌కు వచ్చి 'మేడమ్ తను నా కూతురు. కరోనా కంటే ముందు పెండ్లి చేశాము. అబ్బాయి పేరు షరీఫ్. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, మంచి జీతం. తెలిసిన వారు మంచి అబ్బాయి అంటే మంచి ఉద్యోగం ఉంది కదా అని పెండ్లి చేశాము. మా అమ్మాయి గవర్నమెంట్ ఆఫీసులో కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తుంది. పెండ్లికి ముందే తను ఉద్యోగం చేస్తున్న విషయం అతనికి తెలుసు. 'పెండ్లి తర్వాత చేసినా మాకెలాంటి అభ్యంతరం లేదూ' అన్నారు. కానీ ఇప్పుడు ఉద్యోగం మానేయమంటున్నాడు. ఇల్లు పట్టించుకోడు. తనకు వచ్చిన జీతం ఏం చేస్తున్నాడో తెలియదు. పెండ్లి అయినప్పటి నుండి వాళ్ళ ఖర్చులన్నీ నేనే చూసుకుంటున్నాను. బాగా పిసినారి. తన కొడుకు గురించి కూడా పట్టించుకోడు. ఏం చేయాలో అర్థం కాక మీ దగ్గరకు వచ్చాం' అంటూ బాధపడ్డాడు.

అంతా విని తండ్రిని బయటకు పంపించి రిజ్వానాతో మాట్లాడితే 'మేడమ్ అతను ఇంట్లో అస్సలు పట్టించుకోడు. బాబుకు నాలుగేండ్లు, స్కూల్లో చేర్పించాలంటే పట్టించుకోలేదు. మా నాన్ననే తీసుకెళ్ళి చేర్పించాడు. వాళ్ళ బంధువుల ఇంటికి నన్ను తీసుకెళ్ళడు. వాళ్ళ గురించి నాకు సరిగ్గా తెలియదు. వాళ్ళు ఉండే ఇల్లు మా ఆఫీసుకు చాలా దూరం. అందుకే నేను ఎక్కువగా మా అమ్మ వాళ్ళ దగ్గరే ఉండేదాన్ని. పెండ్లి తర్వాత వెంటనే ప్రెగ్నెన్సీ వచ్చింది. ఇక జర్నీలు చేయడం ఎందుకనీ ఆయనే నన్ను ఇక్కడ ఉండమన్నారు. వారానికి ఒకసారి వస్తుండేవాడు. బాబు పుట్టాడు.

దేనికైనా ఖర్చు పెట్టాలంటే వంద సార్లు ఆలోచిస్తాడు. బాబు కోసం ఖర్చు పెట్టినప్పుడు కూడా ఇదే ధోరణి. ఎప్పుడూ ఏదో ఒక గొడవ పెట్టుకుంటూ ఉంటాడు. మా నాన్న వాళ్ళకు ఇంకో ఇల్లు ఉంటే మేము కొన్ని రోజులు అందులో అద్దెకు ఉన్నాము. అక్కడకు వచ్చిన దగ్గర నుండి రోజూ ఇంటికి లేటుగా వచ్చేవాడు. బాబును మా అమ్మ దగ్గర వదిలిపెట్టి నేను ఆఫీస్‌కి వెళ్ళేదాన్ని. మళ్ళీ ఆయన వచ్చిన తర్వాత తీసుకెళ్ళేవాడు. ఒకరోజు మా ఇద్దరి మధ్య చిన్న గొడవ జరిగింది. ఆ రోజు అర్ధరాత్రి మా నాన్నను రమ్మంటూ ఫోన్లు చేశాడు. ఆయనకు గుండె ఆపరేషన్ జరిగి మందులు వేసుకొని పడుకుంటాడు. ఇప్పుడు ఆయన్ని ఇబ్బంది పెట్టడం ఎందుకని వద్దని గట్టిగా వాదించాను. నన్నూ బాబును కొట్టి వెళ్ళిపోయాడు. ఇప్పటికి ఆరు నెలలు అవుతుంది. మీరే ఆయన్ని పిలిచి మాట్లాడండి' అంటూ కన్నీళ్ళు పెట్టుకుంది.

మేము షరీఫ్‌ను పిలిపించి మాట్లాడితే 'మేడమ్ మా మధ్య సమస్యలకు కారణం వాళ్ళ నాన్న. ప్రతి విషయంలో కల్పించుకుంటాడు. రిజ్వానా వాళ్ళ నాన్న ఏం చెప్తే అదే వింటుంది. ఏదైనా గట్టిగా అంటే చచ్చిపోతానని తల గోడకేసి కొట్టుకుంటది, చాకుతో కోసుకోబోతది. అందుకే నేను వెంటనే వాళ్ళ నాన్నకు ఫోన్ చేస్తాను. ఒక రోజు నేను తిన్న ప్లేటు కడగలేదు. మేము వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంట్లో అద్దెకు ఉన్నప్పుడు 40 కిలో మీటర్లు జర్నీ చేయాల్సి వచ్చేది. బాగా అలసిపోయేవాడిని. దాంతో తర్వాత రోజు కడుగుతా అంటే నా మాట వినకుండా ఇప్పుడు కడగాల్సిందే అని షింక్ వైపు నన్ను తోసింది. నాకు కోపం వచ్చి ఒక దెబ్బ వేశాను. ఇలా ఎప్పుడూ ఏదో ఒక గొడవ జరుగుతూనే ఉంటుంది. ఇక మా వాళ్ళ ఇంటికి అంటారా పెండ్లి తర్వాత కరోనా వచ్చింది. బాబు చిన్నవాడు, ఆ సమయంలో బయట తిరిగితే ఎలా అందుకే తీసుకెళ్ళలేదు. ఇప్పుడు తీసుకెళ్ళడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

> 'అంతా మీ ఇష్టం మేడమ్. మీరు ఎలా చెప్తే అలా చేస్తాం. తను సంతోషంగా ఉంటే మాకు చాలు' అన్నాడు. షరీఫ్ మాట్లాడుతూ 'తనకు నచ్చినట్టే మా ఆఫీస్‌కు దగ్గరలో, బాబు స్కూల్‌కి ఇబ్బంది లేకుండా ఇల్లు చూసుకుంటాం. రిజ్వానాకు నచ్చితేనే అడ్వాన్స్ ఇచ్చి అందులోకి మారతాం. తను అడిగినట్టు ప్రతి నెలా ఖర్చుల కోసం డబ్బు ఇస్తాను. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటాను. కానీ వాళ్ళ నాన్నను మాత్రం మా విషయాల్లో కల్పించుకోవద్దని చెప్పండి' అన్నాడు.



> వాళ్ళ నాన్న కూడా 'మా అమ్మాయి జాబ్ మానేయదు. నా కూతురు ఉద్యోగం చేయాల్సిందే' అంటాడు. కూతురికి సర్ది చెప్పాల్సింది పోయి ఆయనే రెచ్చిగొట్టినట్టు మాట్లాడుతు న్నాడు' నాకు నా భార్యను, కొడుకుని తీసుకెళ్ళడానికి ఎలాంటి అభ్యంతర లేదు కానీ తను జాబ్ మానేసి ఇంట్లో బాబును మంచిగా చూసుకుంటే చాలు' అన్నాడు.

తను కూడా ఆఫీస్‌కి వెళ్ళి అలసిపోయి వస్తుంది. నేను ఇంట్లో పనులు చేయాలేనంటుంది. కనీసం మా ఇద్దరి మధ్య రిలేషన్ కూడా సరిగా లేదు. పైగా చిన్న పిల్లవాడు ఉన్నాడు చూసుకోవాలి కదా. అందుకే తనని జాబ్ మానేయమంటున్నాను. ఆమేమో 'నువ్వే మానేసెయ్, నిన్ను నేను పోషిస్తాను' అంటుంది. ఇది ఎంత వరకు సరైనది. వాళ్ళ నాన్న కూడా 'మా అమ్మాయి జాబ్ మానేయదు. నా కూతురు ఉద్యోగం చేయాల్సిందే' అంటాడు. కూతురికి సర్ది చెప్పాల్సింది పోయి ఆయనే రెచ్చిగొట్టినట్టు మాట్లాడుతున్నాడు' నాకు నా భార్యను, కొడుకుని తీసుకెళ్ళడానికి ఎలాంటి అభ్యంతరం లేదు కానీ తను జాబ్ మానేసి ఇంట్లో బాబును మంచిగా చూసుకుంటే చాలు' అన్నాడు.

ఇదే విషయం రిజ్వానాకు చెబితే 'జాబ్ మానేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ ఆయన నెల నెలా నా ఖర్చుల కోసం కొంత డబ్బు ఇవ్వాలి. అలాగే మేము ఉండబోయే ఇల్లు కూడా ఆయన ఆఫీస్‌కి దగ్గరలో తీసుకోవాలి. మా అమ్మ వాళ్ళకు కానీ, వాళ్ళ వాళ్ళకు కానీ దగ్గర్లో వద్దు' అంది.

'నీ భర్త నీ చేతికి డబ్బు ఇస్తాడు. ఇంట్లో కావల్సిన వన్నీ నువ్వు చూసుకోవాలి' అని చెప్పాము. దానికి ఆమె తండ్రి 'ఇప్పటి వరకు మా అమ్మాయి ఇంటి బాధ్యతలు ఏమీ చూడలేదు. తను చేయగలుగుతుందో లేదో' అన్నాడు. దానికి మేము 'పిల్లల్ని ఎప్పుడూ తక్కువ అంచనా వేయొద్దు. అందరూ అన్నీ పుట్టుకతో నేర్చుకోరు. అవసరాలే అన్నీ నేర్పిస్తాయి. అమెకు ఇప్పుడు 30 ఏండ్లు. ఇంకా చిన్న పిల్ల కాదు. తన కుటుంబాన్ని తాను చూసుకోగలదు. అవసరమైతే మేం తనకు సహకరిస్తాం. మీకు ఆరోగ్యం బాగోలేదు. అనవసరంగా ఆమె జీవితంలో కల్పించుకుని సమస్యలు తెచ్చుకోకండి. ఇప్పటి వరకు వాళ్ళ భారాలన్నీ మీరే మోశారు. ఇక వాళ్ళ బతుకు వాళ్ళను బతకనివ్వండి. మెల్లగా తనే అన్నీ చూసుకుంటుంది' అని చెప్పాము.

'అంతా మీ ఇష్టం మేడమ్. మీరు ఎలా చెప్తే అలా చేస్తాం. తను సంతోషంగా ఉంటే మాకు చాలు' అన్నాడు. షరీఫ్ మాట్లాడుతూ 'తనకు నచ్చినట్టే మా ఆఫీస్‌కు దగ్గరలో, బాబు స్కూల్‌కి ఇబ్బంది లేకుండా ఇల్లు చూసుకుంటాం. రిజ్వానాకు నచ్చితేనే అడ్వాన్స్ ఇచ్చి అందులోకి మారతాం. తను అడిగినట్టు ప్రతి నెలా ఖర్చుల కోసం డబ్బు ఇస్తాను. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటాను. కానీ వాళ్ళ నాన్నను మాత్రం మా విషయాల్లో కల్పించుకోవద్దని చెప్పండి' అన్నాడు.

'ఇకపై మీ విషయాల్లో ఆయన కల్పించుకోడు. కానీ రిజ్వానాకు ఏమైనా ఇబ్బంది వస్తే మాత్రం మేం ఊరుకోం. ఇప్పటి నుండి మీకు ఎలాంటి సమస్య వచ్చినా మాతో చెప్పుకోండి. కూర్చొని పరిష్కరించుకుదాం. ఇద్దరూ బాబును తీసుకొని వారం వారం సరదాగా బయటకు వెళ్ళి రండి, జీవితాన్ని సంతోషంగా గడపండి' అని చెప్పి పంపించాము.

- సలీమ

త్వరగా కుళ్లిపోతున్నాయా?



అరటి పండును పేదవాడి ఆపిల్‌గా పిలుస్తారు. తక్కువ ధరకు లభించే అరటితో కలిగే లాభాలు అలాంటివి మరి. అందుకే ప్రతి రోజూ కచ్చితంగా అరటి పండును తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. అరటి పండ్లలో అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇందులోని ఐరన్, ఫైబర్, ఆక్సీడెంట్స్ కిడ్నీలు, జీర్ణవ్యవస్థ, గుండె వంటి అవయవాలను కాపాడుతాయి.

ఇన్ని లాభాలున్న అరటి పండ్లతో వచ్చే సమస్య అవి త్వరగా కుళ్లి పోవడం. అయితే కొన్ని రకాల చిట్కాలు పాటించడం ద్వారా అవి ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

- అరటి పండ్లను వేలాడదీస్తే త్వరగా పాడవవు. ఇందుకోసం ఒక తాడుతో కట్టి గాలి సోకే ప్రాంతంలో వేలాడదీయాలి ఇలా చేయడం వల్ల అరటి పండ్లు ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి.
- ఇక అరటి పండ్లను ప్లాస్టిక్ ర్యాపింగ్‌లో చుట్టడం వల్ల కూడా ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి. గాలి తాకకుండా ఉండేలా కవర్‌తో అరటిపండ్లను కవర్ చేయాలి. ఇలా చేయడం వల్ల అరటి పండ్లు తాజాగా ఉంటాయి.
- మార్కెట్ నుంచి తెచ్చిన వెంటనే అరటి పండ్లకు వెనిగర్‌ను అప్లై చేయాలి. అనంతరం గాలి తగిలే ప్రదేశంలో ఉంచితే అరటి పండ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.
- ఇదిలా ఉంటే మీరు కొనుగోలు చేసిన అరటి పండ్లలో ఒక్క పండు కుళ్లిపోయినా దానిని తొలగించాలి. ఇందుకంటే బాగా మగ్గిన అరటిపండు నుంచి ఇథిలిన్ వాయువు వస్తుంది. ఇది పక్కనున్న అరటిపండ్లను కూడా కుళ్లిపోయేలా చేస్తుంది. ■

ఏమార్చిన 'కమలం'

(మొదటిపేజీ తరువాయి)

ఇండియా (సెయిల్) ఆధ్వర్యంలో రూ.36వేల కోట్లతో ఏర్పాటు చేస్తామన్న కేంద్రం ఈ పదేండ్లలో దాని ఊసే ఎత్తలేదు. దీని ద్వారా 30వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న హామీ ఉత్తిదే అయ్యింది. చివరకు రెండేండ్ల క్రితం కేంద్రమంత్రి ఈ ఫ్యాక్టరీతో ఎలాంటి ఉపయోగం లేదనే రీతిలో చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.

ముడిఖనిజం ఉన్నా నెరవేరని హామీ..

ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 56వేలకు పైగా హెక్టార్లలో ఖనిజ నిక్షేపాలున్నట్లు జియాలాజికల్ సర్వే అధికారులు గుర్తించారు. దేశంలో 11 శాతం ఖనిజ నిక్షేపాలు ఈ ప్రాంతాల్లోనే లభ్యమవుతున్నట్టు నివేదికలు ఇచ్చారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలు, ఖమ్మం జిల్లా కారేపల్లి, నేలకొండపల్లి, కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి, భద్రాచలం నియోజకవర్గంలో దాదాపు వంద కోట్ల టన్నుల ఇనుపఖనిజం ఉన్నట్లు అంచనా వేశారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు అవసరమైన బొగ్గు, డోలమైట్, ముడిఇనుము విద్యుత్, నీరు, రైలుమార్గం ఉన్నా సర్వేల పేరుతో కాలయాపనే చేస్తున్నారు.

గనుల ప్రయివేటీకరణతో ముప్పు..

బొగ్గు గనుల ప్రయివేటీకరణతో సింగరేణి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. మైన్స్ అండ్ మినరల్ డెవలప్‌మెంట్ రెగ్యులేషన్ యాక్టు 1957కు సవరణలు చేసి దేశవ్యాప్తంగా బొగ్గు బ్లాకులను టెండర్ల ద్వారా ప్రయివేట్‌పరం చేసే చర్యలు ప్రారంభించారు. గనుల ప్రయివేటీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ప్రతిఘటించినా తగిన సంఖ్యా బలం లేకపోవడంతో నాలుగు బొగ్గు బ్లాకులు ప్రయివేటు టెండర్లుగా మారాయి. సత్తుపల్లి బ్లాక్-3, కోయగూడెం బ్లాక్-3, కల్యాణఖని బ్లాక్ 6, శ్రావణపల్లి బగ్గుగనులను కేంద్రం టెండర్ల ప్రక్రియలో చేర్చింది. ఈ నేపథ్యంలో నూతన గనుల టెండర్లలో సింగరేణి సంస్థ కూడా ప్రయివేటుతో పోటీ పడాల్సి ఉంటుంది.

విశాఖ స్టీల్ ప్రయివేటీకరణతో 'మాధారం డోలమైట్' ప్రశ్నార్థకం

"భూమినిచ్చాడా.. పునాది తీశాడా.. అమ్మేటోడెవడురా మన ఉక్కునూ.. చెమట చిందించాడా..? కండ కరిగించాడా..? కోనేటోడెవడురా..? మన ప్లాంట్‌నూ.. ఉక్కునూ కాపాడి మరో పోరాటానికి అడుగుముందుకెయ్యరా...ఆంధ్రుడా! అమ్ముకునే హక్కు మోడీకెక్కడదని కక్షైరజెయ్యరా? ఆంధ్రుడా..!!" అంటూ.. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, మాధారంలోని డోలమైట్ గనుల ప్రాంతంలో వీఎస్పీ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 2021లో రోజుల తరబడి ఆందోళనలు కొనసాగాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మూలాధారమైన మాధారం డోలమైట్ కర్మాగారం కోసం 1989లో కారేపల్లి, గార్ల మండలాలకు చెందిన 227 మంది రైతులు 956.30 ఎకరాలను ఫ్యాక్టరీ కోసం ధారాదత్తం చేశారు. ప్రజల త్యాగంతో ఏర్పాటైన ఈ ఫ్యాక్టరీని యాజమాన్యం ప్రయివేటు చేతుల్లో పెట్టింది. గాయత్రి కన్‌స్ట్రక్షన్స్, కూవ్ కన్‌స్ట్రక్షన్స్, టెంపో, బజాజ్ ఎలక్ట్రికల్స్ వంటి సంస్థలకు కట్టబెట్టింది.

కార్మికుల భవితవ్యం ఆందోళనకరం

బొగ్గుగని కార్మికుల ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు, కోల్ ఇండియాలో అమలు చేస్తున్న విధంగా కార్మికుల ఆదాయ పన్ను యాజమాన్యాలు చెల్లించే విధానాన్ని సాధించలేకపోయారన్న ఆవేదన కార్మికుల్లో ఉంది. బీఎంఎఫ్‌టీ, కోల్‌బెల్ట్ డెవలప్‌మెంట్ స్పెషల్ ఫండ్ పేరుతో రూ.వేల కోట్లు వసూలు చేస్తున్నా కార్మికుల భవితవ్యాన్ని మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై కార్మికులు ఆవేదనతో ఉన్నారు. ఇలా ఇచ్చే హామీలకు చేసే పనులకు పొంతన లేకుండా బీజేపీ ఏ మార్చుతూనే ఉందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది.

చిరుత చిక్కింది

(మొదటిపేజీ తరువాయి)

వివరాల ప్రకారం.. ఏప్రిల్ 27వ తేదీన రాత్రి.. ఎయిర్‌పోర్టు పరిసర గ్రామం గొల్లపల్లి వద్ద చిరుత పులి ప్రహరీ గోడ దాటి ఎయిర్‌పోర్టులోకి ప్రవేశించింది. వెంటనే అలారం మోగడంతో విమానాశ్రయ సిబ్బంది సీసీ కెమెరాల్లో చూసి చిరుత ఫెన్సింగ్ దూకినట్టు గుర్తించారు. దాంతో విమానాశ్రయ అధికారులు అప్రమత్తమై ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. పులి జాడను గుర్తించి నల్ల చిరుత పులిగా అనుమానించిన అధికారులు ఆ దిశగా ఎయిర్‌పోర్టు ప్రదేశం, ప్రహరీ లోపల, బయట క్షుణ్ణంగా గాలింపు చేపట్టారు. అయితే ఎయిర్‌పోర్టులోకి ప్రవేశించిన పులిని బంధించడం కోసం నిరంతర నిఘాతో పాటు ఐదు చోట్ల ప్రత్యేక సీసీ కెమెరాలు, 25 ట్రాప్ కెమెరాలు పెట్టి వైల్డ్ చీఫ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు అధికారులతో పర్యవేక్షణ చేశారు. మేకలను తినడానికి వచ్చి బోనులో చిక్కుతాయనే ఆలోచనతో అధికారులు వాటినీ బోనులో ఉంచారు. గురువారం చిరుతపులి ఒక బోను దగ్గరకు వచ్చి వెళ్లిపోయింది. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. మళ్లీ శుక్రవారం మేక అరుపులు విన్న ఆ పులి బోను దగ్గరకు వచ్చి లోపలకు దూరింది. వెంటనే బోను తలుపులు మూసుకున్నాయి. పులి చిక్కిన విషయం గమనించిన అధికారులు అక్కడికి వెళ్లి పట్టుకున్నారు. చిరుతను నెహ్రూ జూ పార్క్‌కు తరలించి, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఒకరోజు పాటు పర్యవేక్షణలో ఉంచిన తర్వాత అడవిలో విడిచి పెడతామని అధికారులు తెలిపారు. ఆరు రోజులుగా చిరుతను బంధించడం కోసం శ్రమించిన రంగారెడ్డి జిల్లా డీఎఫ్ఓ సుధాకర్‌రెడ్డి, ఎఫ్‌డీఓ విజయనంద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

రాయ్‌బరేలి నుంచి రాహుల్ నామినేషన్

(మొదటిపేజీ తరువాయి)

నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు హస్తం పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రాన్ని వదిలేసి వారణాసికి ఎందుకు పారిపోయాడని ప్రశ్నించారు. 'రాహుల్ గాంధీ గురించి ప్రశ్నించే ముందు ఆయన (ప్రధాని మోడీ) తనకు తానుగా వారణాసికి ఎందుకు పారిపోయాడో అడగండి' అని మీడియా ప్రతినిధులకు ఖర్గే సూచించారు. యూపీలోని రాయ్‌బరేలి, అమేథి నియోజకవర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన అనంతరం పార్టీ నిర్ణయాన్ని ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ సమర్థించారు. రాయ్‌బరేలి నుంచి రాహుల్ గాంధీని బరిలోకి దింపడం బీజేపీ ఆ పార్టీ మద్దతుదారులకు షాక్‌కు గురిచేసిందని వ్యాఖ్యానించారు.రాయ్‌బరేలి నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తారనే వార్తలపై ఎంతో మందికి ఎన్నో అభిప్రాయాలున్నాయని, రాజకీయాల్లో, చెస్‌లో ఆయన ఎంతో అనుభవమున్న ఆటగాడనే విషయాన్ని మరవరాదని జైరాం రమేష్ అన్నారు. విస్తత చర్చ అనంతరం భారీ వ్యూహం, ఎత్తుగడల్లో భాగంగా పార్టీ నాయకత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఈ నిర్ణయం బీజేపీ సహా దాని మద్దతుదారులను వణికిస్తోందని జైరాం రమేష్ ట్వీట్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశిస్తూ అపర చాణుక్యుడిగా చెప్పుకునే బీజేపీ నేతకు ఇప్పుడెలా స్పందించాలో తెలియడం లేదన్నారు. రాయ్‌బరేలి చాలాకాలంగా ఇందిరా గాంధీ, సోనియా గాంధీల స్థానం మాత్రమే కాదని, ఇది వారసత్వం కాదని, ఇది బాధ్యత అని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబానికి అమేథి-రాయ్‌బరేలి మాత్రమే కాదని, ఉత్తరాది నుంచి దక్షిణాది వరకూ దేశమంతా కాంగ్రెస్‌కు పట్టుందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విఠల్ ఎన్నిక రద్దు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలన్న విఠల్ న్యాయవాది చేసిన వినతిని అంగీకరించిన కోర్టు....ఆ మేరకు ఉత్తర్వులనిచ్చింది. కాంగ్రెస్ నాయకుడు పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం సంచలన తీర్పు వెలువరించారు.ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా 2022లో విఠల్ ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అయితే, తన సంతకాన్ని ఫోర్జరీ చేయడ ద్వారా తన నామినేషన్ ను ఉపసంహరణ చేయించారంటూ రాజేశ్వర్‌రెడ్డి ఆ వెంటనే హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్ దాఖలు చేశారు. విఠల్ ఎన్నిక అక్రమమనీ, తానే ఎమ్మెల్సీగా ఎన్నికైనట్టు ప్రకటించాలని కోరారు. పిటిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేశారో లేదో తేల్చేందుకు హైకోర్టు ఆ పత్రాలను కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపింది. ఆ ల్యాబరేటరీ నివేదికలో రాజేశ్వర్‌రెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేశారని తేలింది. ఈ వ్యవహారంపై ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు గతంలోనే తీర్పును రిజర్వులో పెట్టింది. శుక్రవారం వెలువరించిన తీర్పులో దండె విఠల్ ఎమ్మెల్సీ ఎన్నిక రద్దుతోపాటు ఆయనకు రూ.50 వేలు జరిమానాను కూడా విధించింది.

నాలుగో విడతలో 1,717 మంది అభ్యర్థులు పోటీ

- మే 13న ఎన్నికలు
- ఏపీ, తెలంగాణతో సహా పది రాష్ట్రాల్లో 96 నియోజకవర్గాలకు పోలింగ్
- తెలంగాణలో 17 స్థానాలకు 525 మంది పోటీ
- ఏపీలో 25 స్థానాలకు 454 మంది

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నాలుగో విడతలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు 1,717 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. తెలంగాణ, ఏపీతో పాటు పది రాష్ట్రాల్లో 96 నియోజకవర్గాలకు ఈ నెల 13న పోలింగ్ జరగనుంది. కాగా తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు గాను 525 మంది పోటీలో ఉన్నారు. ఏపీలో 25 పార్లమెంట్ స్థానాలకు గాను 454 మంది పోటీలో నిలిచారు. బీహార్‌లో ఐదు పార్లమెంట్ స్థానాలకు 55 మంది, జమ్మూ కాశ్మీర్‌లో ఒక్క పార్లమెంట్ స్థానానికి 24 మంది, జార్ఖండ్‌లో నాలుగు పార్లమెంట్ స్థానాలకు 45 మంది, మధ్యప్రదేశ్‌లో ఎనిమిది స్థానాలకు 74 మంది, మహారాష్ట్రలో 11 పార్లమెంట్ స్థానాలకు 209 మంది, ఒరిస్సాలో నాలుగు పార్లమెంట్ స్థానాలకు 37 మంది, ఉత్తరప్రదేశ్‌లో 13 స్థానాలకు 130 మంది, పశ్చిమ బెంగాల్లో ఎనిమిది పార్లమెంట్ స్థానాలకు 75 మంది పోటీ చేస్తున్నారు.

పది రాష్ట్రాల్లో 96 నియోజకవర్గాలకు 4,264 నామినేషన్లు రాగా 1,717 ఆమోదం పొందాయి. తెలంగాణలో 17 స్థానాలకు 1,488 నామినేషన్లు దాఖలు కాగా, 525 నామినేషన్లు ఆమోదం పొందాయి. తెలంగాణలో మల్కాజిగిరి స్థానానికి అత్యధికంగా 177 నామినేషన్లు దాఖలయ్యాయి. నల్లగొండ, భువనగిరి స్థానాలకూ 114 నామినేషన్ల చొప్పున దాఖలు అయ్యాయి. ఏపీలో 25 స్థానాలకు 1,103 నామినేషన్లు దాఖలు కాగా, 454 నామినేషన్లు మాత్రమే ఆమోదం పొందాయి.

కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ పరిశీలిస్తాం

- 7న విచారణ జరుపుతాం
- సుప్రీంకోర్టు ధర్మాసనం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను పరిగణనలోకి తీసుకుంటామని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఈనెల 7న ఈ అంశంపై విచారణ జరుపుతామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు తెలిపింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ బెయిల్ అంశంపై సిద్ధంగా ఉండాలని ఈడీ న్యాయవాదికి సూచించింది. 'మేం బెయిల్ మంజూరు చేయవచ్చు లేదా మంజూరు చేయకపోవచ్చు. దీని గురించి ఇరు వర్గాలు ఆశ్చర్య పోనవసరం లేదు' అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం పేర్కొంది. అయితే బెయిల్ అంశంపై ఇరు వర్గాల వాదనలు వింటామని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరైతే ఆయనకు విధించే షరతులు, సీఎంగా ఆయన ఏదైనా ఫైళ్లపై సంతకం చేయాలా వద్దా అన్న అంశాలను పరిశీలించాలని ఈడీని సుప్రీంకోర్టు కోరింది.

మొదటి దశ పోలింగ్‌లో ఆరు శాతం ఓట్ల తేడా ఎందుకు ?

(మొదటిపేజీ తరువాయి)

రీతిలో ఆలస్యం జరిగిన తర్వాత, మొదటి దశ పోలింగ్‌లో నమోదైన ఓట్ల శాతానికి సంబంధించి తుది గణాంకాలు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయని, ఇది నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని, ఇక రెండో దశ పోలింగ్‌లో వివరాలపై ఇప్పటికే నాలుగు రోజుల ఆలస్యం జరిగిందని ఏచూరి ఆ లేఖలో పేర్కొన్నారు.

ఈ అనవసరమైన జాప్యానికి కారణమేంటో వివరిస్తూ ఎన్నికల కమిషన్ ఎలాంటి ప్రకటన చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. తొలిగా ప్రకటించిన గణాంకాలకు, తుది అంకెగా ఇసిఐ వెల్లడించిన దానికి మధ్య ఆరు శాతం ఓట్లు పెరిగాయని దీనికి కూడా సమాధానమే లేకుండా పోయిందన్నారు. తొలి, తుది గణాంకాలకు స్వల్పంగా వ్యత్యాసం వుండడం ఆమోదయోగ్యం కానీ ఆరు శాతం ఓట్లు అన్న ఈ తేడా చాలా అసాధారణంగా వుందని, కొంత అనుమానాలకు కూడా తావిస్తోందని ఏచూరి పేర్కొన్నారు. పైగా శాతాల సమాచారం వెల్లడించినప్పటికీ ఓటింగ్ గణాంకాలు (పోలైన ఓట్ల సంఖ్య) ను ఇంకా అందించలేదు.

ఈ ప్రక్రియకు సంబంధించి పారదర్శకత, విశ్వసనీయత ప్రయోజనాల దృష్ట్యా వీటిపై చెలరేగిన సందేహాలను ఎన్నికల కమిషన్ నివృత్తి చేయడం తప్పనిసరని ఏచూరి పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా, నియోజకవర్గాల వారీగా, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా తొలి, తుది ఓట్ల శాతాన్ని, అలాగే పోలైన ఓట్ల సంఖ్యను అందచేయాలి. అలాగే, ఏ కేటగిరీలో -ఇవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లు, విధుల్లో వున్న సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో - ఇంతలా ఓట్ల శాతం పెరిగిందో, ఎలా పెరిగిందో కూడా వివరణ ఇవ్వాల్సిన అవసరం వుందని ఏచూరి ఆ లేఖలో కోరారు.

నిబంధనలకు అదానీ కంపెనీల పాతర



న్యూఢిల్లీ : గౌతం అదానీ కంపెనీల కార్యకలాపాల్లో మరోసారి డొల్లతనం బయటపడింది. అదానీ కంపెనీలు లిస్టింగ్ నిబంధనలు ఉల్లంఘించడంతో వాటికి సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నోటీసులు జారీ చేసింది. పార్టీ లావాదేవీలలో ఉల్లంఘనలు, లిస్టింగ్ నిబంధనలు పాటించనందుకు ఆరు అదానీ గ్రూప్ సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇదే విషయాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీలలకు తమ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో అదానీ గ్రూపు సమాచారం ఇచ్చింది. నోటీసులు అందుకున్న వాటిలో అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సోల్యూషన్స్, అదానీ విల్మార్, అదానీ టోటల్ గ్యాస్ కంపెనీలున్నాయి. అదానీకి చెందిన కీలక కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్చి 31 తో ముగిసిన త్రైమాసికంలో రెండు షోకాజ్ నోటీసులను అందుకుంది. థర్డ్ పార్టీలతో కొన్ని లావాదేవీలు, పీర్ చెల్లుబాటుకు సంబంధించిన సంబంధిత పార్టీ లావాదేవీలకు సంబంధించిన లిస్టింగ్ ఒప్పందం, ఎల్ఓడీఆర్ నిబంధనలను పాటించడం లేదని అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు సెబీ నోటీసులిచ్చింది. 6,000కు పైగా సంబంధిత పార్టీ లావాదేవీలపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. అదానీ గ్రూపునపై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై సెబీ పలు పరిశీలనలు, దర్యాప్తు చేసింది. అనంతరం ఈ నోటీసులు జారీ చేయడం విశేషం. కరేబియన్, మారిషస్, యూఏఈ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను కలిగి ఉందని హిండెన్‌బర్గ్ తన రిపోర్ట్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే. "వీటి ద్వారానే అవినీతి, అక్రమ నగదు బదలాయింపులకు పాల్పడుతోంది. అదానీ గ్రూప్ ఆర్థిక ఫలితాలను పరిశీలించినప్పుడు ఏడు కీలక నమోదిత కంపెనీల షేర్ల విలువలు ఆకాశాన్నంటాయి. వీటిని తనఖా పెట్టి ఆయా కంపెనీలపై భారీ అప్పులు చేశారు. అదానీ కంపెనీలు అనేక ఆర్థిక మోసాలకు పాల్పడ్డాయి." " అని హిండెన్‌బర్గ్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. వీటిపై సెబీ విచారణలో పలు వాస్తవాలు బయటపడ్డాయని తెలుస్తోంది. సెబీ పరిశోధనలు అదానీ కంపెనీల భవిష్యత్ ఆర్థిక నివేదికలపై ప్రభావం చూపవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఐదు నామినేషన్లు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక స్థానానికి శుక్రవారం ఐదుగురు అభ్యర్థులు 7 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న 2 సెట్ల నామినేషన్ వేశారు. ఆయన వెంట మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా మాధవ పెద్ది వెంకట్ రెడ్డి ఒక సెట్, చాలిక చంద్రశేఖర్ 2 సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. అలియన్స్ డెమోక్రటిక్ రీఫార్మ్ పార్టీ అభ్యర్థిగా ఈడ శేషగిరిరావు ఒక సెట్, తెలంగాణ సకలజనుల పార్టీ అభ్యర్థిగా నందిపాటి జానయ్య ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను నల్లగొండ కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్.మహేందర్ జీకి అందజేశారు.

వెనుకబాటు ఆధారంగా రిజర్వేషన్లుండాలి

భువనగిరిలో జహంగీర్‌ను గెలిపిస్తే ప్రజల గొంతుకవుతాడు :సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు

బీజేపీకి అవకాశమివ్వొద్దు

నవతెలంగాణ-చౌటుప్పల్

మోడీ ప్రచార పర్యటనల్లో మోసపూరితమైన మాటలు చెబుతున్నారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు అవకాశం ఇవ్వొద్దని కోరారు. ఈ ప్రాంతంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.

దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా తమ ప్రచారం ప్రజల్లో అవసరమైన చైతన్యాన్ని పెంచుతుందన్నారు. సీపీఐ(ఎం) పోటీలో లేకుంటే బీజేపీ వ్యతిరేక క్యాంపెయిన్‌కు గొంతు లేకుండా పోతుందన్నారు. బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. పోరాట చరిత్ర ఉండి లౌకిక శక్తులు బలంగా ఉన్న రాష్ట్రంలో బీజేపీని అడ్డుకుంటామన్నారు. దేశంలో బీజేపీ పీడను వదిలించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. మత ప్రాతిపదికన కాకుండా వెనుకబాటుతనం ఆధారంగా అన్ని మతాల్లోని వారికి రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. దీనిని బీజేపీ వక్రీకరించి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నట్టు మాయమాటలు చెబుతోందన్నారు. మతాల మధ్య మోడీ విభజన సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పోతాయన్న భయాందోళన సృష్టించి ఓట్లు పొందాలని చూస్తున్నారని విమర్శించారు. బీజేపీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. మోడీ ఇప్పటి వరకు బీసీ కులగణన చేపట్టలేదన్నారు. బీజేపీ రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. బడుగు, బలహీనవర్గాలు చైతన్యమై బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

రైతులకు గిట్టుబాటు ధర కావాలన్నా కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరగాలన్నా పార్లమెంట్‌లో సీపీఐ(ఎం) సభ్యులు ఉండాలని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం, విద్యా చట్టం, సమాచార హక్కు చట్టంతోపాటు అనేక చట్టాలు సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగానే వచ్చాయని గుర్తు చేశారు. భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ. జహంగీర్‌ను గెలిపిస్తే.. పార్లమెంట్‌లో ప్రజల గొంతుకగా పాలకులను నిలదీసి మన హక్కులను సాధించుకోవచ్చని అన్నారు.

ఈ ప్రాంతానిది పోరాటాల చరిత్ర : చెరుపల్లి

ఈ ప్రాంతం పోరాటాల చరిత్ర కలిగి ఉందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలుండగా భువనగిరిలో సీపీఐ(ఎం) పోటీ చేస్తోందన్నారు. భువనగిరి పార్లమెంట్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాలాసార్లు కమ్యూనిస్టులు గెలిచిన చరిత్ర ఉందన్నారు. కమ్యూనిస్టులకు పట్టు కలిగిన ప్రాంతమన్నారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి పేదలకు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. నైజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది కమ్యూనిస్టులేనన్నారు. ఎర్రజెండా లేని గ్రామాలు లేవని, ఎర్రజెండా తెలియని ప్రజలు లేరని అన్నారు. భువనగిరిలో పోటీచేసే అవకాశవాద పార్టీల అభ్యర్థులు ముగ్గురూ డబ్బు సంచులు తీసుకొని వస్తున్నారే తప్ప ప్రజలకు సేవ చేసే వారు కాదన్నారు. జహంగీర్‌కు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందన్నారు. నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, నాయకులు గంగదేవి సైదులు, బూర్గు కష్టారెడ్డి, ఎండీ.పాషా, గడ్డం వెంకటేశం, నందిపాటి మనోహర్, కీసరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.



సిద్దిపేట పుణ్యాన రేవంత్ సీఎం అయ్యాడు..

- వంద రోజుల్లో చెప్పినవి చేస్తే సన్మానం చేస్తా
- రాజీనామా ఆమోదించుకొని తీరుతా:ఎమ్మెల్యే హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడంటే అది సిద్దిపేట పుణ్యమే అని, తెలంగాణ తెచ్చింది సిద్దిపేట అని, తెలంగాణ లేకుంటే రేవంత్‌రెడ్డి చంద్రబాబు మోచేతి నీళ్లు తాగేవాడని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే.. తాను రాజీనామా ఆమోదించుకొని, రేవంత్‌కు సన్మానం చేస్తానని అన్నారు. సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమైనవని, ఆయన ఎప్పుడూ నిజాలు మాట్లాడడని ఆరోపించారు. సిద్దిపేట అభివృద్ధిని కండ్లు ఉండి చూడలేక పోతున్నారని అన్నారు. సిద్దిపేట పేరు లేకుండా అవార్డులు లేవని తెలిపారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15న సిద్దిపేటకి వస్తానని చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నానని, తన సవాల్‌నూ రేవంత్‌రెడ్డి స్వీకరిస్తలేరని అన్నారు. సిద్దిపేట ప్రజలకు అభివృద్ధి జరుగుతుందంటే అంతకంటే తన పదవి ముఖ్యం కాదన్నారు. రేవంత్‌రెడ్డి రాజీనామాకు సిద్ధమా.. లేకుంటే కొడంగల్ చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తావా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు ఒకటేనని అని, పదేండ్లలో బీజేపీ ఏమి చేసిందో చెప్పకుండానే ఓట్లు అడుగుతున్నదని, కాంగ్రెస్ 5 నెలల్లో ఏమి చేసిందో చెప్పకుండానే ఓట్లు అడుగుతున్నాదని అన్నారు. రిజర్వేషన్లు పోతాయని రేవంత్‌రెడ్డి, హిందువుల ఆస్తులు పోతాయని మోడీ అంటున్నారని, కేసీఆర్ ఉండగా ఇవి జరుగుతాయా అని అన్నారు.

సంపదంతా అదానీ, అంబానీలకే దోచిపెడుతున్న మోడీ

- ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నాలుగు ముక్కలు
- ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి
- జీఓ 46తో నిరుద్యోగులకు అన్యాయం..: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

మోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా అదానీ, అంబానీలకే దోచిపెడుతోందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ సందర్భంగా శుక్రవారం నల్లగొండ ఏచూరి గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉండి చేసిందేమీ లేదని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత కేసీఆర్, కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నాలుగు ముక్కలవుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదన్నారు. తీన్మార్ మల్లన్న తనకున్న ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేయడం మామూలు విషయం కాదన్నారు. ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను లక్ష మెజార్టీ మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు. జీవో 46తో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఈ జీవోపై కమిటీ వేసి రద్దు చేస్తామని స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా ఒక్క అవకాశం ఇస్తే రాజకీయాలలో సమూల మార్పులు తీసుకొస్తానని చెప్పారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో, అవినీతి సొమ్ముతో గెలుపొందారని ఆరోపించారు. గ్రాడ్యుయేట్లంతా ఈ ఎన్నికలలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తన కుటుంబానికి ఉన్న కోటి 50 లక్షల రూపాయల ఆస్తిని ప్రభుత్వానికి రాసిస్తున్నట్టు ప్రకటించారు. డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల సారథిని గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

ప్రజా ఉద్యమాల సారథి సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వలిగొండ మండలంలో గ్రామగ్రామానా ప్రచారం చేశారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన సభలో జూలకంటి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మూసీ నది ప్రక్షాళన, పునాదిగాని కాలువ, కార్మిక, కర్షకుల, రైతుల సమస్యల పరిష్కారం కోసం జహంగీర్ పనిచేసినట్టు తెలిపారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమస్యలపై జహంగీర్‌కు పూర్తి అవగాహన ఉందన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులకు కనీస అవగాహన కూడా లేదన్నారు. 30 ఏండ్లుగా ప్రజా ఉద్యమాల్లో ఉన్న జహంగీర్‌కు ఓట్లేసి గెలిపించాలని కోరారు.దేశంలో రెండు పర్యాయాలు బీజేపీ ప్రభుత్వం ఉన్నా అభివృద్ధి మరిచిందన్నారు. మూడోసారి మతం కులం పేరుతో ఓట్లు అడగడానికి వస్తోందని, వ్యవస్థని నాశనం చేసి రాజ్యాంగానికి రద్దు చేయడానికి రిజర్వేషన్లు ఎత్తివేయడానికి ప్రయత్నిస్తోందని అన్నారు. అదానీ, అంబానీ, ఆర్ఎస్ఎస్ బీజేపీ ప్రభుత్వానికి ట్రిబుల్‌ఆర్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అవినీతిలో కూరుకుపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్, దళితబంధు, బీసీబందు అనేక రకాలుగా ప్రజలకు ఆశ చూపి మోసం చేసిందని విమర్శించారు. ఈ క్రమంలో ఆ పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి ప్రజానాయకుడు జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో 15 ఏండ్లు ముగ్గురు ఎంపీలుగా పనిచేసి చేసినా అభివృద్ధి ఏమీ చేయలేదన్నారు. వారు కేవలం వ్యక్తిగత ఆస్తులు కాపాడుకోవడానికి, ఇంకా సంపాదించడానికే ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. వారికి ప్రజా సమస్యల మీద కనీస అవగాహన కూడా లేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలే ఊపిరిగా.. నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సుత్తీకొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, తీగల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, గట్టుపల్లి అనురాధ, కొండమడుగు నరసింహ, నాయకులు కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, మాటూరి బాలరాజు పాల్గొన్నారు.



నవచిత్రం

సరికొత్త కాన్సెప్ట్‌తో సర్పంచ్



జ్ఞాన ఆర్ట్స్ వారి ప్రేక్షక ఫిలిమ్స్ బ్యానర్ పై జట్టి రవికుమార్ ఎం.ఎ. దర్శకుడిగా వ్యవహరిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'సర్పంచ్'. ఈ చిత్ర ప్రారంభోత్సవ వేడుకలు ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయినపల్లి హనుమంతరావు (జాతీయ స్వాతంత్ర సమరయోధుల కుటుంబాల జాతీయ అధ్యక్షుడు), సీతారామస్వామి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ పెండ్యాల సత్యనారాయణ, హైకోర్టు అడ్వకేట్ కుడికాల ఆంజనేయులు, బి. రమేష్, అంజనీ, జట్టి రజిత, అక్షర జ్ఞాన, అనోగ్న, జ్ఞాన సిద్ధార్థ, అంబేద్కర్ శాస్త్రి, బంటు ప్రవీణ్, పోతరాజు, ప్రశాంత్, సంపత్, బంటు ఆశ్రిత, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాత, దర్శకుడు జట్టి రవికుమార్ మాట్లాడుతూ, 'మనిషిని ముందుండి నడిపించేది జ్ఞానం అందుకని జ్ఞాన ఆర్ట్స్ అని, అదే విధంగా సినిమా సక్సెస్‌కి కారణం ప్రేక్షకుడు కాబట్టి జ్ఞాన ఆర్ట్స్ వారి ప్రేక్షక ఫిలింస్ అని పెట్టాం. ఈ సినిమాని జూన్ 20న మొదలు పెట్టి 2025కి పూర్తి చేస్తాం. ప్రేక్షకులందరికీ ఆదరణ, సపోర్ట్ మాపై, ఈ సినిమాపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించేలా ఉంటుంది' అని తెలిపారు.

బోయినపల్లి హనుమంతరావు, 'ప్రేక్షక ఫిలిమ్స్ బ్యానర్ ద్వారా వస్తున్న ఈ సినిమా మంచి విజయం సాధించాలని, ఈ బ్యానర్ ద్వారా ఇంకా మంచి సినిమాలు రావాలని ఆశిస్తున్నాను' అని చెప్పారు.



అందరూ మాట్లాడుకునే సినిమా

సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సినిమాను ఈనెల 10న విడుదల చేస్తున్నాయి. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరైన డైరెక్టర్స్ ఎస్.ఎస్.రాజమౌళి, కొరటాల శివ, అనీల్ రావిపూడి, గోపీచంద్ మలినేని 'కృష్ణమ్మ' ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.

దర్శకుడు వి.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ, 'కథలో ఓ నిజాయతీ ఉంది. ఈనెల 10 తర్వాత సినిమా చూస్తే టైటిల్ ఏంటో అర్థమవుతుంది' అని అన్నారు. "కృష్ణమ్మ' సినిమా గురించి అందరం మాట్లాడుకునేలా ఉంటుంది' అని హీరో సత్యదేవ్ అన్నారు.

చిత్ర సమర్పకుడు కొరటాల శివ మాట్లాడుతూ, 'రాజమౌళికి స్పెషల్ థ్యాంక్స్. 'కృష్ణమ్మ' సినిమా కథ వినమని నిర్మాత కృష్ణ చెప్పగానే డైరెక్టర్ గోపాలకృష్ణ వచ్చి కథ చెప్పాడు. వినగానే ఈ సినిమాలో నేను భాగం అవుతానని చెప్పాను. అలా నేను ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాను. డైరెక్టర్ గోపాలకృష్ణ కథని చక్కగా రాసుకున్నాడు. చిత్రీకరణ పూర్తి చేసి, తనే సినిమా చూపించాడు' అని తెలిపారు.

డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ, 'ఈ మూవీతో సమర్పకుడిగా మారుతున్న కొరటాల శివగారికి మనస్ఫూర్తిగా అభినందనలు. ఆయన ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్నారంటే అందరికీ స్పెషల్ ఎట్రాక్షన్ ఉంటుంది. శివకి ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ గోపాలకృష్ణ టీజర్, ట్రైలర్లలో తక్కువ షాట్స్‌లోనే చాలా ఎట్రాక్టివ్‌గా, సినిమాను థియేటర్స్ చూడాలనిపించేలా చేశాడు. సత్యదేవ్ నటనలో ఏ ఎమోషన్‌ను అయినా పలకించగలడు' అని అన్నారు.

మత రాజకీయాలకు ప్రతిబింబం

రాజ్ భీమ్ రెడ్డి, జరా ఖాన్ హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా 'ది ఇండియన్ స్టోరి'. చమ్మక్ చంద్ర, ముక్తార్, రామరాజు, సమీర్, సి.వి.ఎల్ నరసింహారావు, అనంత్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ది భీమ్ రెడ్డి క్రియేషన్స్ బ్యానర్ పై రాజ్ భీమ్ రెడ్డి నిర్మించారు. మన సమాజంలో మత సామరస్యం ఉండాలనే మంచి సందేశంతో అన్ని కమర్షియల్ అంశాలు కలిపి ఈ సినిమాను రూపొందించారు దర్శకుడు ఆర్ రాజశేఖర్ రెడ్డి. నేడు (శుక్రవారం) ఈ సినిమా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రామా నాయుడు స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ మెంబర్స్‌కు మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఆర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, 'అన్ని మతాలూ సమానమే. మనుషులంతా ఒక్కటే అనే మంచి కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాం. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థంతో మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. ఈ విషయాన్ని మా మూవీలో చర్చించాం. దీంతో మేము చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మా టీమ్‌కు హెచ్చరికలు చేశారు. మాపై కేసులు పెట్టారు. దాడులు చేసేందుకు ప్రయత్నించారు. అయినా మేము భయపడకుండా సినిమాను రిలీజ్‌కు తీసుకొస్తున్నాం' అని అన్నారు.

నిర్మాత, హీరో రాజ్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ, 'ఈ సినిమాని మేము నిర్మించడం వెనక ఎలాంటి రాజకీయ శక్తులు లేవు. ఒక మంచి సందేశాత్మక సినిమా కమర్షియల్ అంశాలతో రూపొందించే ప్రయత్నం చేశాం. తెలుగు సినిమాల సెన్సార్‌కు తెలుగు తెలిసిన అధికారులే ఉండాలి. అప్పుడే మన సినిమాల్లోని భావోద్వేగాలను సరిగ్గా అర్థం చేసుకోగలరు' అని తెలిపారు.



జరా ఖాన్, రాజ్ భీమ్ రెడ్డి

20 నుంచి ఆన్‌లైన్‌లో టెట్ రాతపరీక్షలు

- జూన్ 2 వరకు నిర్వహణ
- 2,86,386 మంది అభ్యర్థుల దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్నాయి.

ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి శుక్రవారం రాతపరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. జూన్ రెండో తేదీ వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 20, 21,22,24, 28, 29 తేదీల్లో పేపర్-2, ఈనెల 30, 31, వచ్చేనెల ఒకటి, రెండో తేదీన పేపర్-1 రాతపరీక్షలు జరుగుతాయని వివరించారు. వచ్చేనెల ఒకటో తేదీన పేపర్-2 మ్యాథ్స్, సైన్స్ అభ్యర్థులకు మైనర్ మీడియంలో రాతపరీక్ష ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టెట్‌కు 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,428 మంది ఉన్నారు. ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, వచ్చేనెల నాలుగో తేదీన సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈనెల 27న, వచ్చేనెల మూడో తేదీన రాతపరీక్షల తేదీలను సవరించారు.

టెట్ రాతపరీక్షల షెడ్యూల్

పేపర్	సబ్జెక్టు	మీడియం	తేదీ
1. పేపర్-2	మ్యాథ్స్, సైన్స్	ఈఎం/టీఎం	మే 20న
2. పేపర్-2	మ్యాథ్స్,సైన్స్	ఈఎం/టీఎం	〃
3. పేపర్-2	మ్యాథ్స్, సైన్స్	ఈఎం/టీఎం	మే 21న
4. పేపర్-2	మ్యాథ్స్, సైన్స్	ఈఎం/టీఎం	〃
5. పేపర్-2	మ్యాథ్స్, సైన్స్	. ఈఎం/టీఎం	మే 22న
6. పేపర్-2	మ్యాథ్స్, సైన్స్	ఈఎం/టీఎం	〃
7. పేపర్-2	సోషల్ స్టడీస్	మైనర్	మే 24న
8. పేపర్-2	సోషల్ స్టడీస్	ఈఎం/టీఎం	〃
9. పేపర్-2	సోషల్ స్టడీస్	ఈఎం/టీఎం	మే 28న
10. పేపర్-2	సోషల్ స్టడీస్	ఈఎం/టీఎం	〃
11. పేపర్-2	సోషల్ స్టడీస్	ఈఎం/టీఎం	మే29న
12. పేపర్-2	సోషల్ స్టడీస్	ఈఎం/టీఎం	〃
13. పేపర్-1	--	ఈఎం/టీఎం	మే30న
14. పేపర్-1	--	ఈఎం/టీఎం	〃
15. పేపర్-1	--	ఈఎం/టీఎం	మే31న
16. పేపర్-1	--	ఈఎం/టీఎం	〃
17. పేపర్-2	మ్యాథ్స్, సైన్స్	మైనర్	జూన్1న
18. పేపర్-1	--	మైనర్	〃
19. పేపర్-1	--	ఈఎం/టీఎం	జూన్2న
20. పేపర్-1	--	ఈఎం/టీఎం	〃

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



క్రికెట్ బెట్టింగ్.. నలుగురి అరెస్ట్

- రూ.20 లక్షలు స్వాధీనం
- రూ.3,85,000 బ్యాంక్‌లో ఫ్రీజ్
- పరారీలో నలుగురు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 8 మంది ముఠాలోని నలుగురిని హైదరాబాద్ ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి బ్యాంక్ అకౌంట్లు, ఐదు సెల్‌ఫోన్లతోపాటు రూ.20లక్షలు స్వాధీం చేసుకున్నారు. మరో రూ.3,85,000ను బ్యాంక్‌లో ఫ్రీజ్ చేశారు. శుక్రవారం రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపిన వివరాల ప్రకారం..

హస్తినాపురానికి చెందిన వ్యాపారి టి.కార్తీక్ రెడ్డి, కర్మాన్‌ఘాట్‌కు చెందిన వ్యాపారి కె.అభిషేక్ రెడ్డి, పి.యాదగిరి, ఎం.రాజవర్ధన్ రెడ్డితోపాటు మరో నలుగురు కలిసి సులువుగా డబ్బులు సంపాదించాలని ఐపీఎల్ మ్యాచ్‌లపై దృష్టి సారించారు. పోలీసులకు చిక్కకుండా హస్తినాపురంలో స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ పెడుతున్నారు. గురువారం ఉప్పల్ స్టేడియంలో ఎస్‌ఆర్‌హెచ్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌పై బెట్టింగ్ కాశారు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు ఎల్బీనగర్ పోలీసులతో కలిసి హస్తినాపురంలో ప్రత్యేక నిఘా వేశారు. డీసీపీలు మురళీధర్, ప్రవీన్‌కుమార్ ఆదేశాలతో దాడులు చేసి నలుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న ప్రవీణ్, చైతన్య, మనోజ్, సందీప్‌రెడ్డి కోసం గాలిస్తున్నామని సీపీ తెలిపారు.

తెలంగాణకు

రైల్వే నిధులపై చర్చకు సిద్ధమా?

- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సవాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



తెలంగాణలో రైల్వే లైన్ల కోసం యూపీఏ 1, 2 ప్రభుత్వాలు, మోడీ పదేండ్ల పాలనలో ఇచ్చిన నిధులపై చర్చించేందుకు సిద్ధమా? అని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఐటీ కంపెనీ యజమాని ఊరంగంటి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పలు ఐటీ కంపెనీల యజమానులు, ఉద్యోగులు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..బయ్యారం స్టీలు ఫ్యాక్టరీ విషయంలో కేసీఆర్‌లాగానే రేవంత్‌రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రైల్వే లైన్ల గురించి మాట్లాడే అర్హతనే కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. వరంగల్ జిల్లా ఎల్కుర్తిలో సైనికస్కూల్‌ను 2017లోనే కేంద్రం మంజూరు చేసిందనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని చెప్పారు. కొత్త నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం చర్యలు చేపట్టిందన్నారు. హైదరాబాద్‌లో దేశంలోనే మొట్టమొదటి సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల పాలన పోయి.. సోనియా గాంధీ కుటుంబ పాలన వచ్చిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఐదు నెలల పాలనలో కొత్తరేషన్‌కార్డులు ఇవ్వకున్నా ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం దుర్మార్గమన్నారు. 100 రోజుల్లో 5 గ్యారంటీలు అమలు చేశామంటూ, దావోస్ నుంచి రూ. 40 వేల 232 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారంటూ, హోంగార్డులు, జర్నలిస్టులకు రూ. 5 లక్షల బీమా కల్పించినట్టు మెట్రో ఫిల్లర్లపై హోర్డింగులతో అబద్దపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రూ.500 కే సిలిండర్ అర్హులందరికీ ఇవ్వాలనీ, కండిషన్లను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా బీజేపీపై అసత్యప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.

హయ్యర్ పెన్షన్ సమస్యలు పరిష్కరించండి

- టీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ వినతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన హయ్యర్ పెన్షన్ డిమాండ్ నోటీసుల్లో వస్తున్న సమస్యల్ని తక్షణం పరిష్కరించాలని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, కోశాధికారి గంగాధర్ శుక్రవారం బస్‌భవన్‌లో టీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్)ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2022 నవంబర్ 4న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ కార్మికులకు ఈపీఎఫ్‌ఓ నుంచి హయ్యర్ పెన్షన్ కోసం 2024 మార్చి నుండి ఎక్కువ సంఖ్యలో డిమాండ్ నోటీసులు వస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అనేక సమస్యలు వస్తున్నాయనీ, వాటిని పరిష్కరించాలని గతంలో యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చినా, పాతవి పరిష్కారం కాకపోగా, కొత్త సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుడి పీఎఫ్ ఖాతాలోని ఎంప్లాయర్ కంట్రిబ్యూషన్లో నిధులు సరిపోయినన్ని లేనప్పుడు ఎంప్లాయి వాటాలోని నిధులను ఈపీఎస్‌కు బదలాయించాలని కోరారు. ఆర్పీఎస్ 2017 అరియర్స్‌లో నుంచి పీఎఫ్ ట్రస్ట్‌కు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించి పెన్షన్‌లో నష్టం జరగకుండా చూడాలి అభ్యర్థించారు. 1996-2014 మధ్య కాలంలో హయ్యర్ పెన్షన్ కోసం రికవరీ చేసి, 2014లో హయ్యర్ పెన్షన్ రిజెక్ట్ చేయబడిన 7,373 మందికి ఈపీఎస్ నుంచి రావల్సిన సొమ్మును వడ్డీతో సహా ఇప్పించాలని కోరారు. హయ్యర్ పెన్షన్ డిమాండ్ నోటీసుల్లో వస్తున్న సొమ్మును ఏ ప్రాతిపదికన లెక్కించారో ఆ షీట్లను కూడా కార్మికులకు అందించేలా చూడాలని కోరారు. డిమాండు నోటీసులు జారీ చేసిన సమాచారం ఉద్యోగి సెల్ ఫోన్‌కు సంక్షిప్త సమాచారం (ఎస్ఎంఎస్) వచ్చేలా చేయాలనీ, కార్మికులు గతంలో కేవైసీ చేయించుకున్నప్పటికీ, ఇప్పుడు వస్తున్న డిమాండ్ నోటీసుల్లో పాత పేర్లే వస్తున్నాయనీ, వాటిని సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్మెంటు అయ్యే వరకు హయ్యర్ పెన్షన్ కోసం ఈపీఎస్‌కు రికవరీ చేసి, చిన్న చిన్న కారణాలతో హయ్యర్ పెన్షన్ పొందలేని వారి సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. డిపో మేనేజర్ కార్యాలయాల్లో ఆలస్యం జరక్కుండా పీఎఫ్ ట్రస్ట్‌కు డిమాండ్ నోటీసులు సకాలంలో పంపేలా చూసి, కార్మికులపై వడ్డీ భారం తగ్గించాలని కోరారు.

10న చలో బస్‌భవన్

- ఎస్‌డబ్ల్యూయూ (ఐఎన్‌టీయూసీ) పిలుపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీలో యూనియన్లకు అనుమతించి, కార్మికులు 2013 నాటి బాండ్ల డబ్బులు చెల్లించాలని టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ (ఐఎన్‌టీయూసీ) డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 10వ తేదీ చలో బస్‌భవన్‌కు పిలుపు ఇస్తున్నట్టు యూనియన్ నాయకులు తెలిపారు. ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమూద్ అధ్యక్షతన శుక్రవారం బస్‌భవన్ వద్ద 77వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టీసీలో యూనియన్లు లేకుండా చేసి, కార్మికులపై పనిభారాలు పెంచిందనీ, పదేండ్లుగా బాండ్ల డబ్బులు చెల్లించలేదనీ, 2017, 2021 వేతన సవరణలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. బాండ్ల డబ్బులు చెల్లిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారనీ, కానీ గతానికి భిన్నంగా డ్రైవర్లకు మాత్రమే చెల్లించారని తెలిపారు. మిగతా కార్మికులకు చెల్లించపోవడాన్ని తమ సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఈనెల 8వ తేదీ లోపు అందరు కార్మికులకు బాండ్ల డబ్బులు చెల్లించాలనీ, లేనిపక్షంలో 10వ తేదీ చలో బస్‌భవన్ ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, కే బాల్‌రెడ్డి అడిషనల్ జనరల్ సెక్రటరీలు జీ అబ్రహం, డీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛలో భారత్ వెనుకంజ



- ఈ సారి 159వ స్థానం
- పాలస్తీనాకు 157వ ర్యాంకు
- మనకంటే టర్కీ, పాక్, శ్రీలంక బెటర్
- రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ 'ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్'

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ పాలనలో భారత్‌లో పత్రికా స్వేచ్ఛ ఎలా పడిపోయిందనటానికి ఇది మరొక ఉదాహరణ. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్(ఆర్ఎస్ఎఫ్) ఏటా ప్రచురించే ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్-2024 ఎడిషన్‌లో భారత్ 159వ స్థానంలో ఉన్నది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం నాడు ఈ నివేదిక విడుదలైంది. కాగా, భారత్‌తో పోల్చుకుంటే పలు అంశాల్లో వెనకబడిన దేశాలుగా బీజేపీ చెప్పే టర్కీ, పాకిస్థాన్, శ్రీలంకలు మాత్రం పత్రికా స్వేచ్ఛలో మనకంటే ముందున్నాయి. టర్కీ 158వ స్థానంలో నిలవగా.. పాక్ 152, శ్రీలంక 150వ ర్యాంకులను సాధించాయి. ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ సమాచారం ప్రకారం.. ఇజ్రాయిల్ అతి దారుణ యుద్ధంతో తీవ్రంగా నష్టపోతున్న పాలస్తీనాలో అనేక మంది జర్నలిస్టులు ఇప్పటికే మరణించారు. అయినప్పటికీ, ఆ దేశం పత్రికా స్వేచ్ఛలో ఒకే స్థానం దిగజారి 156 నుంచి 157కి చేరింది.

ఈ ర్యాంకింగ్ రాజకీయ సందర్భం, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్, ఆర్థిక సందర్భం, సామాజిక సాంస్కృతిక సందర్భం, జర్నలిస్టుల భద్రత అనే ఐదు సూచికలపై ఆధారపడి ఉంటుంది. టర్కీ, బంగ్లాదేశ్, యూఏఈ, భారతదేశం, రష్యాతో సహా 22 దేశాల కంటే మెరుగ్గా ఉన్న పాలస్తీనా కేవలం ఒక ర్యాంక్‌ను ఎలా మార్చుకున్నదనేది ఆశ్చర్యకరంగా అనిపించొచ్చనీ, అయితే ఇజ్రాయిల్ దాడి కారణంగానే పాలస్తీనాలో అశాంతి కనిపించినా.. అక్కడ పత్రికా స్వేచ్ఛకు అంతగా భంగం వాటిల్లలేదని అంతర్జాతీయ నిపుణులు అంటున్నారు. 2023లో, ఇజ్రాయిల్-గాజా యుద్ధంలో ప్రపంచవ్యాప్తంగా మరణించిన జర్నలిస్టులు, మీడియా ఉద్యోగులలో మూడొంతుల మంది మరణించారనీ, వారిలో ఎక్కువ మంది పాలస్తీనియన్లు గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో చనిపోయారని గుర్తు చేశారు. ఇక ఖతార్ 84వ స్థానంలో ఉన్నది.కేంద్రంలోని మోడీ సర్కారు ఇటీవల మరింత క్రూరమైన చట్టాలను అవలంబించిందనీ, ఇప్పటికీ "ప్రజాస్వామ్యానికి అనర్హమైనది" అని ఆర్ఎస్ఎఫ్ పేర్కొన్నది. ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛకు "దాని హామీదారులుగా ఉండవలసిన వ్యక్తులు, రాజకీయ అధికారులతో ముప్పు వాటిల్లుతున్నదని వివరించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో పత్రికా స్వేచ్ఛ పరిస్థితి మరింత దిగజారిందనీ, 2024 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో 32 దేశాలు, భూభాగాల్లో 26 స్కోర్లు పడిపోయాయని ఆర్ఎస్ఎఫ్ వివరించింది. నియంతృత్వ ప్రభుత్వాలు పెరుగుతున్న శక్తితో వార్తలు, సమాచారంపై తమ పట్టును కఠినతరం చేస్తున్నాయని పేర్కొన్నది. ఇక హాంకాంగ్(135), కంబోడియా(151), ఫిలిప్పీన్స్(134) వంటి దేశాలు భారత్ కంటే ముందుండటం గమనార్హం.

గ్రూప్-3 పోస్టులకు 3 జీవో వర్తింపు

వెబ్‌సైట్‌లో కొత్త రోస్టర్ ప్రకారం ఖాళీల వివరాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టులకు జీవో నెంబర్ మూడును వర్తింపచేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఆ జీవో ప్రకారం మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ విధానాన్ని వర్తింపచేస్తే 33 1/3 శాతం పోస్టులను కేటాయించాలని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త రోస్టర్ ప్రకారం ఖాళీల వివరాలు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.

భావ ప్రకటనా స్వేచ్ఛను

ఎవ్వరూ నాశనం చేయలేరు

- మనిషి నియంత్రించడం సాధ్యమయ్యేది కాదు : రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భావ ప్రకటనా స్వేచ్ఛను ఎవ్వరూ నాశనం చేయలేరని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే అన్నారు. సమూహ సభపై వరంగల్‌లో దాడి నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'భావ ప్రకటనా స్వేచ్ఛను బతకనివ్వరా?' అనే అంశంపై ఫేస్ బుక్ లైవ్ వెబినార్‌ను నిర్వహించారు. ఈ వెబినార్‌ను ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కాత్యాయని మాట్లాడుతూ మనిషిని నియంత్రించడం సాధ్యమయ్యే పనే కాదని స్పష్టం చేశారు. భావ వ్యక్తీకరణ లక్షణమే మనిషిని ప్రపంచంలోని ఇతర జీవుల నుంచి వేరుగా చూపిస్తున్నదని తెలిపారు. దాంతోనే వికాసం, అభివృద్ధి ముడిపడి ఉన్నాయని గుర్తుచేశారు. స్వేచ్ఛ కావాలనే ఆకాంక్ష ప్రతి మనిషికి ఉంటుందన్నారు. శూద్రులు, దళితులు, మహిళలు స్వేచ్ఛను కోల్పోయారని గుర్తుచేశారు. అయితే అలా కోల్పోవడాన్నే వారు తమ సహజ లక్షణంగా భావించారనీ, వారిలోనూ చైతన్యవంతులైన వారు



స్వేచ్ఛను కోరుకున్నారని తెలిపారు.

ఫ్రెంచ్ విప్లవం తర్వాత చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్వేచ్ఛ ప్రధాన అంశమైందని కాత్యాయని ఈ సందర్భంగా తెలిపారు. ఐక్యరాజ్య సమితి 1940లో ప్రకటించిన మానవ హక్కుల్లోనూ స్వేచ్ఛకు స్థానం లభించిందన్నారు. మొత్తం స్వేచ్ఛలో భావ ప్రకటనా స్వేచ్ఛ ఒక భాగమని వివరించారు. భావాల వినిమయం నాగరిక ప్రపంచ ఆవిర్భావానికి, సామూహిక సృజనశీలతకు దోహదం చేసిందని తెలిపారు. భారత రాజ్యాంగం స్వేచ్ఛను ఒక హక్కుగా ఇచ్చిందని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు భావ ప్రకటనా స్వేచ్ఛ చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. దేశంలో భిన్నత్వాలకు అనుగుణంగా పలు భిన్నమైన అభిప్రాయాల వ్యక్తీకరణ అనివార్యంగా వస్తోందని చెప్పారు. 'ఎవరి రంగంలో వారు తమ తమ భావాలను ప్రకటిస్తూనే ఉంటారు. పడిన ప్రతి మనిషి మళ్లీ లేస్తాడు. సంభాషణ లేకుండా సాహిత్యం, వికాసం, అభివృద్ధి ఉండవు ...' అని ఆమె తేల్చి చెప్పారు. ఆధునిక కాలంలోనూ, అంతకు ముందు భావ ప్రకటనా స్వేచ్ఛ పరిణామక్రమాన్ని వివరించారు. చరిత్రలో భావ ప్రకటనా స్వేచ్ఛ అందించిన ఫలాలను గుర్తుచేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ప్రస్తుతం తెలుగు సాహిత్యంలో అందరూ సమానత్వం, సామాజిక న్యాయం కావాలనే భావాలను వ్యక్తం చేస్తున్నారని కాత్యాయని తెలిపారు.

బుద్ధుని కంటే ముందు వైదిక సాహిత్యం మౌఖికంగా ఉండేదని చెప్పారు. సామాజిక మాధ్యమాలు... భావ ప్రకటన కన్నా దాన్ని అడ్డుకునేందుకే ఎక్కువగా ఉపయోగ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం కోరితే టెట్ మినహాయింపునిస్తాం

- పీఆర్టీయూటీఎస్ నేతలకు ఎన్‌సీటీఈ చైర్మెన్ హామీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2010 కన్నా ముందు నియామకమై ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధిస్తున్న ఉపాధ్యాయులు, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధించడానికి పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత నిబంధన నుంచి మినహాయింపునివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విద్యాశాఖ కోరితే పరిశీలించి తగు ఉత్తర్వులు జారీ చేస్తామంటూ పీఆర్టీయూటీఎస్ నేతలకు ఎన్‌సీటీఈ చైర్మెన్ యోగేంద్ర సింగ్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఢిల్లీలో యోగేంద్ర సింగ్‌ను పీఆర్టీయూటీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధిస్తున్న ఉపాధ్యాయులు, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధిస్తున్న ఉపాధ్యాయులు అదే స్థాయిలో పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత అవసరం లేదన్నారని తెలిపారు. ఇన్‌సర్వీసు ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి టెట్ విషయమై విద్యాహక్కు చట్టంలోని మార్గదర్శకాలను సవరించే విషయమై పరిశీలిస్తామంటూ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

కరెంటు కోతల్లేవ్...

- బీఆర్ఎస్‌ది దుష్ప్రచారమే
- ఆపార్టీని ప్రజలు తిరస్కరించినా బుద్ధిరాలేదు
- గతేడాదికంటే ఎక్కువ కరెంటు సరఫరా చేస్తున్నాం : విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఎక్కడా కరెంటు కోతలు అమల్లో లేవని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత ఏడాదికంటే పీక్ డిమాండ్ పెరిగినా ఎక్కడా రాజీ పడకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. కరెంటు కోతలంటూ బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారనీ, ఆపార్టీని ప్రజలు తిరస్కరించినా వారికి ఇంకా బుద్ధిరాలేదని విమర్శించారు. రాష్ట్రంలో 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్‌లోనూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 226 స్పెషల్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ టీమ్‌లు ఏర్పాటు చేశామనీ, ఎక్కడ ఎలాంటి చిన్న అవాంతరం ఏర్పడిన క్షణాల్లో వాటిని పరిష్కరించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుందని అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తే, ప్రజలు దాన్ని తిప్పికొట్టారనీ, లేని కోతల్ని సృష్టించేందుకు ఆపార్టీ విశ్వప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. స్వయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని చెప్పారు. రాష్ట్రంలో గత ఏడాది విద్యుత్ సరఫరాతో పోలుస్తూ ఆయన శుక్రవారంనాడొక వివరణాత్మక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2022 డిసెంబర్ నుంచి 2023 ఏప్రిల్ వరకు మొత్తం 36,207 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా జరిగిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2023 డిసెంబర్ నుంచి 2024 ఏప్రిల్ 30వ తేదీ వరకు 38,155 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా చేశామని వివరించారు. గతంలో ఎన్నడూ లేనట్టు ఒకే రోజున గరిష్ఠంగా 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ విద్యుత్‌ను సరఫరా చేశామన్నారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరడంతో విద్యుత్ డిమాండ్ సహజంగానే పెరిగిందనీ, లోడ్ పెరిగితే లైన్లు ట్రిప్ అయ్యి, సాంకేతిక అవాంతరాలు తలెత్తుతాయనీ, వాటిని ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది సమర్థవంతంగా పరిష్కరిస్తున్నారని చెప్పారు.

ఇవిగో ఆధారాలు...

"గత ఏడాది ఏప్రిల్ 24 నుంచి 30వ తేదీ వరకు వారం రోజులు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 1,369 సార్లు 11 కేవీ లైన్ ట్రిప్పింగ్ అయ్యాయి. ఆ వారం రోజుల్లో 580 గంటలు విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లింది. ఈ ఏడాది అదే ఏప్రిల్ నెలలో గడిచిన వారంలో కేవలం 272 చోట్ల 11 కేవీ విద్యుత్ సరఫరా ట్రిప్ అయ్యింది. 89 గంటలు మాత్రమే అంతరాయం వాటిల్లింది" అని విద్యుత్ శాఖ మంత్రి వివరించారు. "గత ఏడాది అదే వారంలో 301 ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిలయ్యాయి. ఇప్పుడు కేవలం 193 ట్రాన్స్ ఫార్మర్లు మాత్రమే ఫెయిలయ్యాయి. వాటిని కూడా వెంటనే మార్చి కొత్తవి బిగించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాం" అని స్పష్టంచేశారు. కరెంటు సరఫరాపై హైదరాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ సెంటర్ 24 గంటలూ నిరంతరాయంగా పనిచేస్తుందని తెలిపారు.

6 నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్ షురూ

- 25 వరకు తుదిగడువు
- 15 నుంచి వెబ్‌ఆప్షన్ల నమోదు
- జూన్ 3న తొలివిడత సీట్ల కేటాయింపు
- మూడు విడతల్లో కౌన్సెలింగ్
- 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల
- 1066 కాలేజీల్లో 4.49 లక్షల సీట్లు
- కొత్తగా బీఏ స్పెషల్, బీకాం ఫైనాన్స్, బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ కోర్సులు : బుర్రా వెంకటేశం, లింబాద్రి వెల్లడి



జులై 8 నుంచి డిగ్రీ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ), కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ), తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ), మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ), పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ), శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ), తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (టీడబ్ల్యూయూ) పరిధిలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు జరగనున్నాయి. ఈనెల ఆరో తేదీ నుంచి డిగ్రీ ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 25వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు తుది గడువున్నది. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, టి వ్యాలెట్, బిల్ డెస్క్, ఆటం టెక్నాలజీస్, భారత్ పే ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఈనెల 15 నుంచి వచ్చేనెల 27వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశమున్నది. ప్రత్యేక కేటగిరీ విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈనెల 24, 25 తేదీల్లో విశ్వవిద్యాలయాల్లోని హెల్ప్‌లైన్ కేంద్రాల్లో నిర్వహిస్తారు. వచ్చేనెల మూడో తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుంది. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, వీసీలు డి రవీందర్, సిహెచ్ గోపాల్‌రెడ్డి, మల్లేశం, కళాశాల విద్యాశాఖ జేడీలు జి యాదగిరి, డీఎస్ఆర్ రాజేందర్‌సింగ్, అకడమిక్ గైడెన్స్ అధికారి పి బాలభాస్కర్, దోస్త్ టెక్నికల్ కోఆర్డినేటర్ ఎస్ యమునారాణి, ఐసీటీ అధికారి బి రవికుమార్, ప్రవేశాల కోఆర్డినేటర్ డి వసుంధర, దోస్త్ హెల్ప్‌డెస్క్ కోఆర్డినేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

40 హెల్ప్‌లైన్ కేంద్రాలు

డిగ్రీ ప్రవేశాల కోసం మూడు విడతల్లో కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా 40 హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రస్థాయిలో ఒకటి, విశ్వవిద్యాలయాల పరిధిలో ఆరు, జిల్లా కేంద్రాల్లో 33 చొప్పున మొత్తం 40 హెల్ప్‌లైన్ కేంద్రాలున్నాయి. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ఆధారంగా విద్యార్థులు దోస్త్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఫేషియల్ అథెంటికేషన్ దోస్త్ యాప్‌ను సీజీజీ అందుబాటులోకి తెచ్చింది. దోస్త్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మీసేవా/ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా విద్యార్థులు బయోమెట్రిక్ ద్వారా చేసుకోవచ్చు. ప్రభుత్వ, విశ్వవిద్యాలయ కాలేజీల్లో సీట్లు పొంది ఈపాస్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న వారు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ కోసం ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రయివేటు కాలేజీల్లో సీట్లు పొంది ఈపాస్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ కోసం రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత లేని విద్యార్థులు రూ.వెయ్యి చెల్లించాలి. రిజర్వేషన్ల కింద సీట్ల కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీసేవా కులధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ (సీఎస్‌డీ నెంబర్, ఉపకులంతో) నమోదు చేయడం తప్పనిసరి. 2023, ఏప్రిల్ ఒకటి తర్వాత తీసుకున్న ఆదాయ ధృవీకరణ పత్రం మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఎన్‌సీసీ, అదనపు కరిక్యులర్ యాక్టివిటీస్, వికలాంగులు, సీఏపీ ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. విద్యార్థులు సందేహాలుంటే 7901002200 వాట్సాప్ నెంబర్‌ను లేదా హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించాలి.

జీఈఆర్‌లో జాతీయ సగటు కంటే తెలంగాణ మెరుగు : బుర్రా వెంకటేశం, లింబాద్రి

గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్)లో జాతీయ సగటు 28.4 శాతం ఉంటే, తెలంగాణలో 40 శాతం నమోదైందని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ఆర్ లింబాద్రి చెప్పారు. అమ్మాయిల జీఈఆర్ జాతీయ స్థాయిలో 28.5 శాతం ఉంటే, తెలంగాణలో 40.1 శాతం ఉందన్నారు. ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థుల నమోదు సంఖ్య జాతీయ స్థాయి కంటే తెలంగాణలో మెరుగ్గా ఉందని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో కొత్తగా బీఏ స్పెషల్, బీకాం ఫైనాన్స్, బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ కోర్సులను ప్రవేశపెడుతున్నామని వివరించారు. బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ)ని ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెడుతున్నామని చెప్పారు. 20 అటానమస్ కాలేజీల్లో ప్రవేశపెడతామని అన్నారు. ఇంజినీరింగ్‌లో ఐదు వేల మందికి, బీఏ, బీకాంలో మరో ఐదు వేల మంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తామన్నారు. దోస్త్ పరిధిలోకి హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సును తెచ్చే అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 1065 డిగ్రీ కాలేజీల్లో 3,89,049 సీట్లుంటే, 2,05,495 మంది విద్యార్థులు చేరారని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరంలో 1066 డిగ్రీ కాలేజీల్లో 4,49,449 సీట్లున్నాయని వివరించారు. ఇందులో 135 ప్రభుత్వ, 86 గురుకుల, 845 ప్రయివేటు డిగ్రీ కాలేజీలున్నాయని వివరించారు. కోర్సుల కన్వర్షన్, సీట్ల ఫ్రీజింగ్ ఇంకా కాలేదని అన్నారు.

దోస్త్ నోటిఫికేషన్ వివరాలు

వివరాలు	తేదీలు
తొలివిడత రిజిస్ట్రేషన్ (ఫీజు రూ.200)	6.5.2024 నుంచి 25.5.2024 వరకు
వెబ్‌ఆప్షన్ల నమోదు	15.5.2024 నుంచి 27.5.2024 వరకు
సీట్ల కేటాయింపు	3.6.2024
సెల్ఫ్‌రిపోర్టింగ్	4.6.2024 నుంచి 10.6.2024 వరకు
రెండో విడత రిజిస్ట్రేషన్ (రూ.400 ఫీజు)	4.6.2024 నుంచి 13.6.2024 వరకు
వెబ్‌ఆప్షన్ల నమోదు	4.6.2024 నుంచి 14.6.2024 వరకు
సీట్ల కేటాయింపు	18.6.2024
సెల్ఫ్‌రిపోర్టింగ్	19.6.2024 నుంచి 24.6.2024 వరకు
మూడో విడత రిజిస్ట్రేషన్	19.6.2024 నుంచి 25.6.2024 వరకు
వెబ్‌ఆప్షన్ల నమోదు	19.6.2024 నుంచి 26.6.2024 వరకు
సీట్ల కేటాయింపు	29.6.2024
సెల్ఫ్‌రిపోర్టింగ్	29.6.2024 నుంచి 3.7.2024 వరకు
కాలేజీల్లో చేరే గడువు	29.6.2024 నుంచి 5.7.2024 వరకు
ఓరియెంటేషన్ తరగతులు	1.7.2024 నుంచి 6.7.2024 వరకు
డిగ్రీ తరగతులు ప్రారంభం	8.7.2024

బిజినెస్

దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడి

- సెన్సెక్స్‌కు 732 పాయింట్ల నష్టం

ముంబయి : దలాల్ స్ట్రీట్ భారీ కుదుపునకు గురైంది. శుక్రవారం అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్, నిఫ్టీలు భారీ నష్టాలను చవి చూశాయి. ప్రధానంగా రిలయన్స్, ఎల్అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి షేర్లలో అమ్మకాల వెల్లువ కొనసాగడంతో బిఎస్‌ఇ సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్లు పైగా పతనమయ్యింది. తుదకు కొంత కోలుకుని 733 పాయింట్ల నష్టంతో 73,878కి దిగజారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 192 పాయింట్లు కోల్పోయి 22,457 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టి, మారుతీ, రిలయన్స్, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంక్ షేర్లు అధిక లాభాలు నమోదు చేసిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరికొంత కాలం అధిక వడ్డీ రేట్లనే కొనసాగించనుందనే అంచనాలు ప్రపంచ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది.

ఎల్‌కెపి సెక్యూరిటీస్ అమ్మకాల్లో 89% వృద్ధి

LKP Securities Limited

హైదరాబాద్ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 88.61 శాతం వృద్ధితో రూ.32.78 కోట్ల అమ్మకాలు నమోదు చేసినట్లు ఆర్థిక సేవల సంస్థ ఎల్‌కెపి సెక్యూరిటీస్ తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.17.38 కోట్ల అమ్మకాలు జరిగాయని పేర్కొంది. కాగా.. ఇదే సమయంలో రూ.0.23 కోట్ల నష్టాలను చవి చూడగా.. గడిచిన క్యూ4లో రూ.5.557 కోట్ల నికర లాభాలు సాధించినట్లు వెల్లడించింది. 2023-24లో స్థూలంగా కంపెనీ లాభాలు 154.69 శాతం పెరిగి రూ.9.50 కోట్లుగా.. అమ్మకాలు 25 శాతం వృద్ధితో రూ.97.35 కోట్లుగా చోటు చేసుకున్నాయి.

రూ.10వేల కోట్ల టివిల వ్యాపారం లక్ష్యం : సామ్‌సంగ్

గూర్‌గావ్ : ప్రస్తుత ఏడాదిలో రూ.10,000 కోట్ల విలువ చేసే టివిల వ్యాపారం నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తెలిపింది. 2024లో తమ కొత్త నియో క్యూఎల్‌ఇడి 8కె ఎఐ టివిల విక్రయాలను పెంచుకోవడం ద్వారా ఈ స్థాయికి చేరుకోవాలని నిర్దేశించుకున్నామని ఆ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్‌దీప్ సింగ్ తెలిపారు. గతేడాది తమ కంపెనీ టివిల విభాగంలో 21 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉందన్నారు.

జిఆర్ఎంకు ఒమన్ రూ.46.50 కోట్ల ఆర్డర్

- బస్మతీ బియ్యం సరఫరాకు ఆమోదం

హైదరాబాద్ : ఒమన్ ప్రభుత్వం నుంచి బస్మతీ బియ్యం కోసం తమకు భారీ ఆర్డర్ దక్కిందని జిఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ (జిఆర్ఎం) వెల్లడించింది. 4,500 మెట్రిక్ టన్నుల ప్రీమియం బాస్మతి బియ్యాన్ని సరఫరా చేయడానికి ఒమన్ సుల్తానేట్ వ్యవసాయ మంత్రిత్వ శాఖ నుండి తమకు మొదటి ఆర్డర్ లభించిందని పేర్కొంది. దీని విలువ రూ.46.50 కోట్లుగా ఉందని తెలిపింది. "భారత బాస్మతి బియ్యం అతిపెద్ద వినియోగదారులలో ఒకటైన ఒమన్ సుల్తానేట్ నుండి ఈ తొలి ఆర్డర్‌ను అందుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఇది మా బాస్మతి బియ్యం నాణ్యతను, పెరుగుతున్న డిమాండ్‌ను ఒమన్ గుర్తించడాన్ని సూచిస్తుంది." అని జిఆర్ఎం ఎండి అతుల్ గార్గ్ పేర్కొన్నారు.

మర్చంట్ భాగస్వాముల కోసం బిజినెస్ సొల్యూషన్ సూట్

- ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ వెల్లడి

న్యూఢిల్లీ : తమ మర్చంట్ భాగస్వాముల కోసం బిజినెస్ సూట్‌ను పరిచయం చేశామని ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఎండి, సిఇఒ అనుబ్రత బిశ్వాస్ తెలిపారు. దీనితో తమ మర్చంట్ భాగస్వాముల బ్యాంకింగ్, పేమెంట్ అవసరాలను తీర్చడానికి వినూత్నమైన, విభిన్నమైన ఆఫర్‌గా దీన్ని రూపొందించామన్నారు. చిన్న, మధ్య-తరహా వ్యాపారుల మధ్య డిజిటల్ బ్యాంకింగ్‌ను స్వీకరించడాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ఈ పరిష్కారం పరిశ్రమలో ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. రానున్న రోజులలో బ్యాంక్ తన మర్చెంట్ ఆఫరింగ్‌లను విస్తరించనున్నామన్నారు.

యుఎస్ మార్కెట్లోకి డాక్టర్ రెడ్డీస్ డాక్సీసైక్లిన్ ఔషదాలు

Dr.Reddy's

హైదరాబాద్ : పలు రకాల బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ల చికిత్సకు ఉపయోగించే జెనరిక్ ఔషధం డాక్సీసైక్లిన్ క్యాప్సూల్స్ (40ఎంజి)ని అమెరికా మార్కెట్‌లో విడుదల చేసినట్లు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ వెల్లడించింది. ఈ ఔషధానికి యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ఎఫ్‌డిఎ) ఆమోదించిన ఒరేసియా క్యాప్సూల్స్‌కు సమానమయ్యిందని పేర్కొంది. ఒక్క ప్యాక్‌లో 30 ట్యాబ్లెట్స్ ఉంటాయని తెలిపింది.

రేవంత్‌రెడ్డి మాటతీరు సరిగాదు


- రంజిత్‌రెడ్డి స్కాం స్టార్ : కొండా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి మాటతీరు సరిగా లేదనీ, మొన్నటిదాకా మోడీ మంచోడని ఇప్పుడు గాడిద గుడ్డు ఇచ్చాడని మాట్లాడటం సబబు కాదని బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. రంజిత్‌రెడ్డి ఓటమి భయంతో తన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడన్నారు. ఆయన ఎంపీ అయ్యాక మిడ్‌డే మీల్స్ గుడ్ల స్కాంలో పాలుపంచుకున్నాడనీ, గుడిని కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై చర్చించేందుకు తాను సిద్ధమన్నారు. ఆయన స్కాం స్టార్ అని స్వయానా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్కమార్క అన్నారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాడిద గుడ్డు చూపుతున్నారని విమర్శించారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించి ముస్లింలకు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ప్రజల కోసం నెహ్రూతో కేవీ రంగారెడ్డి కొట్లాడారన్నారు. మూడు నెలల పాటు బీజేపీలో చేరేందుకు రంజిత్‌రెడ్డి ప్రయత్నించారనీ, స్పందన కరువై విరమించుకున్నారని తెలిపారు. తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అనే మరో వ్యక్తితో నామినేషన్ వేయించారని విమర్శించారు. సీతారాంపూర్‌లో 11 వందల ఎండోమెంట్ భూమిని ప్రభుత్వం తీసుకొని అమ్ముకుందనీ, మూడు నాలుగు కోట్ల రూపాయలు పలికే భూమిని రంజిత్‌రెడ్డి హయాంలో ఎంతో కొంతకు అమ్మేశారని ఆరోపించారు. కొత్త ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్న చేసుకోవట్లేదని విమర్శించారు. ఆ భూమిని రేవంత్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి పంచుకుంటున్నారని ఆరోపించారు.

వేల కోట్లు కుమ్మరింత



ఏకంగా రూ 60,750 కోట్లు ఖర్చుచేస్తున్న బీజేపీ

లోక్‌సభ ఎన్నికలపై అంచనా

న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్లతో పాటు , ఇతర రూపాల్లో కార్పొరేట్ సంస్థల నుండి భారీ మొత్తంలో నిధులు గుంజుకున్న భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఎంత మొత్తం ఖర్చు చేయనుందో ఊహించగలరా? ఏకంగా 60,750 కోట్ల రూపాయలు! నమ్మశక్యం కావడం లేదా! బీజేపీ గత ఎన్నికల్లో చేసిన ఖర్చును, ఇప్పటికే జరిగిన రెండువిడతల పోలింగ్‌లలో ఆ పార్టీ అభ్యర్థులు చేసిన ఖర్చు ప్రాతిపదికగా పరిశీలకులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు వేస్తున్న అంచనాలో విస్మయకర వాస్తవాలు వెలుగుచూశాయి. ఆ వివరాలతో 'ది వైర్' ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ వంటి వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న శాసనసభ ఎన్నికలకు చేస్తున్న ఖర్చును కూడా కలుపుకుంటే 2024 ఎన్నికల్లో బీజేపీ అక్షరాల లక్ష కోట్ల రూపాయలపైనే ఖర్చు చేయనుంది! ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపికి అందింది ఇప్పటివరకు వెల్లడైన సమాచారం ప్రకారం సుమారుగా 6 వేల కోట్ల రూపాయలే. అయినా ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం ఎలా సాధ్యమంటే, నిధులు గుంజుకో వడానికి ఆ పార్టీకి ఉన్న మార్గాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా!

ఎంత మొత్తం ...?

2015-16 ఆర్థిక సంవత్సరం నుండి 2022-23 వరకు ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం ప్రతి సంవత్సరం 5,744 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు బీజేపీ తన అకౌంట్లలో చూపింది. అయితే, వివిధ సంస్థలు, పరిశీలకులు దీనికి భిన్నంగా చెబుతున్నారు. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (సిఎంఎస్)తో పాటు పలు సంస్థలు చేసిన అధ్యయనం ప్రకారం ఒక్క 2019 ఎన్నికల్లోనే బీజేపీ 27వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. దేశ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మొత్తానికన్నా అధికంగా భారీ స్థాయిలో ఖర్చు చేసినట్లు పలు నివేదికలు తేల్చాయి. సిఎంఎస్ అధ్యయనం ప్రకారం 2019 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు చేసిన మొత్తం వ్యయం 60వేల కోట్ల రూపాయలు. దానిలో బీజేపీ వాటా సుమారుగా 45 శాతం. 1998 సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన ఖర్చులో బీజేపీ వాటా 20శాతంగానే ఉండటం గమనార్హం. 1998 ఎన్నికలతో పోలిస్తే 2019 ఎన్నికల నాటికి బిజెపి అదనంగా మరో 25శాతం ఖర్చు చేసింది. దీనికి రాష్ట్రాల శాసనసభ ఖర్చులు అదనం! పెరుగుదల రేటును పరిగణలోని తీసుకోకుండా కేవలం 2019 ఎన్నికల్లో చేసిన విధంగానే ఈ ఎన్నికల్లోనూ బిజెపి ఖర్చు చేస్తుందని భావిస్తే ఆ మొత్తం 60,750 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. రాష్ట్రాల శాసనసభకు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చు 40 లక్షల రూపాయలు.

ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని సన్నిహితంగా పరిశీలించిన నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆ పార్టీ ఒక్కో నియోజకవర్గంలో మూడు, నాలుగు కోట్ల రూపాయల మొత్తాన్ని ఆ పార్టీ అభ్యర్థులకు నేరుగా అందచేసింది. ఇది కాకుండా సోషల్ మీడియాతో పాటు ఇతర రంగాల్లో ప్రచారానికి విడిగా ఖర్చు చేసింది. బీజేపీ అభ్యర్థులు కూడా సొంతంగా భారీ మొత్తంలోనే నిధులు ఖర్చు చేశారు. ఇదంతా కలిపి చూస్తే ఎన్నికల సంఘం నిర్దేశించిన మొత్తానికి, బీజేపీ చేసిన ఖర్చుకు ఎక్కడా పొంతన ఉండదని వీరు చెబుతున్నారు. మరో అంచనా ప్రకారం జిల్లా కార్యాలయాల నిర్మాణానికి 2,661 కోట్ల రూపాయలను, ఇతర భవనాల నిర్మాణాలకు రూ.900 కోట్లు. రాష్ట్రాల ఎన్నికలకు 16,492 కోట్ల రూపాయలు. లోక్‌సభ ఎన్నికలు 54 వేల కోట్ల నుండి 87,750 కోట్ల రూపాయల వరకు బిజెపి ఖర్చు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.


ఇంత మొత్తం ఎక్కడ నుంచి ?

బీజేపీకి ఇంత మొత్తంలో నిధులు ఎక్కడ నుండి, ఎలా అందుతున్నాయన్నది చర్చనీయాంశంగా మారింది. దేశ వ్యాప్తంగా బిజెపి పెద్ద ఎత్తున కార్యాలయాలను నిర్మిస్తోంది. వీటితో పాటు ఎన్నికల ప్రచారానికి కలిపి అతి తక్కువగా అంచనా వేసినా 1.07 లక్షల కోట్ల రూపాయలు అవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇది బిజెపి 2014 -15 నుండి 2022-23 వరకు అధికారికంగా ప్రకటించిన 14,663 కోట్ల రూపాయల ఆదాయంతో పోలిస్తే ఐదు నుండిల ఏడు రెట్లు ఎక్కువ! దీనిని పరిగణలోకి తీసుకుంటే ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఆ పార్టీకి అందింది కేవలం 10శాతం మాత్రమే!



భూమి, భవనాలపై బిజెపి చేసిన ఖర్చు

ఆధారం : ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లోని బీజేపీ వార్షిక నివేదికలు.



బిజెపి ప్రకటించిన ఆదాయం (రూ. కోట్లలో)

ఆధారం : ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లోని బీజేపీ వార్షిక నివేదికలు. లోక్‌సభ ఎన్నికల ముందు (2014,2019, 2024) ఆదాయం పెరుగుదల గమనించవచ్చు.

100 బిలియన్ యూరోల ఉక్రెయిన్ యుద్ధ నిధి ఏర్పాటును

- నాటో పిచ్చితనంగా హంగేరి ప్రకటన



రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు నిధులు సమకూర్చేందుకు 100-బిలియన్ యూరోల (107 బిలియన్ డాలర్లు) ఐదేళ్ల నాటో ప్రణాళికను బుడాపెస్ట్ వ్యతిరేకిస్తోందని హంగేరియన్ విదేశాంగ మంత్రి పీటర్ స్జిజార్టో తెలిపారు. సైనిక సహాయ నిధికి సంబంధించిన ముసాయిదా ప్రణాళికను ఈ వారం ప్రారంభంలో సెక్రెటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ అమెరికా నేతత్వంలోని నాటో కూటమిలోని సభ్య దేశాలకు సమర్పించినట్టు స్జిజార్టో వెల్లడించారు. పారిస్‌లో ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) దేశాల మంత్రివర్గ సమావేశానికి వెళ్లే ముందు మంత్రి హంగేరియన్ బ్రాడ్‌కాస్టర్ ఎమ్1తో మాట్లాడుతూ గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. మంగళవారంనాడు నాటో సభ్య దేశాలు 100 బిలియన్ల యూరోలను సమీకరించాలని సెక్రెటరీ జనరల్ ప్రతిపాదనను అందుకున్నాయి. ఈ మొత్తాన్ని నాటో ఉక్రెయిన్ యుద్ధం కోసం ఖర్చు చేయాలని యోచిస్తోంది అని హంగేరియన్ దౌత్యవేత్త చెప్పాడు. ఐదేళ్లలో ఈ డబ్బును సేకరించవలసి ఉంటుంది కాబట్టి ఉక్రెయిన్ యుద్ధం మరో ఐదేళ్ళపాటు కొనసాగుతుందని నాటో భావిస్తున్నట్టుగా అనుకోవచ్చు. హంగరి ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తుంది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వడం లేదా దాని సైనికులకు శిక్షణ ఇవ్వడంలో హంగరి పాల్గొనడం లేదని స్జిజార్టో నొక్కిచెప్పాడు. ముసాయిదా ప్రణాళిక దాని మొదటి పఠనం స్థాయిలోనే బ్లాక్ సభ్య దేశాలకు సమర్పించబడిందని, అంటే అది ఇప్పటికీ చర్చలకు లోబడే ఉందని ఆయన చెప్పారు.

"చర్చల సమయంలో రాబోయే వారాల్లో మేము ఈ 100 బిలియన్లను సేకరించి, ఐరోపా నుండి పంపడమనే ఈ పిచ్చి నుండి దూరంగా ఉండటానికి హంగేరి హక్కు కోసం పోరాడుతాము. బుడాపెస్ట్ తన స్వంత ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తుంది. యుద్ధం నుంచి దూరంగా ఉండటానికి తన వంతు కృషి చేస్తుంది. చర్చల ద్వారా మాత్రమే వివాదం పరిష్కరించబడుతుందని హంగేరి భావిస్తుందని అన్నారు. కొత్త ప్రపంచ యుద్ధం ముప్పు, అణు యుద్ధానికి సన్నాహాలను మేము విస్మరించలేము. ఇక్కడ ఐరోపాలో ఈ పిచ్చిని ఆపాలి, " అని స్జిజార్టో కోరాడు. ఉక్రేనియన్ యుద్ధంలో అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి - యూరోపియన్ యూనియన్ల ప్రమేయంపై హంగేరీ స్థిరంగా తన వ్యతిరేకతను వ్యక్తం చేసింది.

కీవ్‌కు మద్దతు ఇవ్వడానికి లేదా దాని దళాలకు శిక్షణ ఇవ్వడానికి ఆయుధాలను పంపడానికి నిరాకరించింది. మూడవ దేశాల నుండి అటువంటి సరుకులను పంపడానికి తన భూభాగాన్ని ఉపయోగించడాన్ని నిషేధించింది. చాలా కాలంగా ఉక్రేనియన్ నాయకత్వం యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటిగావున్న ఉక్రెయిన్ నాటోలో సంభావ్య ప్రవేశానికి వ్యతిరేకంగా బుడాపెస్ట్ కూడా బహిరంగంగా మాట్లాడింది ఉంది.

ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలకు కొలంబియా తెగదెంపులు



ఇజ్రాయిల్ నాయకత్వం మానవ హననానికి పాల్పడుతున్నందున ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంటున్నట్టు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో బుధవారం ప్రకటించారు. గాజాలో తక్షణ కాల్పుల విరమణ, మరింత మానవతా సహాయం కోరుతూ మార్చిలో ఆమోదించిన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాన్ని అమలుచేయటంలో విఫలమైతే యూదు రాజ్యంతో సంబంధాలను తెంచుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. ఇజ్రాయిల్ చేస్తున్న కిరాతక బాంబు దాడులలో చనిపోయిన వేలాది పాలస్తీనా పసిపిల్లల, అమాయక ప్రజలకు అంజలి ఘటిస్తూ ఆయన గాజాలోని పాలస్తీనియన్లకు సంఘీభావం తెలిపారు. ' ఇదిగో, మీ ముందు... రిపబ్లిక్ అధ్యక్షుడిగా మే 2న, ఇజ్రాయిల్‌తో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలను తెంచుకుంటామని నేను ప్రకటిస్తున్నాను" అని అధ్యక్షుడు చెప్పారు. 'మన కళ్ల ముందు ఒక జాతి నిర్మూలన జరుగుతోంది. పాలస్తీనా మరణిస్తే, మానవత్వం చనిపోతుంది' అని అన్నాడాయన.

గాజాలో ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) సైనిక ఆపరేషన్ ప్రారంభమైన వెంటనే కొలంబియా ఇజ్రాయిల్‌లోని తన రాయబారిని వెనక్కి పిలిపించింది. ఇప్పటివరకు దాదాపు 34,000 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయిల్ సైనిక దాడులలో చనిపోయారని స్థానిక అధికారులు తెలిపారు. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననాన్ని ప్రపంచ దేశాలన్నీ ఖండిస్తున్నాయి. బ్రెజిల్, చిలీ, బొలీవియా, హోండురాస్, బెలిజ్, చాద్, జోర్డాన్, బహ్రెయిన్, టర్కియే, దక్షిణాఫ్రికా గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న ఘాతుకాల కారణంగా ఇజ్రాయిల్ నుండి తమ రాయబారులను వెనక్కి పిలిపించుకున్నాయి. కొన్నిదేశాలు ఇజ్రాయిల్‌తో సంబంధాలను పూర్తిగా తెంచుకున్నాయి. ఇజ్రాయిల్‌పై ఐక్యరాజ్య సమితి మద్దతు గల అంతర్జాతీయ న్యాయస్థానంలో పాలస్తీనా పౌరులపై మారణహోమ చర్యలకు పాల్పడుతోందని దక్షిణాఫ్రికా ఆరోపించింది. మారణహోమాన్ని నిరోధించడానికి ఇజ్రాయెల్ సాధ్యమైనన్ని చర్యలను తీసుకోవాలని, అటువంటి చర్యలకు పాల్పడే సైనికులను శిక్షించాలని, పాలస్తీనియన్ల మారణహోమానికి బహిరంగంగా పిలుపునిచ్చే అధికారులపై ఆంక్షలు విధించాలని కోర్టు తన తీర్పులో కోరింది.

మూడో వారంలోనూ మారకం నిల్వలు పతనం



న్యూఢిల్లీ : వరుసగా మూడో వారంలోనూ భారత విదేశీ మారకం నిల్వలు పడిపోయాయి. ఏప్రిల్ 26తో ముగిసిన వారంలో 2.4 బిలియన్ డాలర్లు క్షీణించి 637.9 బిలియన్లుగా నమోదయ్యాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం తన రిపోర్ట్‌లో తెలిపింది. అదే విధంగా ఐఎంఎఫ్ వద్ద భారత మారకం నిల్వలు కూడా 8 మిలియన్ డాలర్లు కరిగి 4.639 బిలియన్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం వారంలోనూ భారత విదేశీ మారకం నిల్వలు 2.28 బిలియన్ కరిగిపోయి 640.33 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. సమీక్షా వారంలో బంగారం నిల్వలు 1.275 బిలియన్ డాలర్లు తగ్గి 55.533 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది.

అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఐదుగురు అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఐదుగురు నిందితులను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాల్లోకెళ్తే.. ఇటీవల రిజర్వేషన్లకు సంబంధించి అమిత్ షా మాట్లాడినట్టు మార్ఫింగ్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దాంతో బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా యూనిట్‌లో పనిచేస్తున్న పెండ్యాల వంశీకృష్ణ, మన్నె సతీష్, పెట్టం నవీన్, ఆస్మా తస్లీమ్, కోయా గీతను అరెస్టు చేశారు. వారి నుంచి 5 సెల్‌ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, 2 సీపీయూలు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్

- ఎగిసిపడ్డ నీరు
- ఇండ్లల్లోకి చేరిన వరద



నవతెలంగాణ-ఇల్లందు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని కోర్టు ఏరియా నెహ్రూ నగర్‌లో మెయిన్ రోడ్డుపై మిషన్ భగీరథ మెయిన్ పైప్ పగిలి నీరు లీకైంది. దాంతో నీరు ఒక్కసారిగా ఎగిసిపడి వరద బీభత్సాన్ని సృష్టించింది. 100 మీటర్ల వరకు నీరు ఎగసిపడుతోంది. మెయిన్ రోడ్డు పైన, సమీపంలోని ఇండ్లలోకి మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోయింది. నీటి ఉధృతికి పక్కనే ఉన్న ఓ ఇంటి ప్రహరీ గోడ కూలిపోయింది. గుంటి అండాలు అనే మహిళ ఇంట్లోకి నీరు ప్రవేశించి ఫ్రిడ్జ్, టీవీ, ధాన్యం, బట్టలు ఇతర వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయి. భారీగా వరద నీరు స్థానికంగా ఉన్న ఇండ్లలోకి ప్రవేశించడంతో సుమారు రూ.15 లక్షలు నష్టం వాటిల్లినట్టు తెలిసింది. ప్రధాన రహదారి దెబ్బతిన్నది. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ డీఈ, ఏఈ సంఘటనా స్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేశారు. ఆర్ అండ్ బీ రోడ్డు పొడిగించే క్రమంలో రోడ్డు పొడవునా గుంతలు తీసి అందులో రాళ్లు మొరం వేయడం వల్లనే కింద ఉన్న పైపులైన్ పగిలి ఉంటుందని భావిస్తున్నారు. బాధితులకు తగు న్యాయం చేయాలని, నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అబ్దుల్ నబీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, వేసవి తాపంతో నీటి ఎద్దడితో బాధపడుతుంటే.. ఆ నీటిని కాపాడాల్సిన అధికారుల నిర్లక్ష్యంతో భగీరథ నీరు వృథాగా పోతుంది.

వడదెబ్బకు ఇద్దరు మృతి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన



నవతెలంగాణ-ఇల్లందు/దుమ్ముగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వడదెబ్బకు ఇద్దరు శుక్రవారం మృతి చెందారు. ఇల్లందు పట్టణంలోని 8వ వార్డుకు చెందిన కాటేపల్లి శ్రీనివాస్(49) 15 సంవత్సరాలుగా పట్టణంలో ఫెర్టిలైజర్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. కాగా, వారం రోజుల నుండి వ్యాపార పనుల నిమిత్తం తిరుగుతుండగా గురువారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించగా గురువారం రాత్రి మృతి చెందారు. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సందర్శించి నివాళి అర్పించారు. దుమ్ముగూడెం మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన పాయం లక్ష్మయ్య(55) శుక్రవారం పశువులను కాసేందుకు వెళ్లి వడదెబ్బకు గురై మృతి చెందారు. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి సందర్శించి నివాళులు అర్పించారు.

అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అనమైన శివరాములు(51) కూలి పనితో పాటు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో ఇంటి అవసరాల కోసం మూడేండ్ల కిందట అప్పు చేశారు. అప్పులు తీర్చడం కోసం గతేడాది తనకున్న వ్యవసాయ భూమిని అమ్ముకున్నాడు. అయినా అప్పులు తీరలేదు. గ్రామంలో తెలిసిన వారి దగ్గర భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో అప్పులు తీరక, పంట దిగుబడి రాక మనస్తాపానికి గురయ్యాడు. దాంతో గురువారం రాత్రి తన వ్యవసాయ భూమి వద్ద ట్రాక్టర్ పొగ గొట్టానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు శివరాములు శవమై కనిపించడాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య భాగ్య, ఇద్దరు కుమారులు వంశీ, కిరణ్ ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మాయమాటలు చెప్పిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- నాడు ఓటుకు నోటు.. నేడు ఓటుకు ఒట్లు : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ -చండూరు

నాడు ఓటుకు నోటు అని, నేడు ఓటుకు ఒట్లు లాగా కాంగ్రెస్ సర్కారు పాలన ఉందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. కూడలిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కొత్త పథకాలు దేవుడు ఎరుగు, ఉన్న పథకాలను ఆగం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరిన కేసీఆర్‌పై ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని, ఇది ఏం పద్ధతి అని ప్రశ్నించారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించి రాష్ట్రానికి సాగు, తాగునీరు, కరెంటు అందించిన కేసీఆర్‌ను అవమానించిన రేవంత్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. 6 గ్యారంటీల బాండ్‌ను బౌన్స్ చేసిన ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలన్నారు. రుణ మాఫీ, 6 గ్యారంటీలను ఆగస్టు 15లోగా అమలు చేయాలని రేవంత్‌కు సవాల్ విసిరితే సమాధానం లేదన్నారు. నాడు ఓట్ల కోసం ప్రమిసరీ నోట్లు వాసి ఇచ్చారని, నేడు ఓట్ల కోసం దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వారి అబద్ధాలకు సమర్థించినట్లే అవుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని ఓడించాలన్నారు.ప్రజలకు ఏమీ చేయని బీజేపీ నాయకులు క్యాలెండర్‌లతో తిరుగుతున్నారని విమర్శించారు. బీజేపీ మూలంగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లు కొనాలి అంటే నూకలు బుక్కాలన్న వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు